కర్మవీరుడు, ధర్మ సంగ్రామనేత
'జేసుసభ' కతడాద్య విశిష్ట స్రష్ట
శ్లాఘనీయుఁడు శ్రీ లొయోలా మహర్షి"
"దేశ సేవయు సమధిక దేవసేవ
కలిమిలేముల సమదృష్టి గర్వ రహిత
భావనమ్మును దీన జనావనమ్ము
ఒక్కటొక్కటి గురుతత్వ మొప్పగూర్చె"
"పదునాల్గేండ్లు శ్రమించి విద్యలను
సంపాదించి, విజ్ఞాన సం
పద పెంపారగ ఏసు బోధనలు
విశ్వవ్యాప్తి నొందింపగా
మదినూహించి, ప్రసిద్ధ జేసు సభ
నిర్మాణంబుగావించి, స
మ్మదితుండయ్యె లొయోల యోగి
మనకా పూజ్యుండు సమ్మాన్యుడౌ"

# జాషువా స్మృతి

శ్రీ వేములపల్లి సుధాకరరావు
(ఆంధ్ర శాఖ)

కం॥ హరిజనజనతాబంధూ!
పరిణామజగత్స్వభావభావనసింధూ!
స్ఫురదాంధ్రీమణిభూషా
పరమపదించితివె జాష్వ! వరకవి పీష్వా

కం॥ పరిజనులౌ హరిజనులన్
సరిజనులను జేయునట్టి సమతాధర్మ
సిరహితబుద్ధివి బోద్ధవు
సెరిపడియెనె రోజులిట్లు సరసకవీశా!

కం॥ మాలవా! వాగ్దేవీ జప
మాలవా! భావాంబరమున మానితలీలా
లోలయగు శారదవా! మతి
చాలదు వాగ్గుంభనముల సంస్తుతిచేయన్.

సీ॥ కింకవీంద్రగజేంద్రకేసరి వేంకట
కవి ముదంబున నీదు కాలుముట్ట
బెజవాడసత్పురీవీధుల ద్విపమెక్కి
యూరేగలేద! యోహో యనంగ
కవులు నిందాగర్భకాకువుల్ మానరే
ప్రజలలో నీ పల్కుబడికి జడిసి,
సత్యవాగ్దేవతాసమమూర్తి నీమూర్తి
కీర్తి ప్రపంచ సంపూర్తి గలది
మానవతను నమ్మి మత విరోధముగ్రుమ్మి
సమత మమత పెంచు సరసకవివి
కరుణనెఱిగినట్టి కవి చక్రవర్తివి
ఊాలలోన జాతిరత్నమీవు

తే॥ చచ్చి స్వర్గాన నుంటివా చావులేని
పుట్టుకనుపుట్టు నీకు కైమోడ్పులన్న!
స్వర్గమందైన చెప్పుము ప్రణయకవిత
కరుణరసవాహినుల' నిలన్ గరచినావు.

శా॥ వాగర్థంబుల పొంకముల్ దెలిసి
భావాంభోధిగంభీరమై
ప్రేగై తుంగతరంగితంబయి
సముద్వేలంబునై పొంగినన్
సాగున్ నీ కవనంబు జాషువకవీశా!
మార్మికగ్రామణీ!
బాగోయీ! కవితావిశారద! నమోవాకంబు
సంధించెదన్.

శా॥ పూవున్ దేనెలు చిల్కరించు
నుడులున్ ముద్దైనశయ్యావిధుల్
భావౌన్నత్యము శబ్దగుంభన
కళావ్యాపారపారీణతన్
తీవిన్ గుల్కెడి మందగామితయు
పట్టిల్ గొట్టు వక్రోక్తియున్
భావంబేర్చెడి జాలిగుండె
కథలున్ త్వద్భారతీ ముద్రికల్.

కం॥ కాకులు సంఘములై ని,
న్నే కాకిని జేసినంత నే మాయెనయా?
కాకులలో కోకిలవౌ
లోకోత్తర కవివి, నిన్ను లోకము మెచ్చున్.

తే॥ పూజ్యవాల్మీకినెన్నిన బోయవాఁడు
వ్యాసభగవానునెన్నిన పల్లెవాడు
మాన్య జాషువనెన్నిన మాలవాఁడు
కలము గట్టిదికావలె కులములేల.

తే॥ సంచయేచ్ఛ నెఱుంగని జాతి నీది
వంచనలు లేనియట్టిది వంగడంబు
తెనుఁగు నుడికారమెఱిఁగిన మనికి, మొదటి
తెలుఁగు బిడవు నీ వింట గెలిచినావు.

ఆ॥ జాను తెనుఁగెఱింగి చక్కదనమెఱింగి
చాపు నెఱిఁగి మంచి యూపునెఱిఁగి
కవిత చెప్పు నీకు కనకాభిషేకాలు
కవిత విన్న మాకు కళ్ళనీళ్ళు.

# జాషువ అమరుడు

శ్రీ పావులూరి శివనారాయణ
(గణిత శాస్త్రోపన్యాసకులు)

'నవయుగ కవిచక్రవర్తి' జాషువ భౌతికముగా మరణించినను కవిగా అమరుడే. ఇతడు సమాజములో న్యూనముగా ఎంచబడుచున్న అంతస్తులలో ఉదయించినాడు. కనుకనే అతని కవితా దృక్పథము, కళ, శిల్పము సమాజపు టున్నత అంతస్తులలో ఉదయించి కవితా వ్యాపారము గావించే నేటి నవీన కవుల దృక్పథం కళ, శిల్పాలకంటె భిన్నంగా ఉన్నాయి. తన సాహిత్య సేవద్వారా చల్లిన హేతువాద బీజాలు చూపిన సత్యాన్వేషణాసక్తి, సాంఘిక కళ్యాణపిపాస కావించిన రసానుభూతి గణితశాస్త్రాధ్యాపకుడనైన నా మనోవీధిలో, హృదయంలో మరుపురానివిగా నిలిచి వున్నాయి.

## శాస్త్రీయ దృక్పథం అంటే ఏమిటి ?

నిగమనము (Induction), ఆగమనము (Deduction) అనుతర్క శాస్త్రమౌలికమైన విశిష్ట పద్ధతులను సంపూర్ణముగా జీర్ణము చేసుకొని సహేతుకమును, సశాస్త్రీయమును అగు పద్ధతిలో వైజ్ఞానిక చింతన రేకెత్తించటంలో గణితశాస్త్రము మేటి. సర్వమూ సర్వత్రా సరళతా సూత్రబద్ధమని దాని నిండు విశ్వాసము. ఈ సరళతా న్యాయమే క్లిష్టత్వంలో సరళతనూ, వైవిధ్యంలో ఏకత్వాన్ని సందర్శింపచేస్తుంది. అట్లు సందర్శించగల ద్రష్టల దృక్పథము శాస్త్రీయ దృక్పథమౌతుంది. అప్పుడే వ్యక్తివికాసానికీ, సాంఘికౌన్నత్యాభ్యుదయాల సాధనకూ, సదసద్వివేచనాపరతను పెంపొందచేయటానికీ, మానవత నుద్దీపింపచేయటానికీ తోడ్పడే విశిష్టసాధనం శాస్త్రీయ దృక్పథమను సత్యాన్ని ప్రగతిశీలురు గ్రహిస్తారు. ఈ విషయాన్నే గణితశాస్త్రమూ, విజ్ఞాన శాస్త్రములూ ఘోషిస్తున్నాయి. మానవతావాదం శాస్త్రీయదృక్పథానికి పడికట్టురాయి అని దీనినిబట్టి తేలుతుంది. ఈ దృక్పథంతో నేను "నవయుగ కవి చక్రవర్తి' జాషువ రచనలను చదివి ఆనందానుభూతిని పొందానని చెప్పుటే ఇందు నా ముఖ్యోద్దేశము.

ఆయన రచనలు చదివినప్పుడు నాలో కలిగిన చింతనాధారను ఈ దిగువ ప్రశ్నల రూపంలో అభివ్యక్తం చేస్తున్నాను. అందరినీ ప్రగతిశీలురుగా ఆలోచించమని కోరుచున్నాను. ఆనందంతో సత్యమును మిళితమొనర్చు వ్యాపారమే కవిత్వానికి పరమ ప్రయోజనమా? సృష్టి రహస్యములను గూర్చి విపశ్చిద్గ్రేసరులుగావించు మీమాంస, పారమార్థిక సత్యములను గూర్చిన చింతనాధారను ప్రేరేపించుటే కవిత్వ ధర్మమా? త్రుంచివేసినన్ మొలిచెడు కల్ప వృక్షముల మొక్కలు" అయిన వర్ణాండములను కవితావనంలో వెదజల్లటం సాంఘిక న్యాయానికీ, ఐహికజీవితధర్మాలను మతాతీతము గావించుటకు ఎంతవరకు దోహదం చేస్తాయి?

"కులములేనివాడు బలగముండనివాడు" పనికిరాని నేటి భారతదేశములో ప్రత్యక్షానుభవము నాధారముగా తీసుకొని సాంఘికసత్యమును రసానుభూతి గావించిన రసజ్ఞుడైన కవిగా జాషువ చిరస్మరణీయుడు, సజీవుడనక తప్పదు.

గ్రహాంతరయానము సులభసాధ్యమై, ప్రతి దశాబ్ది కొకసారి శాస్త్రవిజ్ఞానం ద్విగుణీకృతమగుచున్న నేడు సత్యమును స్వప్రయోజన రహితంగా, తటస్థ భావంతో, లోకహితముకోరి, నిష్పాక్షికముగా కవితా శిల్పమును, వస్తువును దర్శింపచేయగల కవులు నిజంగా లోకబాంధవులు, జాషువ అట్టి కవుల కోవకు చెందినవాడు ఆయన కవిత్వములో స్వచ్ఛమును, పవిత్రమునైన భావములే పొడమినవి. రసదీప్తిని, మూర్తిచిత్రణను ఆయన కవితలో గాంచగలము.

"వీరేశాఖ్యుడు, లింగధారి, కవితావేశుండు సత్కావ్యముల్ నూరుల్ గూరిచి జాతిదేవతకు కన్నుందోయి నర్పించుచున్ క్రూరాచార మహాపిశాచి కెదురై క్రొంగ్రొత్త ఖడ్గాలతో కోరల్ దీసిన యోద్ధకాంధ్రసుకళాక్షోణుల్ ఋణగ్రస్తముల్" అని వీరేశలింగ కవి మూర్తిని భావావిష్టతతో ఆనందముగా ఆరాధించాడు.

శ్రవఃపేయములైన సరళశబ్దముల కూర్పుతో సాంఘిక సత్యమును వెల్లడించి రసానుభూతిని కలిగించిన నవీనకవులలో జాషువ అగ్రగణ్యుడు. "నరులు గడించి పెట్టిన వినాశసూచకమైన పాపమీ ధరణికసహ్యమై మూలుగు చున్నదన్న!"

"కదమున్ ద్రొక్కుచు నిక్కునీకలము దగ్ధంబౌటచే, దెబ్బతిన్నది సాహిత్యము మాట లేటికి కవీంద్రా! లేతపాకాలతో పదనై జాను తెనుంగు శబ్దములతో ప్రత్యక్షమై మేనికిన్ కుదుపుం గూర్చు కవిత్వమల్లగల దక్షుండేడి నీవూడినన్" అని కవిబ్రహ్మను గూర్చి వ్రాసిన పద్యము తన కేవర్తించిన కారణంగా జాషువకావించిన ఆత్మాశ్రయకవిత్వము అందముగా విరాజిల్లింది.

భావమునకు బలముంది, రెక్కలున్నాయి, భావము పదార్థము గనుకనే ఆదిలోవాక్యముండెను. వాక్యము దేవునివద్దనుండెను. వాక్యమే దేవుడు అన్న వేదవేదాంగ భావంతో ఆధునిక విజ్ఞానశాస్త్రాలు ఏకీభవిస్తున్నాయి. ఒక్కసారి జనించిన భావము దానికై అదేమనుగడ సాగించుకొనగలదనే "పదార్థతత్వానశ్వరశక్తి న్యాయమును" కవులందరూ గుర్తించాలని నా ఆకాంక్ష. జాషువారచనలు చదివిన ఫలితంగా నాలో కలిగిన అనుభవమును అనుభూతులను ప్రభవించిన ఆకాంక్షలను ఈ సందర్భంలో వెల్లడించినాను.

జిగి బిగిలేని పసలేని పేలుసుకవిత్వం, నగ్నకవిత్వం పెల్లుబికే నేడు సోషలిజం పేరుతో జరిగే సాంఘికాన్యాయాలనరికట్టి, ప్రజలను భ్రాంతినుండి విముక్తి గావించుట ఎంతో అవసరము, "కవితకు శృంఖలాలు వేసినచో మానవ జాతికే సంకెళ్ళు వేసినట్లు" "అన్న ఆంగ్ల కవి బ్లేక్ భావమును కవులు శిరసావహించాల్సిన దినములివి," ప్రపంచ శాసనకర్తలు కవులు కావాలి" అనిచెప్పిన షెల్లీనాటికీ నేటికీ కవులగురువు. ఇందుకు ఆధునిక కవులు ఉద్యుక్తులై ద్రష్టలుగా వర్ధిల్లాలని నా ఆకాంక్ష.

ప్రతిమల పెండ్లిసేయుటకు వందలు వేలు వ్యయించుగాని దుః
ఖితమతులైన పేదల పకీరుల శూన్యములైన పాత్రలన్
మెతుకు విదల్ప దీ భరతమేదిని ముప్పది మూడుకోట్ల దే
వత లెగవడ్డ దేశమున భాగ్యవిహీనుల క్షుత్తులారునే!

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA



2.22

# క్షమ

పేరి సుబ్బరాయశాస్త్రి
బి. యస్. సి, (ప్రథమ)

"సార్ !"

ఆ పిలుపులో ఎంతో ఆందోళన ఉంది-అభ్యర్థన ఉంది-ఆశ ఉంది-నిస్సహాయత ఉంది-నిరాశా ఉంది. ఆ పిలుపు హృదయాలను కదిలిస్తుంది-కరుణాపూరితం జేస్తుంది.

ఎవరూ ? ఈ ప్రశ్నలో కుతూహలం ఉంది - కమనీయత ఉంది. ఆదరణా, ఆప్యాయతా ఉంది.

చేతిలోని పని వదిలిపెట్టి శేఖరం తలుపు తీశాడు. ఎదురుగుండా, జానెడు లోతుకు పీక్కుపోయిన కళ్లు పెరిగిన గడ్డం, మాసిన చొక్కా. నీరసించిన శరీరంతో - ఒక ఆకారం నిలబడి ఉంది.

శేఖరాన్ని చూడగానే ఆ వ్యక్తి కొంచెం తడబడ్డాడు. మాట పెగలటంలేదు. ఆ వ్యక్తిని చూడగానే శేఖరం "ఎవరబ్బా ?" అని కొద్ది ఆలోచనలో పడ్డాడు.

"సార్ !"

మళ్ళీ అదే పిలుపు, అదే అభ్యర్థన - ఎట్టకేలకు అతని నోటినుండి మళ్ళీ అదే మాట వెలువడింది.

"ఏం ? ఎవరు కావాలి ?" శేఖరం ఈ మాటల్ని సాధ్యమైనంత మర్యాదగానే అడిగాడు. కాని ప్రశ్నలో మాత్రం కటుత్వం ధ్వనిస్తోంది. అతని హృదయంలో మాత్రం ఎట్టి నిర్లక్ష్యమూ లేదు. అహంభావం అంతకన్నా లేదు.

ఆ ప్రశ్నకు ఆగంతకుడు కొద్దిగా తొట్రుపడ్డాడు నాలుకతో పెదాలు రాచుకుంటూ నమస్తే, సార్ !! అని మాత్రం అనగలిగాడు.

శేఖరం ఆలోచనలో పడ్డాడు. ఎంతకూ విషయమవగతమైంది కాదు. కడునమ్రతగా ఏం కావాలండీ? అని ప్రశ్నించాడు. ఈ సారి గృహస్థు మాటల్లో నాజూకు వచ్చింది. ఆగంతకుని కళ్ళలో ఆశ అంకురించింది.

"తమది బందరు కదండీ !" ఆగంతకుడు తగిన మర్యాదతోనే వ్యవహరిస్తున్నాడు. అడగవలసిన ప్రశ్ననే అడిగాడు. స్వగ్రామానికి బహుదూరంలో ఉన్న శేఖరానికి - ఈ ప్రశ్న అమృతప్రాయంగానే ఉంది.

"అవును ! తమదే ఊరు ?" శేఖరం స్వరంలో కూడ, స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. జన్మభూమిపై మమత కలిగి యుండటం మానవస్వభావం. దానినే తన కనుకూలంగా వి ని యో గిం చు కొ న్నా డు. ఆగంతకుడు.

"మాదీ బందరే సార్ !" ఆగంతకుడు బాదరాయణసంబంధం కలుపుకున్నాడు. మాటల్లో అతి వినయం తొణికిస లాడుతోంది

శేఖరానికి బందరులో ఈ అవతారాన్ని చూచిన గుర్తే లేదు. బందరు ప్రతిపేటా తనకు గుర్తే. అన్ని ము ఖా లు త న కు ఆ న వా లే. మరి యింత పరిచయంగా తనకోసం వచ్చిన ఈయనెవరు ? ఎవరైతేనేమి ? ఎందుకొచ్చినట్లు? శేఖరానికి ఎంత ఆలోచించినా అంతు తేలింది కాదు. చివరికి శేఖరమే తెగించి తమర్ని.........అని మాట పూర్తి చేయక ముందే - ఆగంతకుడు అందుకున్నాడు.

అవును సార్ ! తమరు నన్ను బందరులో చూచివుండరు. కాని, నా జన్మ స్థలము బందరే సార్ ! మావాళ్లు చాలాకాలం క్రిందటే హైద్రాబాద్‌లో స్థిరపడ్డారు. తిరుపతి వెళ్ళివస్తూ - ఇక్కడ చిక్కుపడిపోయాను. వచ్చి పదిరోజులైంది. తెచ్చిన సొమ్ము ఎప్పుడో అయిపోయింది. ఈ ఫైర్‌మన్‌ల సమ్మె ఎప్పుడు ముగుస్తుందో తేలియకుండా ఉంది. నాలుగు రోజులనుండీ తిండిలేదు. ఎవరో మనవాళ్లు బిట్రగుంటలో ఉన్నారని తెలిస్తే వచ్చాను. ఇక్కణ్ణుంచి కదిలే

మార్గం తెలియక మీవద్దకు వచ్చాను. అని ఆగంతకుడు తన కథనంతా ఒక్క గుక్కలో చెప్పేసి తన బరువు తీరినట్లు దీర్ఘంగా ఒక నిట్టూర్పు విడిచాడు. ఆశగా శేఖరం కళ్ళలోకి చూశాడు.

శేఖరానికి అంతా అర్థమైపోయింది. నెలాఖరు రోజులు. రైళ్ళు కదిలేదెప్పుడో తెలియకుండా వుంది బస్సులో పంపించాలంటే జీతాలు రావాలి. ఇంకా ఆరు రోజు లాగాలి.

శేఖరానికి ఆపదలో ఉన్నవారంటే అంతులేని సానుభూతి ఉంది- 'అయితే సరే! లోనికి రండి! మీకు చాలా ఆకలిగా ఉన్నట్లున్నది. ఐదు నిమిషాలో వంటైపోతుంది. తరువాత తీరుబడిగా మాట్లాడుకోవచ్చు. ముందు మీరు కాలకృత్యాలు తీర్చుకోండి. అంటూ శేఖరం లోనికి దారితీశాడు. ఆగంతకుడు అతణ్ణి అనుసరించాడు

ఆగంతకునిలో ఆశ రేకెత్తింది- ఆత్మస్థైర్యం కలిగింది - కొంచెం తీవి కూడా వచ్చింది. మంచి అండదొరికింది-చల్లని నీడ కుదిరింది.

* * *

ఆగంతకుని పేరు ఆనంద్. హైద్రాబాద్‌లో ఉద్యోగం. ప్రతిఏటా తిరుపతికి వెళ్తాడు. తిరుగు ప్రయాణంలో బిట్రగుంటలో బిగుసుకు పోయాడు. ఫైర్‌మన్‌ల సమ్మెవల్ల బిట్రగుంటనుండి రైలుబళ్ళు కదలటంలేదు. తిండికోసం తిప్పలుపడక తప్పింది కాదు. బస్సులో పోవాలంటే చేతిలో చిల్లిగవ్వలేదు. ఒక రైలు టిక్కెట్టు తప్ప. ఉన్నంతలో శేఖరం అతిథిమర్యాద కేం తక్కువ చేయలేదు.

* * *

'వెళ్తొస్తా సార్! ఈరోజే బళ్ళు వెళ్తాయట? మీ మేలు జన్మ జన్మలకీ మరిచిపోలేను సార్! మీకు నా చర్మంతో చెప్పులు కుట్టిస్తా సార్! అంటూ ఐదు రోజుల అనంతరం ఆనంద్ స్వస్తివాచకం పలికాడు.

అంతమాట అనకండి! ఆపదల్లోనే ఒకరి అవసరం ఒకరికి వస్తుంది. మానవులమైనందుకు ఒకరికొకరం సహకరించుకోకపోతే ఇక జీవితానికి అర్థమే లేదు. వెళ్ళిరండి ఇలాంటి భావాలు నా విషయంలో మనస్సులోనికి రానివ్వకండి. మానవునిగా ఇది నా విధ్యుక్తధర్మం. అప్పుడప్పుడు ఉత్తరాలు వ్రాస్తూ ఉండండి. ఎప్పుడైనా ఇటువస్తే తప్పక మా ఆతిధ్యం స్వీకరించి మరీ వెళ్తూ ఉండండి శేఖరం మాటల్లోనుంచి ఆత్మీయత తొంగి చూస్తోంది. అమృతపూరితమైన అతని విశాలహృదయస్పందన. స్పష్టంగా వినిపిస్తోంది. మోమున మధురస్వప్నాలు తారట్లాడుతున్నాయి.

ఈ ఐదు రోజుల సాహచర్యంలో శేఖరం-ఆనందుకు అతి సన్నిహితుడై పోయాడు ఆనంద్ వెళ్ళిపోతున్నాడంటే శేఖరానికి ఎందుకో గుండెల్లో ఏదో తెలియని బాధగానే యుంది. ఎంతో వెలితిగానూ ఉంది అందుకే పెద్దలు 'సఖ్యం సాప్తపదీనం' అన్నారు.

* * *

శేఖరానికి తిరుపతి ప్రయాణం తగిలింది. భార్యాపిల్లలతో అతడు రైలు ఎక్కాడు. 'ఆనంద్' శేఖరం ఆప్యాయంగా పిలిచాడు, గుండెల్లో నింపుకొన్న ప్రేమనంతా మాటల్లో పొందు పరచి, తిరుపతిలో సూటు, బూటు, కళ్ళజోడు, టోపి, టెర్లిన్ బట్టలతో దర్జాగా వెలిగిపోతున్న ఆనంద్‌ను చూచి.

ఆనంద్ వినిపించుకోనట్లు నడిచాడు. శేఖర్ మనస్సు చివుక్కుమంది పదిరోజులైనా కాందే, మళ్ళీ తిరుపతికి ఎందుకు వస్తాడు; వస్తే తనెందుకు కలుసుకోడు? మనిషిని పోలిన మనిషి ఉండొచ్చుగదా అని తనకు తానే సమాధానం చెప్పుకొన్నాడు.

స్వామి దర్శనం శేఖరం వాళ్ళకు సుళువుగానే లభించింది మ్రొక్కు బళ్ళన్నీ చెల్లిపోయాయ్. ఆనందంగా తిరుగు మొఖం పట్టారంతా, మనస్సు ప్రశాంతంగా, నిర్మలంగా భక్తిభావప్రేరితంగా ఉంది;

జీవితమే అనుభవాల పుట్ట. అందులో గుణపాఠాలు సానుభూతి సహకారాలు ఉంటాయ్ ఆపదలలో నుంచే ఆనందం ఉద్భవిస్తుంది హాలాహలమూ, అమృతం ఒక తల్లి గర్భంనుండే పుట్టాయ్. ప్రతిస్వల్పవిషయమూ మానవుణ్ణి ఒక్కోసారి పరీక్షలకు గురి చేస్తుంది. అనుభవాలలో నుంచి ఆదరణ లభిస్తుంది.

వ్యక్తిత్వం బయట పడదు— అవి ఉంటే గాని మనిషి నిగ్గుతేలదు.

త్వరగా తిరిగిపోవచ్చు గదా। అని శేఖరం తిరుగు ప్రయాణంలో చాలినంత సొమ్ము నిల్వ ఉంచుకోవటంలో అశ్రద్ధ చేశాడు. వెళ్ళేటప్పుడు తేలికగా దొరికిన బస్సు వచ్చేటప్పుడు లభించింది కాదు 'ఎన్ని క్యూలు। ఎన్ని బస్సులు।। ఎంత జనం।!। బస్సు ఎక్కేటప్పటికి తలప్రాణం తోకకొచ్చింది. నిజంగా అప్పుడే ఏడుకొండలవాడు బాగా గుర్తురో ఉండొచ్చు.

బస్సుఎక్కేటప్పటికి సాయంత్రమైంది. గూడూరు వచ్చేటప్పటికే రెండు గంటల రాత్రిదాటింది. చేతిలో ఉన్న చిల్లర పైసలు చిరుతిళ్ళకే చెల్లిపోయాయ్. పిల్లలు ఆకలితో నకనకలాడుతున్నారు. ఏదికొనాలన్నా ఖాళీ జేబులే. జీవితం ఇంత నగ్నంగా ప్రత్యక్షమౌతుందని ఎప్పుడూ ఊహించలేదు శేఖరం. ఇంత నిస్సహాయంగా — నిర్లక్ష్యంగా — అవివేకంగా వ్యక్తి ఉంటాడని ఊహించలేం.

బండి చాలాలేటు. — ఇంకా మూడు గంటలకు గాని ఏ ట్రైనూ గూడూరుకు రాదన్నారు. బండి కదులుతుంటే పిల్లలను ఏదో విధంగా మభ్యపరచ వచ్చు. ఆకలితో కడుపు మండిపోతున్నా — ఇక బండి ఆగినప్పుడు చూడాలి గృహస్థుల ముఖారవిందాలు. అలాంటప్పుడు స్టేషన్లో గంటలతరబడి కూర్చోవాలంటే పిల్లలుగల గృహస్థుకెంత విపత్తో — అదీ ఆకలితో నకనకలాడుతున్న సంతానంతో ఖాళీచేతులతో కూర్చున్న తండ్రి కొక్కడికే అనుభవైకవేద్యం.

సొషవచ్చి సొక్కి నిద్రించిన పిల్లలు — మళ్ళీ లేచారు చిన్నారి పాపలు చిరుతిళ్ళతో తృప్తి పడలేకపోయారు. ఆకలి, ఆకలి అంటూ ఆరున్నొక్క రాగం శ్రుతి కలిపారు.

శేఖరం జేబులు చూచుకొన్నాడు. అవి ఖాళీగా ఉన్నాయ్. దరిద్రగొట్టువాని మొహంలా.

శ్రీమతి — శోషవచ్చి ప్లాట్‌ఫారంపై నీరసంగా వాలిపోయింది. పైకి లేవలేనని సత్యాగ్రహ సమరం సాగించింది, లోభివాని మొండిపట్టులా.

పిల్లలు ఎంత సముదాయించినా, శ్రుతి తగ్గించలేదు. రకరకాలైన రాగాలు ఆలాపిస్తున్నారు. ప్లాట్‌ఫారం పైకప్పు ఎగిరిపోయేలా. ఎప్పుడూ ఇంతే సరిగా సొమ్ము లేకుండా మా ప్రాణాలు తీస్తారు! డబ్బు ఖర్చు పెట్టాలంటే ప్రాణమే ఒప్పదు. అంటూ శ్రీమతి గునుస్తోంది — లేని ఓపిక తెచ్చుకుంటూ. పిల్లలు పరువు తీసేస్తున్నారు. ప్రాణాలు తోడేస్తున్నారు పదే పదే తన అసమర్థతను గుర్తుకు తెస్తున్నారు. వచ్చీ పోయే జనం వింతగా హేళనగా తమ చూపుల తూపులతో గుండెను చీల్చేస్తున్నారు. తన నొక యజ్ఞపశువును చేస్తూ.

తిండిలేక ఎంతోమంది దేశంలో విలవిలలాడుతున్నారు. మలమల మాడుతున్నారు. కాని ఒక్క రోజుకే తామింత ఇదై పోతున్నారు. శేఖరంలో రకరకాల భావాలు ముప్పిరిగొన్నాయి. ఆత్మాభిమానాన్ని అవతలకినెట్టి తెలిసిన ముఖాలకై ప్లాట్‌ఫారమంతా ఆశగా కలయ జూశాడు. కాని ఫలితం మాత్రం లభించిందికాదు.

శేఖరానికి కళ్ళనీళ్ళ పర్యంతమైంది. కాని ఓటమిని మాత్రం అంగీకరించడానికి అతడి మనస్సు సిద్ధంగా లేదు.

ఇంతలో ఆనంద్ ఠీవిగా సిగరెట్టు కాలుస్తూ కనిపించాడు. శేఖరానికి ప్రాణం లేచివచ్చింది. పెన్నిధి లభించినట్లయింది ఆశ ఆనందం, ధైర్యం — ఒక్కసారి అతణ్ణి ముప్పిరిగొన్నాయ్. శ్రీనివాసునికి చేయెత్తి నమస్కరించాలనిపించింది. వెర్రి ఆనందంతో లేని ఓపిక తెచ్చుకొని ఆనంద్ ! అని ఒక్క అరుపు అరచాడు పరుగెత్తినంత వేగంగా ఆనంద్‌ను కలుసుకున్నాడు

కాని ఆనంద్‌లో చలనంలేదు ఆప్యాయతలేదు. మానవతలేదు. మర్యాదలేదు ఏ ఎండకా గొడుగు పట్టి తన పబ్బం గడుపుకొని — రేవు దాటగానే తెప్ప తగలెట్టేరకం అతడు.

ఆనంద్‌లోని నిర్లిప్తత, నిర్లక్ష్యం, శేఖరుకు పెద్ద గాయమే కలిగించాయి. మర్యాదకైనా ఆనంద్ ఆనందమును ప్రకటించలేదు. అప్పుడే ఆకాశమునుండి ఊడి పడిన ఉమరునిలా ఠీవి వలకపోస్తూ 'ఏమిటన్నట్లు' కళ్ళతోనే ప్రశ్నించాడు.

శేఖర్ జీవితంలో ఇటువంటి అనుభవాన్ని ఎదుర్కొనలేదు. కనీసం ఊహించనైనా ఊహించి ఎరుగడు. హృదయం ఒక్కసారి బాధతో మూలింది. కాని తప్పదు పిల్లల ఏడ్పులు శ్రీమతి మూల్గులు. స్పష్టంగా వినవస్తూనే ఉన్నాయి. ఆ పితృహృదయం బాధతో కదిలిపోయింది. అభిమానం అడుక్కిపోయింది. కర్తవ్యం కదిలించింది.

మానవుడు సృష్టించిన నాణేలకుగల విలువ శేఖరానికప్పుడు స్పష్టంగా గోచరించింది. ప్రతివాని కదలికలో దాగున్న దేవుడు, కృతఘ్నతా ముసుగులో కళ్ళు మూసుకున్నాడు.

ముందు చూపులేని తన ప్రవర్తనకు సిగ్గు పడ్డాడు. మొదట సారిగా తన జీవితంలో శేఖర్, జీవితంలో చిల్లర డబ్బులకు కూడా ఒక్కోసారి ఇంత తల్లడిల్లాల్సి ఉంటుందని ఇప్పుడు కళ్ళారా చూస్తున్నాడు శేఖర్. చిన్న చిన్న విషయాలు కూడా జీవితంలో ఒక్కసారి అనుభవాల కదలికి కారణభూత మౌతాయని అప్పుడు గాని శేఖరానికి అర్థమైందికాదు. తండ్రిగా, భర్తగా తనవారిపట్ల తన విధినిర్వర్తింపక తప్పదని శేఖర్ దృఢనిశ్చయుడవ్వక తప్పలేదు.

లేని నవ్వు తెచ్చుకొని, కడుపేలవంగా ఆనంద్ ! అని పిలచాడు.

ఆ పిలుపులో నిస్సహాయత, బాధ స్పష్టంగా ధ్వనిస్తోంది. ఆనంద్ ఇబ్బందిగా తప్పనిసరిగా అపరిచితుడిలా చూస్తూ, 'ఏమిటిలా వచ్చారు ? అంతా బాగున్నారా ?' అన్నాడు. వెధవతెలివి ఒలకబోస్తూ. 'బ్రదర్ అనుకోకుండా సొమ్ము అయిపోయింది. పిల్లలు ఆకలితో ఏడుస్తున్నారు. కొద్దిగా సొమ్మింటే సర్దు. ఇంటికి వెళ్ళగానే రేపే మనియార్డరు చేస్తాను..

అనుకోకుండానే శేఖర్ పాఠం అప్పగించేశాడు ఆకలి అభిమానాన్ని చంపేస్తుంది. కడుపు నిండితేగాని అభిమానం మళ్ళీ పైకిలేవదు. ఈ లోపల దీని నోటిని ఆకలి అణచివేస్తుంది

ఆనంద్ ఎప్పటినుంచో పిల్లల గోడు వింటూనే ఉన్నాడు. ఆ పిల్లలతో ఐదు రోజులు ఆనంద్ ఆప్యాయతను అమరత్వాన్నీ చూరగొన్నాడు. ఆ ఇంటి దీపం వెలుగులో జీవితాన్నే నిలుపుకోగలిగాడు. కాని హృదయాలలో మధురస్పందన జరుగదు. అవి కరుడు కట్టుకుపోయి కఠినంగా మారిపోతాయ్. వాటికి తమ సంగతి తప్ప ఇతరుల సంగతి బాధ కలిగించదు. అది వారికింత ముఖ్యంగా కూడా గోచరించదు. అలాగే ఆనంద్ హృదయం స్పందించలేదు.. సానుభూతి కలుగలేదు. ఠీవిగా సిగరెట్ దమ్ము లాగుతూ 'సారీ బ్రదర్ ! నా వద్ద ఏమీ మిగలలేదు. ఆఫీసు పని మీద తిరుపతి వచ్చి అశ్రద్ధగా అంతా ఖర్చు చేశాను. ఏమీ అనుకోకండి ! ఎక్స్యూజ్‌మీ బ్రదర్' అని ఏమీ ఎరగనట్టే నిలిచి పోయాడు. ఆ మాటల్లో సానుభూతి లేదు సభ్యతలేదు. సత్యం లేదు. కృతజ్ఞత అంతకన్నా లేదు.

అతడి టెర్లిన్ జేబులో నుంచి రూపాయి నోట్లు ఠీవిగా తొంగిచూస్తూనే ఉన్నాయ్. శేఖర్‌కావిషయం తెలియందికాదు. కాని కొందరు కళ్ళ యెదుట చూస్తున్నదాన్నే సుళువుగా బొంకేస్తారు. వారి ప్రవృత్తి నిర్లజ్జాపూరితం. వారిని చూచి ఎదుటివారే సిగ్గు పడాలి. ధర్మదేవత సిగ్గుతో కళ్ళు మూసుకుంటుంది. చివరికి ఎదుటి వారికి అంతులేని ఆశ్చర్యమే మిగిలి పోతుంది.

శేఖర్ విషయంలోను అంతే జరిగింది. శేఖర్ తన ఆశ్చర్యంలో నుండి తేరుకునేటప్పటికి ఆనంద్ అదృశ్యుడయ్యాడు.

మానవులెంతలో మారిపోతారు ? తన చర్మం వలిచి చెప్పులు కుట్టిస్తానన్న ఆనందేనా ఇతడు ? అని శేఖర్ పరిపరి విధాల ఆలోచించాడు. చివరికి అతడికి ఆశ్చర్యమే మిగిలింది.

శేఖర్‌కి ఓటమి తప్పలేదు. అతడికి తిరోగమనమే శరణ్యమైంది. కాని మానవులపై అతడికి విశ్వాసం సడలలేదు. అపజయాన్ని అంగీకరించడానికి అతడికి మనస్సింకా సిద్ధంగాలేదు.

అతడిలో ద్వేషంలేదు. కోపంలేదు. బాధలేదు, ప్రతీకారవాంఛ లేదు. తనకు కృతజ్ఞత చూపించాలనే కోరికలేదు ఇతరులు తనకేదో కృతజ్ఞత చూపిస్తారనే భావంతో తాను ఆనంద్‌కు సహకరించలేదు. కేవలం నిస్వార్థసేవాభావమే అతణ్ని ఆనాడు పురికొల్పింది. కాని మానవత్వం పై నమ్మకము, దయాగుణంపై ఆదరణ, భగవంతుని అదృశ్యశక్తిపై నమ్మకంలో మాత్రం కొద్దిగా బీటలు వారాయి. నిస్సహాయంగా

కడునీరసంగా, తడబాటుగా శేఖర్ పాదాలు ముందుకు సాగాయ్.

సార్ !

అదే పిలుపు ! కాని అందులో అంతులేని మమత ఉంది భక్తిగౌరవాలు ఆ స్వరంలో స్థానం ఏర్పరచుకొన్నాయి.

ఆశగా, ఆశ్చర్యంగా, నీరసంగా వెనక్కి తిరిగాడు శేఖర్.

నమస్తే సార్ ! భక్తి గౌరవాలతో శేఖరానికి అభిముఖంగా రెండుచేతులు - వినయంగా జోడించబడ్డాయ్

శేఖర్ ఆశ్చర్యానికి అవధులేలేవు. ఎంతలో ఎంత మార్పు. ఒక వంక అవమానం-వేరొక వంకమర్యాదా మన్ననలు- భగవంతుని లీలలు కడువిచిత్రం. అప్పుడే మానవునకు నమ్మికను యింతలోనే అపనమ్మకమును భగవంతుడు తనపై కలిగిస్తాడు.

ఆప్యాయత తొణికిసలాడగా ఆశ్చర్యంగా కళ్ళు పెద్దవి చేసి ఎవరు బాబూ నువ్వు! అని ప్రశ్నించాడు శేఖర్. అకాల ముసలితనం తొంగి చూస్తూంది. శేఖర్ ఒక్కసారి యెన్నో ఏళ్లు పెరిగిపోయినట్లున్నాడు.

'నేనే సార్ ! రవిని మీ శిష్యుణ్ణి' అని జవాబిచ్చాడు. రవిబాబు ఆ జవాబులో గురుభక్తి, ఆత్మీయత, గౌరవాదరాలు, పురాతన భారతీయ సంస్కృతిలో పెన వేసుకుపోయిన గురుశిష్య ప్రేమబంధం తొణికిసలాడాయ్.

శేఖర్ తిరిగి జవాబుచెప్పేస్థితిలోలేడు. అతడొకానొక తన్మయావస్థలో మునిగి తేలుతున్నాడు. అతడి మనో ఫలకంపై ఏదోగాధ ప్రతిఫలిస్తోంది. కన్నుల నుండి ఆనందబాష్పాలు జాలువారుతున్నాయ్. నీవు ఓడిపోలేదు. నీ నైతిక విలువలకు క్షతిలేదు. ధర్మం నశించిపోలేదు నీవు నమ్మిన ధర్మాలు, దైవభక్తి వమ్ము కాలేదు. అని ఎవరో తన చెవిని ఇల్లు కట్టుకొని ఘోషిస్తున్న అనుభూతి కలిగింది. కనురెప్పలు పైకెత్తి చూస్తే ఎదురుగుండా గురుభక్తి మూర్తీభవించియున్న రవిబాబు.

ఒకరోజున బడినుండి ఇంటికి వస్తుంటే దారిలో పెద్ద గొడవ జరుగుతోంది. ఎవరో యిద్దరు కలిసి రవిబాబును చావగొడుతున్నారు. శేఖరం మాష్టారు ఆ దృశ్యంచూచి చలించిపోయాడు. రవిబాబు దగ్గరగా వెళ్ళాడు శేఖరం. అతణ్ణిచూచి అంతా తగాదా మాను కున్నారు. అతడిపై ఆ ఊరివారికున్న గౌరవమలాంటిది ఎంతటి దుర్మార్గులైనా శేఖరానికి గౌరవమిస్తారు. అతడి మాటకు విలువనిస్తారు. ఆవిరంగా, ఆప్యాయాలతో ఆయన అట్టిస్థితి కల్పించుకొన్నారు. శేఖర్‌ను చూడగానే రవిబాబును తన్నడం ఆపి, వాళ్ళే చెప్పుకొచ్చారు. సార్ ! మా పార్కర్ పెన్ను దొంగిలించి యివ్వమంటే యివ్వటంలేదుసార్ !' అని ఫిర్యాదుకూడా చేశారు. రవిబాబు తన తలను మరి పైకెత్తనేలేదు ! పార్కర్ పెన్' అనగానే అతడికేదో సందేహం కలిగింది. ప్రేమగా 'ఏది రవిబాబూ' అని చేయిచాపాడు శేఖర్. అంతవరకు ఎన్ని తన్నులు తిన్నా లొంగని రవిబాబు తల పైకెత్తకుండానే పార్కర్‌పెన్ తీసి శేఖర్ చేతిలో పెట్టాడు. దాన్ని చూడగానే శేఖర్ తల గిరగిరా తిరిగిపోయింది. దానిపై తన పేరు ముద్దుగా చెక్కి ఉంది. ఆశ్చర్యమూ కలిగింది. 'అది తన పెన్ను. ప్రియ శిష్యుడొకడు దాన్ని అతడి పెళ్ళిసమయంలో గురుదక్షిణగా తనకిచ్చింది. ఇంతకు ముందు మూడు రోజుల క్రితం రవిబాబు క్లాసులో మర్చిపోయాడు. ఆతర్వాత ఎంత అడిగినా ఎవరూ ఆ క్లాసులో తమ దొంగతనాన్ని అంగీకరించలేదు. అనవసరంగా ఏ విద్యార్థినీ అనుమానించని శేఖరం ఆ విషయాన్ని అంతటితో విస్మరించటం జరిగింది. కాని నేడది తన కళ్ళెదుటే రవిబాబుకు మచ్చతెచ్చే విధంగా ప్రత్యక్షంగావటం శేఖర్‌కు బాధగానే ఉంది. మనస్సు దిటవు చేసుకొని తీక్షణంగా చూస్తూ ఈ పార్కర్ పెన్ను నిజంగా మీదేనా ?' అని రవిబాబును తన్నినవారిపై గర్జించాడు ఎవరూ కిక్కురుమనలేదు మళ్ళీ, వారివైపే చూస్తూ దృఢస్వరంతో 'ఇది నా పెన్ను. రవిబాబుకు ప్రెజెంట్ చేశాను. కావాలంటే దీనిపై నా పేరు ఉంది చూసుకోండి అన్నాడు శేఖర్.

దానితో ఆరౌడీల ప్రాణాలు పైనే లేచిపోయాయ్. మారుమాట్లాడకుండా తలవంచుకొని మెల్లగా జారుకొన్నారు. సిగ్గుతో చితికిపోతున్న రవిబాబు జేబులో

తన పార్కర్ పెన్నును ఉంచి శేఖర్ గబగబా ముందుకు సాగిపోయాడు.

బడిలో పిల్లలకు సింహస్వప్నంలా ఉండే శేఖర్‌బాబులో ఇంతటి అనురాగ స్రవంతి దాగి ఉండడం స్వయంగా అనుభవంలోకి తెచ్చుకొన్న రవిబాబు గట్టి మానసిక వ్యధనే పొందాడు. మూడు రోజులు అంతులేని పశ్చాత్తాపాగ్నిలో కాలి, తుదకు కలకదేరి శేఖర్‌బాబు కాళ్ళపై అమాంతం పడిపోయాడు రవిబాబు.

నాటినుండి రవిబాబు ఆర్థిక యిబ్బందులు తీర్చి - కన్నబిడ్డలా చూచి విద్యాబుద్ధులలో తోడ్పడి, ఉద్యోగ సంపాదనలో సహకరించి, వానినొక మానవునిగా తీర్చిదిద్దాడు శేఖర్‌బాబు. నేటికి రవిబాబు ఉద్యోగరీత్యా నిష్క్రమించి నాలుగేండ్లయింది. 'ఎప్పటి రవిబాబు! ఈనాడు తనకు ఆపద్బాంధవుడుగా ఊడిపడటం నిజంగా చిత్రంగానే యుంది. భగవంతుని లీలలు ఎంత చిత్రం!' అని ఆనందాబ్ధిలో మునిగి తేలుతున్నాడు శేఖర్.

దైవభీతి లేకపోతే మానవు డొక్కొక్కసారి నిర్వీర్యుడైపోతాడు. ఒక్కొక్కసారి రాక్షసుడుగా మారటం కద్దు. ఈ ఆధ్యాత్మికశక్తే - భారతీయులను కర్తవ్యోన్ముఖులను గావించి గీతలో చెప్పినట్లు వీరిని కర్మవీరులుగా తయారు చేస్తోంది.

'కాఫీ తాగుదాం రండిసార్!' అన్న రవి కేకతో ఉలిక్కిపడి మళ్ళీ వచ్చాడు ఈ లోకానికి. ఫలాహారశాల కభిముఖంగా రవి ముందుకు దారి తీశాడు. అతడిలో ఉత్సాహం పరవళ్ళు త్రొక్కుతోంది. బహుకాలానికి కనిపించిన తన జీవదాతకు ఎన్నో చెప్పుకోవాలని అతడికెంతో ఆత్రుతగా ఉంది. శేఖర్‌కు మౌనమే శరణ్యమైంది. అతణ్ని వెన్నాడక తప్పింది కాదు. ఇంతలో 'నాన్నా' అని ఫలాహారశాల ముందు శేఖర్ పెద్ద కొడుకు కేక.

శేఖర్ గిరుక్కున తల వెనుకకు త్రిప్పాడు. దుఃఖం పెల్లుబికింది. తనను కాఫీకి తీసుకువెళుతున్న శిష్యునివెంట వెళ్లాలో? కూడదో? తెలియరానిస్థితిలో శిలాప్రతిమలా నిలబడిపోయాడు శేఖర్. పరాయివానిముందు పైసలకు చేజాచగలిగిన శేఖరం శిష్యుని అడగటానికి అభిజాత్యం అడ్డం వచ్చి, అసమర్థునిలా చేతులు ముడుచుకు కూర్చోవాల్సొచ్చింది.

మానవునిది ఇలాగే ద్వంద్వప్రవృత్తి. ఒకచోట అడ్డురాని 'అహం' వేరొకచోట అడ్డంవస్తుంది అపరిచితుని యాచించగలిగిన నోరు. అనురాగంతో ఓలలాడే ఆత్మీయుణ్ని యాచించలేదు.

రవి గిరుక్కున వెనక్కి తిరిగి చూచాడు. ఎదురుగుండా లక్ష్మీదేవివంటి తన మాతృసమాన శోకమూర్తిలా కటిక నేలపై శోషిల్లి ఉంది, ఆమె ముందు ఏడుస్తూ, తన భాతృసమానులు.

రవికి కథంతా క్షణంలో అర్థమైంది. కన్నీరు తిరిగింది. హృదయం కరుణతో కరిగి కాలువలు కట్టింది. కంఠం రుద్ధమైంది: చకచకా ఫలాహారశాల లోనికి దూసుకుపోయాడు.

శేఖర్ మనస్సు దిటవుచేసుకొని తలపైకెత్త సాహసించే సమయానికల్లా రవి రెండు చేతులలోనూ, ఏవో పొట్లాలతో ప్రత్యక్షమయ్యాడు ఫలాహారశాలంతా తరలి వచ్చినట్లుంది.

శేఖర్ మాట్లాడలేదు. రవి మాట్లాడలేదు. అయ్యవారమ్మ 'లక్ష్మి' మాట్లాడలేదు. అదొకానొక మానసికస్థితి. దానిని 'ఇది' అని వర్ణించలేం. కాని పిల్లలు మాత్రం పలుకగలిగారు. 'రవన్నయ్యా! రవన్నయ్యా?' అని లేని ఓపిక తెచ్చుకుంటూ, దుఃఖమంతా ఒక్కసారి దిగమ్రింగి వారి చిన్నారి మోములపై నిజమైన సోదర ప్రేమ వెల్లివిరిసింది.

చల్లారిపోయిన చపాతీలనే అమృతంలా ఆస్వాదిస్తున్నారు పిల్లలు. ఆశగా క్రీగంట చూస్తోంది ఇల్లాలు ఆకలిని భరించలేక.

రవి వేరొక పొట్లాం పంతులమ్మగారి ముందుంచాడు. పుత్రప్రేమ పొంగులవారగా. ఆమెకు సిగ్గుగా ఉంది. తినాలని వుంది. భర్త ముఖంలోకి ఆశగా దీనంగా ప్రాధేయపూర్వకంగా చూచింది అనుజ్ఞ కొరకు.

శేఖర్ ఇదేమీ గమనించే పరిస్థితిలో లేడు. పూర్వాపరాలను లంకెవేయుటకు ఆలోచిస్తున్నాడు యోగిలా.

నోరు విప్పితే బాధల తుట్టెను రేపినట్లుంటుందని ఊహించని రవికి మాట్లాడక తప్పిందికాదు. కడు

ప్రార్థనాపూర్వకంగా 'తినండమ్మా! మీ పెద్ద కొడుకు లాంటివాణ్ణి. మీ ఉప్పూ పులుసుతిని ఇంతవాణ్ణైన వాణ్ణి! నా లాంటివాళ్ళు ఎంతమంది మీ చేతి అమృత మయిన వంట తిని బాగుపడలేదు. బిడ్డలవంట తల్లులు తినకూడదా అమ్మా! ఆలోచిస్తున్నారు' అని చేతు లెత్తి నమస్కరించాడు.

ఆ మాటల్లో వ్యంగ్యం లేదు ఆత్మవంచన లేదు. మెరమెచ్చులూ లేవు. అవి హృదయపు లోతుల్లో నుండి అనురాగపు జల్లులు పులుగడిగిన ముత్యాలు.

ఆనంద్ అప్పుడే అటు వచ్చాడు. ఆ మాటలు విన్నాడు. అతడితల భూమిలోకి క్రుంగిపోయింది. గబగబా - ఇంచుమించు పారిపోయినంత వేగంగా నిష్క్రమించాడు.

శేఖర్ ఆనంద్‌ను చూచాడు. అంతులేని క్షమా గుణముంది. ఒక్క అడుగు ముందుకు వేశాడు. కాని ఆనంద్ కనుమరుగయ్యాడు. ఒక్క దీర్ఘ నిశ్వాస ధూమరాశి - వెలికివచ్చింది.

శేఖర్‌కు మళ్ళీ దైవంపై భక్తి మొగ్గతొడిగింది. మానవత్వంపై మరల మరులు గొనటం జరిగింది. అతనిలో క్రొత్త ఆశలు క్రొత్త ఊహలు - చిగుళ్ల దొడిగాయ్.

*　*　*

ఆనంద్!

మళ్ళీ చాలా కాలం తర్వాత బిట్రగుంట ప్లాట్ ఫారం మీద బికారిగా తిరుగుతున్న ఆనంద్‌ను చూచి ఆప్యాయంగా పలకరించారు శేఖరంగారు. ఆనంద్ తల అధఃపాతాళానికి అణగారిపోయింది. తలవాల్చి 'నాకు రిట్రెంచ్‌మెంట్ తాకిడి తగిలింది సార్! కృత ఘ్నుణ్ణి సార్! నా పిల్లలగోడు వినేవరకూ మీ పిల్లలగోడు అర్థమైందిగాదు. అందుకే భగవంతుడు నాకీ శిక్ష విధించాడు. బిట్రగుంట రైల్వే షెడ్డులో ఏవో ఖాళీలున్నాయని పిలిస్తే, ఇంటర్వ్యూకు వచ్చాను సార్! నన్ను క్షమించండి సార్, మీకు క్షమాపణ చెప్పుకోవాలనే ఇంతదూరం వచ్చాను సార్!' అంటూ కళ్ళనిండా నీళ్ళు నింపుకొని సుడిగాలిలా వెళ్ళి పోయాడు.

శేఖరం ఎప్పుడో ఆనంద్‌ను క్షమించాడు. అతడి క్షమాగుణంలో ఆనంద్ దోషాలన్నీ ఆనాడే ప్రక్షాళిత మైపోయాయ్. అందుకే ఆ అగ్నిశిఖముందు ఆనంద్ నిలబడలేక పారిపోయాడు. ఇంటర్వ్యూకు కూడా హాజరు కాలేదు.

శేఖరం భారంగా నిట్టూర్చాడు. బరువుగా అడుగు ముందుకు వేశాడు.

పరుల దుర్గతి గని గుండె కరగి వగచు
సదయహృదయుల వీక్షణాంచలమునందు
పుట్టుచుండును కన్నీటి బొట్టువోలె
ఏడి భగవంతుడని సంశయింతువేల?

# జాషువా!

బి. కృష్ణమూర్తి
బి. యస్‌సి. (ద్వితీయ)

తంత్రులందొకటియై తనరారుచున్నది
క్రీస్తుచరిత్రము హస్తమందు
రాగమ్ముగా మారి రంజిల్లుచున్నది
పిరదౌసి కావ్యమ్ము వీణమీద
చరణాలుగా మారి జాల్వారుచున్నవి
ఖండకావ్యమ్ములు గళమునందు
బాణికి రూపమై భాసించుచున్నది
గబ్బిల మనుకృతి గానమందు
సాజమై ముఖ్యమగుచు ముంటాజమహలు
లయకు స్థానమ్ము వహియించి క్రాలుచుండె
అజుని రాణిపాట వినుట కరిగితేమొ,
సరసుడవు. నవయుగ కవి చక్రవర్తి!

## పెండ్లికుమారిత

చిన్నతనమునాడు చెలికాండ్రతోగూడి
దాగుడుమూత విధంబు నెఱిగి
పిన్నతనమునాటి పిచ్చుకగూళ్ళను
నిసుకదిబ్బలయాట నెదతలంచి
పసితనమ్మున తాను పాల్త్రాగుచుండియు
నిదురించు విధము ధ్యానించుకొనియు
పున్నమిరాతిరి ప్రొద్దుబోవువరకు
'పోలీసు'- దొంగాట లీలదలచి
బాల్యదశనాటి చేష్టలంబాడుకొనుచు
నాటి యల్లరికిన్ లోన నవ్వుకొనుచు
వర్తమానమ్ము గ్రహియించి పైట సద్ది
సిగ్గు క్రమ్మగ తలవంచి నిగ్గుదేఱు.

# వెన్నెలా!

కె. శివరామిరెడ్డి
ఇంటర్. (సీనియర్)

వెన్నెలా! ఈ ప్రదేశానికి రాకు
నీ సౌందర్యం, నీ సౌశీల్యం
మాకు రుచింపవు
నీ ఉత్తేజం, నీ ఉత్సాహం
మాకు నచ్చవు
మాదంతా ఒక విచిత్రకుటుంబం
రత్నాలను రాక్షసి బొగ్గుల్లా మారుస్తాం
బియ్యంలో రాళ్ళను కలుపుతాం
తెల్లదనం అంటే మా కనిష్టం
మేమంతా కాలకౌశికులం, నిశాచరులం
అన్నింటినీ సమంగా అనుభవిస్తాం, ఆదరిస్తాం
వెలుగన్నా చీకటన్నా మా కొక్కటే
కాని వెలుగు మా దేశంలోనే లేదు
అందుకే చీకటినే అందరం సమానంగా
పంచుకొంటున్నాం
పూర్వం మనమంతా మిత్రులం
అందుకే నీకు ముందుగానే హెచ్చరిక నిస్తున్నాను
గాంధీ నెహ్రూ మొదలగు మహాత్ములంతా
ముందే జాగ్రత్తపడ్డారు
మా నల్లబజారు నుంచి బయటపడ్డారు
ఇప్పటికే చాలా సేపటినుంచి చెప్పుతున్నాను
ఇంకా చెప్పడానికి నా కవతల చాల పనులున్నాయి
ఇక వస్తాను
చివరి సారిగా చెప్పుతున్నాను
నీవు మాత్రం రాకు
వెన్నెలా!! నీవు మాత్రం రాకు!!

జనులం బీల్చి పిప్పి జేసెడు దురాచారంబులన్ గాల మ
ట్టని విద్యాబలమేల? విద్యయన మౌఢ్యవ్యాఘ్రికిం పైన భో
జనమా? మోసపు వ్రాతకోతలకు రక్షాబంధమా యెందుకీ
మనుజత్వంబు నొసంగలేని చదువుల్ మైరేయపున్ మైకముల్.

# యువతరం

శ్రీ కల్లూరి బసవేశ్వరరావు

సాధారణంగా 18-30 సంవత్సరాల మధ్య వున్నవారిని యువతరం అంటారు. యుక్తాయుక్త విచక్షణబుద్ధితో పరిస్థితులను అర్థం చేసుకొని, సమస్యలకు పరిష్కారం కనుగొనవలసిన వయస్సు అది. దేశస్వాతంత్ర్యాన్ని సాధించడంలోగాని, అభ్యుదయం కోసం నిర్మాణకార్యక్రమాలు కొనసాగించడంలోగాని యువతరం ప్రశస్తమైన పాత్రను నిర్వహిస్తుంది. ఇటీవల బంగ్లాదేశ్ సాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న "ముక్తివాహిని" యువతరం ప్రాధాన్యాన్ని చాటుతుంది.

భారతదేశ జనసంఖ్యలో సుమారు సగం మంది యువతరానికి చెందినవారే. భారత జాతి అభ్యుదయాన్ని సాధించడంలో వారు నిర్వహించవలసిన పాత్ర అతి ముఖ్యమైనదనడంలో సందేహం లేదు. మనకు కావలసిన నాయకులు, ఇంజనీర్లు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, కర్షకులు, కార్మికులు, జవాన్‌లు, మిలిటరీ కమాండర్లు మొదలైనవారు యువతరం నుంచే రావలసివుంది. కనుక జాతి అభ్యుదయ నిర్మాణంలో యువకులు అగ్రగాములౌతున్నారు.

## దృక్పథశైథిల్యం

ఈనాటి మన యువతరం భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత పుట్టి పెరిగినవారు. అందువల్ల స్వాతంత్ర్యం ఎంతటి త్యాగాలు చేసిన ఫలితంగా వచ్చిందో వారికి ప్రత్యక్షంగా తెలియదు. ఏ మహోన్నతలక్ష్యాలకోసం స్వాతంత్ర్యం సంపాదించబడిందో కూడా వారికి తెలియదు. పైగా గత 25 ఏండ్లనుంచి స్వార్థంతో, స్పర్థలతో, అవినీతితో, కార్పణ్యాలతో కుములుతూవున్న సంఘంలో వారు పుట్టి పెరిగారు. ఈ సాంఘికవాతావరణంలో నైతిక విలువలకు గణ్యతలేదు. అధికారానికీ, డబ్బుకు కిరీటం పెట్టారు. దారిద్ర్యం పెరిగింది. దోపిడి ఎక్కువైంది. అన్యాయం తాండవం చేస్తున్నది. కలుషితమైన ఈ సాంఘిక వాతావరణం మన యువకులలో సరియైన దృక్పథం లేకుండాచేసింది. వారిలో నిరాశ, నిస్పృహలు పెరిగాయి. భవిష్యత్తు పట్ల ఆశ తరిగింది.

నేటి యువతరంలో ఒక వర్గంలో భావచైతన్యం చాల తక్కువగా వుంది. సమాజంలో ఏ పరిణామాలు వస్తున్నవో, ఎందుకు వస్తున్నవో వారు గ్రహించడంలేదు. వారిలో జిజ్ఞాస తక్కువ మట్టంలో వుంది. రెండవ వర్గంలో అనుకరణ ప్రవృత్తి అధికంగా వుంది. ఈ అనుకరణ వేషభాషల్లో కనపడుతున్నది. హిప్పీల జుట్టు, కట్టు వారు స్వీకరిస్తున్నారు. దైన్యంగా, ఇతరులకు దూరంగా వుంటారు వారు. మూడవ వర్గంలో పునరుద్ధరణ వాదం కనపడుతున్నది. వారు పరిస్థితులను గురించి ఆలోచిస్తారు. అయితే గత సంస్కృతిని పునరుద్ధరిస్తే తప్ప దేశానికి మోక్షంలేదని వారి సిద్ధాంతం. వారు గతాన్ని ప్రేమిస్తారు. భవిష్యత్తును చూచి భయపడతారు. సంస్కృతంపట్ల వారికి విపరీతమైన అభిమానం ఇంగ్లీషుపట్ల చెడ్డ ద్వేషం. ప్రాచీన భారతీయసంస్కృతిపై వారికి అనురాగం మెండు. పాశ్చాత్యనాగరికతపట్ల వారికి ఏవగింపు ఎక్కువ. ఇక నాలుగవ వర్గంవారు తీవ్రవాదులు. వారు సంఘంలో విప్లవం రావాలంటారు. వారిలో ఉగ్రవాదులు కూడా వున్నారు. సమూలవిధ్వంసన వారి ఉద్యమం. తుపాకీ గొట్టంలోనుంచి విప్లవం వస్తుందని వారి సిద్ధాంతం.

మొత్తంమీద మన యువకులలో దృక్పథ శైథిల్యం ఎక్కువ. కొత్త ఆలోచనలు తక్కువగా వున్నాయి. వారిలో ఎంతమంది ఆలోచనలు రేకెత్తించే పుస్తకాలు చదువుతున్నారు? సినిమా, సెక్స్, క్రైమ్‌లకు సంబంధించిన పుస్తకాలు వారిని ఆకర్షిస్తున్నాయి. కాలక్షేపానికి పనికివచ్చే చవకబారు నవలలు చదువుతున్నారు. ఉత్తమగ్రంథపఠనంలో వారికి ఆసక్తి పెరగడంలేదు. ఈ దుఃస్థితి నుంచి బయటపడనిదే యువకులు దేశాభ్యుదయానికి తోడ్పడలేరు. అభ్యుదయమంటే ఏమిటో తెలుసుకొని, అందుకవసరమైన ఆధునిక దృక్పథాన్ని వారు అలవర్చుకోవాలి.

## అభ్యుదయం అంటే....

అభ్యుదయమనే శబ్దంలో రెండు భావాలు యిమిడి వున్నాయి. ఒకటి ఆర్థికాభ్యుదయం ప్రజల దారిద్ర్యం తొలగి, వారి భౌతికావసరాలు తీరే పరిణామాలను ఆర్థికాభ్యుదయ మంటారు. రెండవది నైతికాభ్యుదయం. మనుష్యులలో సంఘదృష్టి, నైతిక విలువల పట్ల మమకారం పెరిగి, వారిలో ధార్మికతత్పరత మానవత్వం వికసించడాన్ని నైతికాభ్యుదయం అంటారు. ఆర్థికాభ్యుదయం, నైతికాభ్యుదయం పరస్పరపోషకాలు కావాలి. కుబేరసంపద పెరిగి, మానవత్వం తరిగిపోయే సమాజంలో నిజమైన అభ్యుదయం వుండదు. భౌతిక నైతికవికాసాలమధ్య సమస్థితి అవసరం.

## ఆధునికదృక్పథం ఆవశ్యకత

పైన పేర్కొన్న అభ్యుదయసిద్ధాంతాలంటే - ప్రజలలో ముఖ్యంగా యువకులలో ఆధునికదృక్పథం అభివృద్ధిచెందాలి. ఆధునికదృక్పథంలో నాలుగు అంశాలు వున్నాయి. మొదటిది హేతువాదం హేతువాదానికి మనిషి ముఖ్యం. మనిషి తనలో సహజంగా వున్న హేతుశక్తిద్వారా అభ్యుదయాన్ని సాధించగలడనే నమ్మకం హేతువాదానికి మూల ప్రాతిపదిక. మనిషి భౌతికజగత్తును, సాంఘిక ప్రపంచాన్ని అవగాహన చేసుకొనిన తన భవిష్యత్తును, తానే నిర్ణయించుకోగలడనే సిద్ధాంతమే హేతువాదం. హేతువాదం శాస్త్రీయదృక్పథాన్ని పెంపొందిస్తుంది. పరిశీలన ప్రశ్న, పరిశోధన, ప్రయోగం, ఉపపత్తి - ఇవి నేటి శాస్త్రీయ విచారణ పద్ధతిలో ప్రధానాంశాలు

నూతన విజ్ఞానం, వికాసం ఆధునిక దృక్పథంలోని రెండవఅంశం శాస్త్రీయవిచారణపద్ధతిద్వారా మానవుడు బహుముఖమైన విజ్ఞానాన్ని సముపార్జిస్తున్నాడు. శాస్త్రీయ విజ్ఞానం పెరిగినకొద్దీ మానవుల సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి చెందుతూ వుంటాయి. ఆవిరి శక్తి, విద్యుచ్ఛక్తి, అణుశక్తి, మానవుల స్వాధీనములైనాయి. మనుష్యులు ఉపయోగించగల బాహ్యశక్తులు వారి ఆధునికతకు గీటు రాయి.

అభివృద్ధి చెందుతూవున్న నూతన శాస్త్రీయ విజ్ఞానాన్ని సాంకేతికనైపుణ్యాలను అమలు పరచడం వల్ల సంఘాన్ని, రాజకీయ ఆర్థిక వ్యవస్థలనూ మార్చుకోవచ్చునన్న నమ్మకం ఆధునికదృక్పథంలోని మూడవ అంశం. సంఘం భూస్వామ్యదశనుంచి పారిశ్రామికదశకు వేగంగా పరివర్తనం చెందాలన్నా, ప్రజల జీవితప్రమాణాలు పెరగాలన్నా, సైన్సు, టెక్నాలజీలే శరణ్యం.

మానవతాతత్వం ఆధునికదృక్పథంలోని నాలుగవ అంశం. "ఆత్మవత్ సర్వభూతాని"అనే సూత్రంమానవతకు మణిదీపం. "సర్వ విషయాలకు మానవ వికాసమే కొలతబద్ద" అనే సూక్తి మానవతకు పునాది. సర్వజన హితం, సర్వజన సుఖం, మానవతా తత్వానికి మూలం. త్యాగం కరుణ, మైత్రి, సహనం, నైతిక ప్రవర్తన మానవత్వాన్ని పెంచే ప్రవృత్తులు.

హేతువాదం, శాస్త్రీయ జ్ఞానం, సైన్సు, టెక్నాలజీల ద్వారా సాంఘిక-ఆర్థిక వ్యవస్థలలో మార్పులను సాధించడం, మానవతా తత్త్వం- ఇవి ఆధునిక దృక్పథంలోని ప్రధాన విషయాలు. ఆధునిక దృక్పథాన్ని పెంచుకొన్న వ్యక్తులు కొత్త భావాలను, మార్పులను ఆహ్వానిస్తారు. పునరుద్ధరణకుగాక, పునరుజ్జీవనానికి ప్రాధాన్యం యిస్తారు. గతంలోకిగాక భవిష్యత్తులోకి చూస్తారు. అధికారానికీ, భోగనికిగాక, ధర్మానికి మానవసేవకు మకుటం పెడతారు.

## జాతి లక్ష్యాలు

ఆధునికదృక్పథాన్ని అలవరచుకోవడంతోపాటు, యువకులు జాతిలక్ష్యాలు ఏమిటో తెలుసుకోవాలి. లక్ష్యాలు తెలిస్తేగాని యువకులకు ప్రగతిపథానికి గమ్యం అర్థంకాదు. ఈనాడు భారతదేశంలో అధిక సంఖ్యాకులు డెమోక్రసీ, సోషలిజం, సెక్యులరిజం మన జాతిలక్ష్యాలని ఉద్ఘాటిస్తున్నారు. కనుక వీటిని గురించి యువకులు అధ్యయనం చేయాలి. కేవలం నినాదాలతో తృప్తిచెందకూడదు. భారతరాజ్యాంగాన్ని కూడ యువకులందరూ అధ్యయనం చేయడం అవసరం. రాజ్యాంగం ప్రవేశికలో జాతిలక్ష్యాలు స్పష్టంగా పేర్కొనబడినాయి. నాలుగవ అధ్యాయంలోని 38,39 వ ప్రకరణాలు మన జాతిలక్ష్యాలకు దర్పణాలుగా వున్నాయి.

## సమస్యల అవగాహన

యువతరంలో ఆధునికదృక్పథం పెరిగి, జాతి లక్ష్యాల అవగాహన వున్నంత మాత్రాన చాలదు.వారు జాతి అభ్యుదయానికి అవరోధాలుగా వున్న సమస్య లను గుర్తించాలి. ఆ సమస్యలకు పరిష్కారమార్గాలను అన్వేషించాలి. వారు విధ్వంసపూరితమైన ఉద్రేకానికి లోనై సమ్మెలు చేస్తే అభివృద్ధిరాదు. అవినీతి వుందని ఆక్రోశిస్తే ప్రయోజనంలేదు. దాన్ని నిరోధించే యత్నాలు చెయ్యాలి. ఉద్యోగాలు లేవని డిగ్రీలు చించివేస్తే సమస్యలు పరిష్కారమౌతాయా?

ఈనాడు భారత దేశాన్నిపట్టి పీడిస్తున్న సమస్యలు అతిజటిలంగా వున్నాయి. తరాలమధ్య అంతరం పెరిగింది. యువతరానికీ, పెద్దతరానికీ మధ్య సాన్నిహిత్యం తరిగి సంఘర్షణ పెరిగింది.ప్రజల్లోదారిద్ర్యం, నిరుద్యోగం అవినీతి విహారం చేస్తున్నాయి. ఉత్పత్తి అయిన సంపద న్యాయంగా పంపిణీకావడంలేదు. ఆర్థిక వ్యత్యాసాలు ఎక్కువగా వున్నాయి.రాజకీయరంగంలో నైతిక ప్రమాణాలు నీచస్థాయిలో వున్నాయి.అధికారం కోసం తాపత్రయం పదవులకోసం వేటసహజమైంది. రాజకీయాలు సిద్ధాంతబద్ధంగా సేవా దృష్టితో నడవడంలేదు. ఇంకా భారతీయ సంఘం మధ్యయుగపు ఫ్యూడల్ సంప్రదాయాలను పాటిస్తూ వుంది. కుల తత్వంపెరుగుతూ వుంది. మనిషికి అతని శక్తినిబట్టి. గుణాన్ని బట్టి విలువ యివ్వడంలేదు. నైతిక విలువలు పతనమౌతున్నవి. ఈ సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించగల విద్యావిధానం అమలుగాలేదు. ప్రస్తుత విద్యావిధానం అటు జ్ఞాన సముపార్జనకు, ఇటు ఉపాధికీ సమగ్రంగా తోడ్పడడంలేదు. ఈసమస్యలను, సవాళ్ళను యెదుర్కొని అభ్యుదయాన్ని సాధించగల శక్తి యుక్తులను ధైర్యాన్నీ, ఆశయాలను, ఆదర్శాలను, త్యాగశీలాన్నీ, నైతికప్రవర్తనను యువతరం పెంపొందించుకోవాలి. అందుకు అన్నిరంగాల్లో-ముఖ్యంగా-విద్యారంగంలో- విరివిగా కృషి జరగాలి. మన విద్యావిధానం యువతరంలో ఆధునికదృక్పథాన్ని, జ్ఞానాన్ని, సాంకేతిక నైపుణ్యాన్నీ, ఉత్తమశీలాన్ని పెంపొందించి, దేశాభ్యుదయానికి ప్రధానసాధనంగా రూపొందాలి.

('ఆంధ్రజ్యోతి' సౌజన్యంతో)

---

## గడ్డి మొక్క

కె. శివరామిరెడ్డి
ఇంటర్ (సీనియర్)

గాంధీ పార్కులో గడ్డి మొక్క మొలిచింది
గాలిని కౌగలించుకొని గాఢంగా ఆనందంలో మునిగింది
జీవమిచ్చిన దేవునికి వంగి వంగి నమస్కరించింది
పరవశత్వంలో మేను మరచి సన్నగా పాడింది
నేలను పిండి రక్తాన్ని పీల్చి ఎర్రపడిన గులాబి పూవు
ప్రతి రోజు తోటమాలి యిచ్చే బ్రాందీ త్రాగి
మత్తెక్కి గడ్డి మొక్క మీద తూలింది
ముల్లుగ్రుచ్చుకొని గడ్డిమొక్క చచ్చిపోయింది
పాపం గాంధీపార్కులో గడ్డిమొక్క చచ్చి పోయింది
గాలి బాపూని ఏడ్చింది.

# మార్గం

టి. మార్టిన్ డిపోరస్
ఇంటర్ (సీనియర్)

అది నిండు సభ।

శుద్ధోధనుడు సింహాసనముపై ఆసీనుడై యున్నాడు. మంత్రులు, పండితులు, తదితర ప్రముఖులు యథాసీనులై యున్నారు

అకస్మాత్తుగా శుద్ధోధనుడు పండితులనడిగాడు.

'మరణం తరువాత ఏం జరుగుతుంది ?'

అతని మనసులో క్రితం రాత్రి మాయాదేవితో జరిపిన సంభాషణ మెదులుతున్నది.

ఆ రాత్రి శుద్ధోధనునికి హఠాత్తుగా మెలకువ వచ్చి చూసే సరికి మాయాదేవి ఏడుస్తూ ఉన్నది. ఆమె ఒక కలగన్నది అందులో తామురువురు నున్నని కొండెక్కుతున్నారు. సగాని కెక్కేసరికి మాయదేవికి కాలు జారింది. ఆమె అలాగే జారుతూ క్రిందనున్న పెద్ద లోయలో పడబోతున్నది శుద్ధోధనుడు 'మాయా' అని పెద్దగా అరుస్తున్నాడు. ఆమెకు ఎక్కడా పట్టుదొరకటంలేదు. అలాగే జారుతూ అగాధంలోకి పోతూ ఉన్నది. అంతలో ఆమెకు మెలకువ వచ్చి భయంతో ఏడుస్తున్నది.

తామిద్దరమూ విడిపోతామేమో అనే భయం వెలిబుచ్చింది మాయాదేవి. శుద్ధోధనుడు నవ్వాడు. తామెన్నటికీ విడిపోమని ధైర్యం చెప్పాడు. మనల్ని విడదీసే ధైర్యం ఎవరికీ లేదన్నాడు.

'మనలో ఎవరైనా మరణిస్తేనో ?' భయంగా అన్నది మాయాదేవి.

కలవర పడ్డాడు శుద్ధోధనుడు. తామిప్పుడే చనిపోబోమని మాయాదేవిని ఊరడించాడే గాని అతని మనసు మనసులో లేదు. చచ్చిపోయాకేం జరుగుతుందనే ప్రశ్న అతనిని పీడించ సాగింది. అదే సభలో వెల్లడించాడు

రామశర్మ లేచాడు 'పునర్జన్మంది మహారాజా। ఈ జన్మలో పుణ్యం చేస్తే వచ్చే జన్మలో సుఖపడవచ్చు.

'పుణ్యమునెలా సంపాదించటం।' మరలఅడిగాడు శుద్ధోధనుడు.

'యజ్ఞములు చేయుట బ్రాహ్మణుల నాదరించుట పుణ్య కార్యములని తెలిసిన వారు చెబుతారు' తెలివిగా అన్నాడు రామశర్మ. అతడు బ్రాహ్మణుడు। 'అబద్ధం' అందరూ అటువైపు చూశారు. 'చార్వాకుడు।' 'చార్వాకుడు !' సభలో కలకలం రేగింది.

'పునర్జన్మలేదు మహారాజా। మాంసాన్ని, నెయ్యిని నిప్పులో పోస్తే పుణ్యం లభించటం కల్ల' గంభీరంగా అన్నాడతడు.

అతను చెప్పిన దానిలో నిజమున్నదని తెలిసినను శుద్ధోధనున కవి అప్రియములైనవి. పునర్జన్మ లేదని అనుకోవటానికి అతని మనసు అంగికరించ లేదు. ఆ చార్వాకుడిని సభనుండి బహిష్కరించాడు.

'గౌతమీ !' ప్రేమగా పిలిచాడు శుద్ధోధనుడు.

పొంగిపోయింది గౌతమి. పెళ్ళయిన తరువాత శుద్ధోధనుడలా పిలవటం ఇదే మొదటిసారి మాయాదేవి మరణించిన పిమ్మట గౌతమి శుద్ధోధనునకు వివాహం చేయబడింది కానీ శుద్ధోధనుడు మాయాదేవిని మరచి పోలేకపోతున్నాడు. గౌతమిని భార్యగా చూడలేక పోతున్నాడు

ఇన్నాళ్ళకు అతని ప్రేమతోకూడిన పిలుపు విని గౌతమి పొంగిపోయింది. ఇద్దరూ ఉద్యానవనంలోకి నడిచారు. ఉద్యానవనంలోని సరస్సు ఒడ్డున కూర్చున్నారు.

గౌతమి ఆనందంలో తేలి పోతున్నది।

'ఎంత అందంగా ఉన్నాయో।' అన్నది అర మోడ్పుకన్నులతో.

'ఏమిటి ?' శుద్ధోధనుడడిగాడు.

'ఆ గువ్వల జంట.'

అటు చూశాడు శుద్ధోధనుడు. అతని దృష్టి ఆ గువ్వల జంట మీదపడలేదు. వాటికి కొంచెం దూరంలో ఒంటరిగా ఆహారం వెతుక్కుంటున్న గువ్వపై పడింది. దానిజత గువ్వను ఒక బోయవాడు

కొట్టాడు. అప్పుడు శుద్ధోధనుడు, మాయాదేవి అక్కడే ఉన్నారు. దానిని కొట్టినందుకు శుద్ధోధను డతనిని శిక్షించారు కూడా. ఆ గువ్వ అప్పటినుండీ ఒంటరిగానే ఉంటున్నది. 'కానీ తనో....?' అతని మీద అతనికే అసహ్యమేసింది. 'ప్రభూ' అని పిలుస్తున్న గౌతమి పిలుపు వినిపించుకోకుండానే తల వంచుకొని గబగబ వెళ్ళిపోయాడు.

చెంపలమీద కన్నీరు కారుతుండగా స్థాణువులా ఉండిపోయింది గౌతమి. 'అక్కా ! నువ్వదృష్టవంతురాలివి.' ఆమె పెదవులు గొణిగినవి.

రెండు చిన్న కళ్ళు తన చెంపలమీద కారే కన్నీటిని చిత్రంగా చూస్తున్నాయని ఆమెకు తెలీదు.

అవి సిద్ధార్థునివి !

* * * *

సిద్ధార్థుడు ఆనందంగా ఉన్నాడు. ఉద్యానవనంలోని సరస్సు వద్ద తను రక్షించిన హంసను ఒడిలోనుంచుకొని ప్రేమగా నిమురుతున్నాడు. ఆ హంసను దేవదత్తుడు కొట్టాడు. సిద్ధార్థుడు దానిని రక్షించాడు. ఇద్దరూ ఆ హంస తనదంటే తనదని న్యాయస్థానానికి వెళ్ళారు పండితులు ఆ హంసను సిద్ధార్థుడే రక్షించాడు కావున అది అతనికే చెందుతుందని తీర్పు తీర్చారు.

'ఎంత న్యాయమూర్తులో !' పైకే అన్నాడు సిద్ధార్థుడు.

'కాదు. అన్యాయమూర్తులు'

వెనక్కి తిరిగి చూశాడు సిద్ధార్థుడు. దేవదత్తుడు క్రోధంగా నిలబడి యున్నాడు,

'నువ్వు ఈ హంసను అన్యాయంగా పొందావు' మరలా అన్నాడు దేవదత్తుడు.

'కాదు న్యాయమే. నేను రక్షించాను. ప్రాణం పోశాను. కావున అది నాకు చెందడం న్యాయమే' తనను తాను సమర్థించుకున్నాడు సిద్ధార్థుడు.

'అది ఋషుల ధర్మం ప్రకారం న్యాయం. రాజనీతి ప్రకారం, వేట ధర్మం ప్రకారం ఒకరు వేటాడినదానిని మరొకరు స్వీకరింపరాదు. కాబట్టి నువ్వు చేసింది అన్యాయం' ఆవేశముగా అన్నాడు.

'మరి పండితులిలా చెప్పారేం ?' అమాయకంగా అడిగాడు సిద్ధార్థుడు.

'నువ్వు రాజపుత్రుడివి కాబట్టి'

'అయితే ఈ హంసను నువ్వే తీసుకుపో' ఇవ్వబోయాడు.

'అక్ఖర్లేదు. యథార్థం తెలిపి పోవటానికే వచ్చాను' నిర్లక్ష్యముగా నడిచివెళ్ళాడు.

అటే చూస్తూ కూర్చుండిపోయాడు సిద్ధార్థుడు. ఆతనికి తెలియని భావమేదో అతనిలో కలిగింది.

'యువరాజా ! ఏడుస్తున్నారేమిటి ?' అప్పుడే వచ్చిన చెన్నుడడిగాడు.

చెన్నుడు సిద్ధార్థుని రథసారథియేకాక అతని సహచరుడుకూడా.

'ఏడుపంటే ఏమిటి ?' అమాయకంగా అడిగాడు. సిద్ధార్థుడు.

'అలా కళ్ళంబటే నీరు కారటాన్ని ఏడుపంటారు' సమాధానమిచ్చాడు చెన్నుడు.

అప్పుడు చూసుకున్నాడు సిద్ధార్థుడు తన కళ్ళమ్మట నీరు కారటాన్ని. అంతవరకూ చూసుకోలేదు. 'అయితే తన తల్లి గౌతమి అప్పుడు ఏడుస్తున్నదన్నమాట !'

'కళ్ళమ్మటినుండి నీళ్ళెందుకు కారతాయి ?' సందేహంగా అడిగాడు.

'దుఃఖంవలన.' సిద్ధార్థుని అమాయకత్వానికి అతనికి జాలేసింది. అతనొక సలహా ఇచ్చాడు.

'యువరాజులు ! కాబోయేరాజు ! లోకం తెలిసికోవటం మంచిది'

'నేనెప్పుడు రాజవుతాను' మరల ప్రశ్నించాడు.

'మీ నాన్నగారు మరణించిన పిమ్మట మీరే రాజవుతారు'

మరణమంటే ఏమిటనే ప్రశ్న అతనిలో కలిగింది. కానీ చెన్నుని అడగటానికి అతనికి చిన్నతనమేసింది. బయటకు వెళ్ళుటకు రథం సిద్ధం చేయమని చెన్నునాజ్ఞాపించాడు.

సిద్ధార్థుడు రథంలో వెళ్తున్నాడు.

ఎదురుగా ఒక మరణించిన వానిని మంచముమీద పడుకొనబెట్టి శ్మశానానికి తీసుకవెళ్తున్నారు. అతని బంధువులంతా ఏడుస్తున్నారు.

'అదేమిటి? అడిగాడు సిద్ధార్థుడు రథంతోలుతున్న చెన్నుని.

'ఎవరో మరణించారు' మామూలుగా జవాబిచ్చాడు చెన్నుడు.

'ఆ ఏడుస్తున్న వాళ్ళెవరు ?' అడిగాడు.

అతని బంధువులు.

'ఓహో ! చచ్చిపోతే వాళ్ళ బంధువులకు దుఃఖం కలుగుతుంది కాబోలు' అనుకొన్నాడు ఆ తరువాత అతనికి చాలా దుఃఖకరమైన సంఘటనలు తటస్థించాయి. చాలా ఇండ్లనుండి అతడు ఏడ్పులు విన్నాడు. అతని మనసు వికలమైంది.

'చెన్నా! రథం త్రిప్పు' ఆజ్ఞాపించాడు.

రథం వేగంగా పోతున్నది. అతని మనసు వేగంగా ఆలోచిస్తున్నది.

'లోకమంతా దుఃఖమయం' అనుకున్నాడతడు. రెండు కన్నీటిబిందువులు అతని కళ్ళనుండి రాలాయి.

'నాకెందుకు దుఃఖం ?' ప్రశ్నించుకున్నాడతడు.

* * *

పెద్దజాతర జరుగుతున్నది.

నగరంలో అంటురోగాలు ప్రబలి ప్రజలు గుట్టలు గుట్టలుగా మరణిస్తున్నారు. 'అమ్మవారికి కోపం వచ్చింది. జాతర చెయ్యండి' అని సలహా ఇచ్చాడు రామశర్మ.

అంతా కోలాహలంగానున్నది. రంగుచల్లిన బలి పశువులు తేలబడ్డాయి ఉన్నట్లుండి గణాచారికి వళ్ళు పెరిగింది. ఊగిపోతున్నాడు. దగ్గరుండి జాతర చేయిస్తున్న రామశర్మ 'ఏంకావాలితల్లీ'అని అడిగాడు. 'నాకు కోపంవచ్చిందిరా' అరిచాడు గణాచారి ఊగిపోతూనే. 'ఎవరుతల్లీ నీకు కోపం తెప్పించింది ?' వినయంగా అడిగాడు రామశర్మ 'నాస్తికులురా, నన్ను తిరస్కరిస్తున్నారు. వారిని హతమార్చితేగాని నేను శాంతించను పడిపోయాడు గణాచారి.

దగ్గరకు చేరాడు రామశర్మ.

జనం చుట్టూ చేరారు.

'పొండి- ఆ చార్వాకులను హతమార్చండి. దేవిని శాంతింపజేయండి' ప్రజల నాజ్ఞాపించాడు రామశర్మ.

పిచ్చి జనం కదిలింది. ఈటె, కత్తి, కర్రలతో బయలుదేరారు.

ఆ ప్రదేశం నిర్జనమైపోయింది.

చిన్నగా కళ్ళు తెరిచాడు గణాచారి, రామశర్మ అతని కళ్ళలోకే చూస్తున్నాడు.

ఆ యిద్దరి చూపులలో ఇతరులకు తెలియని అర్థాలేవో ఉన్నాయి.

ఇద్దరూ ఒక్కసారి పెద్దగా నవ్వారు,

ఆ నవ్వులోని విషానికి గాలి వణకి దూరంగా పారిపోయింది.

* * *

అది ఉద్యానవనం !

రామశర్మ నడుస్తున్నాడు. అతని ప్రక్క శుద్ధోదనుడు, వెనుక సిద్ధార్థుడు, చెన్నుడు నడుస్తున్నారు.

రామశర్మ ఒక పూలచెట్టు దగ్గరకుపోయి ఆగాడు.

అతని ఉద్దేశ్యం గ్రహించాడు శుద్ధోధనుడు.

'తమకెందుకా శ్రమ ? చెన్నుని చేత కోయించి పంపుతాను.' వినయంగా అన్నాడు. అందుకంగీకరించ లేదు రామశర్మ 'ఈ పూలు దేవుని పూజకు. అపవిత్రం కారాదు' పూలు కొయ్యటానికి అడుగుముందుకు వేశాడు.

అకస్మాత్తుగా చెన్నుడతని నడుము పట్టుకొని వెనుకకు లాగాడు.

ఆ పూలచెట్టునుండి ఒక సర్పం సర్రున క్రిందకు జారి ప్రక్కనే ఉన్న చెట్లలోకి అదృశ్యమైపోయింది.

రామశర్మ కళ్ళల్లో నిప్పులు కురిసినవి చెన్నుడు తనను పాము బారినుండి కాపాడాడు. కానీ అత డపవిత్రుడు. అతనిచే తాకపడిన తన దేహము అపవిత్రమైనది, అతనికి శిక్ష పడవలసినదే.

అతని ఆలోచనను పసికట్టాడు శుద్ధోధనుడు. అతని ఆజ్ఞమేరకు ఒక భటుడు వచ్చాడు. పది కొరడా దెబ్బలు కొట్టమని ఆజ్ఞాపించా డతనిని శుద్ధోధనుడు.

పిచ్చిగా నవ్వుకున్నాడు పిచ్చి చెన్నుడు !

బాధతో మెలికలు తిరిగింది సిద్ధార్థుని మనసు !

* * *

అది అర్ధరాత్రి ! సిద్ధార్థునకు నిద్రపట్టడంలేదు.

'మానవునికి దుఃఖంనుండి విముక్తిలేదా?' ఆక్రోశించిందతని హృదయం.

'ఈ లోకాన్ని దుఃఖంనుండి విముక్తి చేయాలి' దృఢంగా అనుకున్నాడతడు.

'మానవులను దుఃఖం నుండి విముక్తి చేయటానికి మార్గం ఏది?' అతనిలో అతనే ప్రశ్నించుకొన్నాడు.

అతని మనసంతా అల్లకల్లోలంగా ఉన్నది. అస్పష్టభావాలేవో అతనిలో కదలాడుతూ అతన్ని నిలువనీయటంలేదు.

మెల్లగా లేచాడు ప్రక్కగదిలోఅత్తమామలున్నారు.

తమ కూతురుని చూచిపోవటానికి వారు వచ్చారు.

శుద్ధోధనుడు జన్మించగానే అతని తల్లి మరణించింది.

సిద్ధార్థునకు జన్మనిచ్చి మాయాదేవి మరణించింది.

అలాగే తమకూతురు కూడా మరణిస్తుందేమోనని వారిభయం.

సిద్ధార్థుని అత్త, యశోధ ప్రసవించే వరకూ ఏడుస్తూనే యున్నది. ఇక మామగారు చాటుగా కంట తడిపెట్టుకోవడం సిద్ధార్థుడు గమనిస్తూనే ఉన్నాడు. వారి దుఃఖాన్ని చూసిన సిద్ధార్థుని మనసు ఇంకా వికలమైపోయింది.

వారిని దాటుకొంటూ తనకొడుకును చూడడానికి వెళ్ళాడు.

కుమారుని ముద్దాడాలన్న కోరిక నతికష్టంమీద నిగ్రహించుకుని బయటకు వచ్చాడు.

తానిప్పుడు ఒక మహాకార్యం మీద బంధువులను విడిచి వెళ్ళుతున్నాడు! అతని కనులనిండా నీరు నిండింది. ఒక్కసారి ఆకాశంవంక చూశాడు. ఆకాశంలో చుక్కలు గజిబిజిగా అల్లుకొని ఉన్నాయి. అతని మనసుకూడా గజిబిజ భావాలతో నిండిఉన్నది. అతడా చీకట్లో కలిసిపోయాడు

* * *

సిద్ధార్థుడు దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు. రావిచెట్టు కొమ్మల్లోనుండి ఎండపొడపడుతున్నది. ప్రక్కనేవున్న సెలయేరు మీదుగా చల్లని గాలి వీస్తున్నది. ఒకపెద్ద గాలి విసిరింది. లేత రావి యాకులు అందంగా కదలాడాయి. క్రిందరాలియున్న ఎండు రావి యాకొకటి "గర్" మని శబ్దం చేస్తూ వచ్చి ఆగిపోయింది. అతని కాషాయవస్త్రం రెపరెపలాడింది. ఒక కాకి 'కావు కావు' మని దప్పికై కాబోలు లేచిపోయింది.

అతని కవేమీ పట్టటంలేదు. అతని దృష్టి ఆ సెలయేరు ప్రక్కనే పచ్చిక బయలులో మేస్తున్న ఆవుల మీద వుంది. కాని అతని మన సింకేవో ఆలోచిస్తున్నది.

తన మనసులోని గజిబిజిభావాలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడతను.

'నీవుకూడా తాగుతావా?' అటు చూశాడు సిద్ధార్థుడు. ఆవులమేపరి అప్పుడే తాబేటి బుర్రలోని నీటిని తాగి చంకకు తగిలించుకున్నాడు.

'ఆఁ తాగుతాను' అతని దగ్గర నీళ్ళు చూసే సరి అతనికి ఎక్కడలేని దాహం వేసింది. ఆ మేపరి ఆ తాబేటి బుర్రలోనికి ఒకసారిచూసి అందులో కొద్దిగా నీరుండుటవలన 'కాసేపాగు ముంచుకొస్తాను' అని సెలయేరువైపు దారి తీశాడు.

మరల ఆలోచనలో మునిగిపోయాడు సిద్ధార్థుడు.

'ఇవిగో నీళ్ళు' అన్నమాటతో మళ్ళీ ఈ లోకంలోకి వచ్చాడు.

సగము పగిలిన తాబేటిబుర్ర చిప్పతో నీరు వలికిపోకుండా జాగ్రత్తగా అందించాడా ఆవుల మేపరి. అతని బట్టలు తడిసి ఉన్నాయి.

ఏమి జరిగిందని సిద్ధార్థు డడిగేలోపలే ఆ కాపరి వివరించాడు.

'ఒడ్డునున్న నీళ్ల బాగాలేవని లోపలి నీళ్ళు ముంచాలని దానిలోకి దిగబోయాను. కాలుజారి ఒడ్డు మీద పడటంతో అది పగిలింది.'

'పాపం: నా మూలంగా నీ వస్తువును పోగొట్టుకున్నావు' సానుభూతి చూపాడు సిద్ధార్థుడు. 'నీకు దుఃఖంగా లేదా! నీ వస్తువు పగిలిపోయినందుకు?. చిప్ప నందిస్తూ అడిగాడు.

'దుఃఖమెందుకు? దుఃఖాన్ని జయించకలిగిననాడే జీవితానికి నిజమైన విలువ.' నిశ్చలంగా అన్నాడా మేపరి.

అతని ముఖంవంక తేరిపార జూశాడు సిద్ధార్థుడు. ఇతరులలో లేని గొప్పతనమేదో ఆమేపరియందు కన్పించింది. సిద్ధార్థుడు తనను తాను తెలుపుకొని తన అన్వేషణ గురించి అతనికి తెల్పాడు.

'దుఃఖమునకు కారణము కోరికలు! చెపుతున్నాడతడు.

సిద్ధార్థుని అస్పష్టభావాలకు రూపు రేఖలు ఏర్పడుతున్నవి. శ్రద్ధగా శిష్యునిలాగా చేతులు కట్టుకుని దగ్గరకు జరిగాడు.

దుఃఖానికి కారణాలు, దానిని నివారించుటకు మార్గాలు, అష్టాంగ మార్గం మొత్తం బోధించాడతడు.

'ప్రజలందరికీ ఈ బోధనల నందజేయాలి. మామూలుగా బోధిస్తే ప్రజలు ఆకర్షింపబడక పోవచ్చు. నీవు రావిచెట్టుక్రింద ధ్యానమగ్నుడవై

యుండగా నీకు బోధ కలిగింది - అని అనుకోవాలి ప్రజలు' ఆదేశించా డతడు.

'అది అసత్యముకిదా ? అసత్యము మన సూత్రాలకు విరుద్ధము కాదా ?' సందేహించాడు సిద్ధార్థుడు.

'ఇది అసత్యముకాదు. నేను నీకు బోధించాను. అనగా నీకు కలిగింది బోధ. కావున ఇది సత్యమే.' నివారించాడు అతని సందేహాన్ని.

'ప్రజలకు మీరే బోధించండి. మీకు నేను శిష్యుడుగా ఉంటాను ! సవినయంగా అన్నాడు సిద్ధార్థుడు.

'అందుకు వీలుపడదు. నేను అజ్ఞాతంగా ఉంటున్న చార్వాకుడిని ? నిశ్చలంగా అన్నాడతడు.

'అర్థమైంది. సిద్ధార్థునకు. ఆ చార్వాకుడు బయటకువస్తే ప్రజ లతనిని చంపుతారు. సిద్ధార్థునకు అతని మీద గౌరవం ఇనుమడించింది. అతని నోటినుండీ మాటలు వెలువడినై.

'దాహంతో ఉన్న నాకు నీరిచ్చారు. పగిలిన పెంకుతోనైనా ఒలికిపోకుండా నీరిచ్చారు. దుఃఖ నివారణకు మార్గం వెతుకుతున్న నాకు మార్గం చూపింటారు. మీ హృదయం పగిలిపోయినా అందులోని భావాలను జాగ్రత్తగా దాచి నాకందించారు. మీ మేలు మరువలేను.' ఈ మాటలని అతని వద్ద నుండి సెలవు తీసుకొన్నాడు.

ఎండ తీక్షణంగా కాస్తున్నది

'తన కిన్నాళ్ళకు దుఃఖ నివారణా మార్గం కనిపించింది.'

ఈ ఊహ రాగానే అతనిలో నూతన తేజము వెలి విరిసినది.

'ఈ మార్గాన్ని ప్రజలందరికీ అందజేయాలి' దృఢంగా అనుకొన్నాడు.

అతడా ఎండను లెక్కచెయ్యకుండా దృఢ విశ్చయముతో వడివడిగా సాగిపోయాడు మృగదావం వైపు.

* * *

[సూచన :- చార్వాకులనువారు క్రీ పూ 6 వ శతాబ్దము లోని నాస్తికులు. వారు యజ్ఞ యాగాలను, విగ్రహారాధనను తిరస్కరించారు బ్రాహ్మణుల ఆధిక్యతను వారంగీకరింపలేదు. బుద్ధుని బోధలుకూడా వారి భావాలకు దగ్గరగా నున్నవి ఇందులోని సంఘటనలన్నీ యథార్థములు కావు ]

గవ్వకు సాటిరాని పలుగాకుల
మూక లసూయచేత న
న్నెవ్విధి దూరినన్ నను వ
రించిన శారద లేచిపోవునే ?
యివ్వసుధాస్థలిం బొడమ
రే రసలుబ్ధులు ? గంటమూనెదన్
రవ్వలు రాల్చెదన్ గర గరల్
పచరించెద నాంధ్రవాణికిన్.



4. 82

# 'ఇదే నేను నీకిచ్చే ఘోరశాపం!'

పువ్వాడ గోపాలకృష్ణ
బి. ఎస్‌సి. (ద్వితీయ)

నీదీ నాదీ ఒకటే దేశం.
ఇది కాదంటే అవుతావు నాశం !
కన్నది నీలాగే నన్నూ భూమాత,
అన్నది నిన్ను అంతాచేస్తున్నావని రోత !
వేయించుకున్నావు అందరి చేతి ఓట్లు,
ఇప్పుడు వేసుకుంటున్నావు జేబులో నోట్లు !
ధనకాంక్షతో పొరలు కమ్మినవి నీ కళ్ళు,
గుచ్చుకొనక పోవు వాటిలో ముళ్ళు !
అధికారదాహంతో మారింది నీ మనస్సు,
అంధకారంలో తరగింది భారతియశస్సు !
మార్చివేస్తానన్నావు సమాజాన్ని !
స్థాపిస్తానన్నావు సోషలిజాన్ని ! !
లేదు సోషలిజం !
ప్రవేశ పెడతానన్నావు ప్రజాస్వామ్యాన్ని,
కాని, నెలకొల్పావు ధనస్వామ్యాన్ని !
నీ అహంకారాన్ని చూసి,
నా అసహాయ స్థితిని చూసి,
ఆక్రోశించింది భరతమాత !
గుద్దుతున్నావు త్రాగిన రొమ్ములనే ! !
దీనికి ప్రతిఫలం అనుభవించకపోవు !
ఆలోచిస్తావు నీ గురించి మాత్రమే !
ఆలోచించవేం నా గురించి !
నిన్న దేశాన్ని ఉద్ధరిస్తానన్నావు,
కాని, నేడామాట ఎత్తవేం ?
నీవు పట్టు పరుపుల పైన పరుంటావు,
నేనంప శయ్యలపై పరుంటాను !
నీకు మాత్రం చలువరాతి మేడ ;
నాకు లేదు కనీసపు గాలి మేడ !
నీతిండికి మృష్టాన్నములయితే ,
నాకు లేదు కనీసపుగంజినీరు !
నా రక్తాన్ని నీటిగామార్చి
గింజలుపండి స్తే
దోసున్నా వేదానిని ! ?
నా నోటికూడు లాగివేస్తున్నావే ?
అలా ఎందుకని అడి గితే
ఇలా ఎందుకు అణిచివేస్తావు ?
నేనేంచేశానని ?
నా అణువణువుకు వేశావు సంకెళ్ళు !
నీలాగే నాకూ ఉన్నది బ్రతికే హక్కు
అందుకు వదిలించుకో నీలోని టెక్కు !
లేదు నీనోటికి హద్దు !
లేదు నాకు నోరె త్తే హక్కు ! !
ఎందుకిలాగ మార్చి వేస్తున్నావు దేశాన్ని ;
అణచి వేస్తున్నావు వెందుకు సమాజాన్ని ;
పండకపోదు నీపాపం ! !
అను భవించక పోవు పరితాపం ! ! !
ఇదేనేను నీకిచ్చే ఘోరశాపం ! ! !

మొగమున కఱ్ఱగొట్టి మసిబూసి వికారమొనర్చు నీచపుం
దెగులున కమ్మవారనుచు తీయని పేరిడి మేకపోతులం
దగరుల జంపి రక్తమున దాండవకేళి యొనర్చు వెఱ్ఱికిన్
ధగిన చికిత్స చేయగలదా ? నవభారత మెన్న దేనియున్

# మహాకవి జాషువా

యం. మల్లేశ్వరరావు
బి. ఎ. (ప్రథమ)

అది సుమారు 1518 సంవత్సరము. సాహితీ సమరాంగణాలలో స్వర్ణయుగమనిపించిన రత్నాల సీమ విజయనగర సామ్రాజ్యమది. సకల లలిత కళలకూ ఉనికి పట్టయిన ఆంధ్ర భోజుని ఆస్థాన కవితా సభ భువన విజయమది. విద్వాంసులు, మహాకవులు, చతురులు కదనరంగంలో మదమ త్రిప్పని మహాకవులు, రాజకవులు ఉన్న పేరోలగమది. ఆ కాలములో మున్నెన్నడు సంభవముగాని మహాద్భుత సంఘటన జరిగింది. ఒక రాజసింహము ఒక కవిదిగ్గజ చరణాల్ని తాకి నెనరుతో గండపెండేరము తొడగుట. ప్రపంచ కవితా లోకంలో కనివిని యెరుగని మహాద్భుత సంఘటన అది. ప్రజలారాధించు పాలకుడైన ప్రభువెక్కడ ! ప్రభు వాజ్ఞ పాటించు పాలితుడైన సామాన్య కవి యెక్కడ ! ఏదేశ చరిత్రలోను యిలాంటి గౌరవ సత్కారములు ఒక కవికి జరుగలేదు. అంతా అత్యద్భుతం........ కాని ఈ శతాబ్దంలోనే, మన తెలుగునాడులోనే, దానికి మించిన మహాద్భుత సంఘటన జరిగింది. కొన్ని శతాబ్దాల తరువాత అలాంటి గౌరవ సత్కారాలు "నేనున్నాను ప్రజల కవిని" అని తన కవితామాధుర్యాన్ని చూపి పొందాడు ఒక మహాకవి. ఆ మహాకవే నవయుగ కవి చక్రవర్తి శ్రీ గుఱ్ఱము జాషువా.

అలనాడు ఆ సత్కారము ఆంధ్ర కవితా పితామహ అల్లసాని వారికే జరిగింది. ఈ నాడు నవయుగ కవిరత్నానికే దక్కింది. ఔను ! అల్లసాని వారు ప్రబంధ సాగరములో ఆంధ్ర భోజుని ముంచివేస్తే, జాషువా గారు కేవలం సంఘం కోసం కలం పట్టి తన భావపరంపరతో తెలుగుకవితా వాణిని ముగ్గురాల్ని గావించాడు. ఆయమ్మ నెనరుతో "బిడ్డా నీవు నా బిడ్డవురా", అనేట్టు చేశాడు. విచక్షణం, పరిశీలనం, జ్ఞానంలేని పెద్దమనుషులు "నీవేమిటి, కవిత యేమిటి దానిని వదలులేకున్న కవితాతమల్లి మలినమౌతుంది" అన్నారు. అలా అని స్తంభించేపోయారా జాషువగారు. అచంచల దీక్షతో, అంతకు మించిన ఆత్మ విశ్వాసంతో తన కవితావిపంచిని మ్రోగించారు. రసజ్ఞులు మెచ్చారు. కోకొల్లలుగా గౌరవాలు జరిపారు, ఆదరించారు.

* * *

"పులి మేకను చంపటం పరిపాటి," ఇది అరణ్య సిద్ధాంతమేమో ! కాని వో మానవుడు ధనాన్ని కులాన్ని అడ్డంగా పెట్టుకొని తోటి మానవుని బలహీనతను అదనుగా తీసికొని హింసిస్తే, ! అది అన్యాయంకదూ! ఇలాంటి తీరని అన్యాయాన్నే జాషువాగారు ఒకప్పుడు ఎదుర్కొన్నాడు. ఇలా అని అమ్మహాకవిని హింసించారనుకోకండి. హృదయం, ఆత్మాభిమానం ఉన్న కవిని హేళన చేస్తే చాలదుటండీ ! ఈ నవయుగ కవులు వేటినిగూర్చి వ్రాస్తారో మనకు సుపరిచితమేలేండి. ప్రేమలు, పెళ్ళిళ్ళు, వ్యంగ్యాలు, ద్వంద్వార్ధ కథలున్నూ ఎప్పుడూ యివేయేపుస్తకం పట్టినా, అన్నీ ఆడంబరాలు. ఆ ఆడంబరాలక్రింద యేముందో చూడండి. బికారులు, ద్రిమ్మరులు, బిచ్చగాళ్ళు, త్రాగుబోతులు, బహిరంగవ్యభిచారులు, సోమరిపోతులు విచ్చలవిడిగా కంటిలో నలకలై ఎదురౌతుంటే వారలను తీర్చి దిద్దే రచనలు, భవిష్యత్ సామ్రాజ్యానికి తోడ్పడే రచనలు చేతకాని పనేమో వీరలకు. అసలు ! ఏమీ తోచక తమ యిష్టానుసారం ప్రేమ ఘట్టాల్ని, వంటా వార్పుల్ని, వ్యంగ్యాల్ని వల్లించటం వేరు సంఘ శ్రేయస్సుకోసం, దేశం కోసం తన్ను నిరసించి తన్ను ఛీ : పో అన్న ప్రబుద్ధుల పాషాణహృదయ స్పందనంకోసం సాటి మానవుల యిడుమల్ని కవితలో అడుగడుగునా రంగరించి కవిత వ్రాయుటవేరు. నేటి కొందరధునాగరిక కవులు, ప్రథమ వర్గమునకు జెందుచుండ జాషువా గారు ద్వితీయవర్గానికి జెందారు. నాటినుండి నిన్న మొన్నటివరకు మన సాంఘిక వ్యవస్థను విప్లవాత్మకం చేశారు. ప్రజానురంజక మహాకవియై. అమ్మహాకవి సంగ్రహించిన బిరుదముల నర్గళములు. పద్మ

భూషణని, కళా ప్రపూర్ణని, నవయుగ కవి చక్రవర్తని, కవితా విశారదని, కవి కోకిలని యింకా ఎన్నెన్నో. అయినను మహాకవుల ప్రజ్ఞను బిరుదములతోను, పురస్కారములలోను కొలువలేము. సరికదా విలువ కట్టలేము. ఇలాంటి కవి దిగ్గజం అస్తమించింది ముక్కోటి ఆంధ్ర కవితా రసజ్ఞులను విషాదంలో ముంచి.

* * *

ఆ మహాకవి అపరిమిత యశస్సుని వారి పరిమిత సామాన్య జీవితంతో పోలిస్తే వారి కీర్తి మహా సముద్రమైతే, వారి జీవితం యిసుమంత తటాకం లాంటిది. కాని నిరాడంబరమైనది. ఆయన గంభీర జీవితాన్ని మన మొక్కసారి మననం చేసికొంటే అవగాహనమౌతాయి. వారి భావ సంఘర్షణలు పూవు పుట్టగనే పరిమళించునట్లు పసిడి ప్రాయమునుండి ఒకటే కవితా పిపాస. జననీ జనకుల ఆర్థిక దౌర్బల్యం కారణంగా యిడుములనేకములుగా వారిని బాధించాయి. ఇటు చూస్తే డబ్బులేదు. అటు చూస్తే దాన్ని సాధిస్తానికి మార్గం లేదు. వేరొక వైపు చూస్తే శ్వేత జాతి యినపసంకెళ్ళలో బందీయై "నను విడిపించు నా జాతిని ఉద్ధరించు" అనిదీనంగా విలపిస్తోంది దేశ జనయిత్రి, తెల్లజాతి సామ్రాజ్యవాదానికిబలియై. బాల్యం నుండి మన సమాజాన్ని పరిశీలిస్తూవచ్చారు. కవితా శంఖారావముచేస్తూ బ్రాహ్మణేతరులు కవితావాణినిముట్టరాదన్న అప్పకవి దురభిప్రాయము ననుసరిస్తోంది సమాజం. ఒకరు యేమినుడివినా కవిత్వం, మరొకరు దీక్షతో దాన్నే సాధిస్తే కవిత్వంకాదు. కవిత్వం కులాన్ని బట్టి గాక మనిషిని బట్టి వస్తుంది. అసలు సుకవిత్వమంటే ప్రజలభిమానించునది, ప్రజలలో మార్పు తెచ్చేది. కనుకనే ప్రజలలో ఈ మార్పు తెచ్చిన మహాకవులు జాషువా, శ్రీశ్రీలు ఎవ్వరూ పొందలేని అనర్గళ ఆదరణను పొందారు ఆంధ్ర ప్రజాళినుండి.

ఈ మహాకవుల కావ్యాలకు ఇతివృత్తాలేమిటో తెలుసా? సామాన్యప్రజల జీవనాలే? దళిత పీడిత ప్రజావిముక్తే: పగలనక రేయనక పొలాల్లో, కార్ఖానాల్లో, గనుల్లో కర్మాగారాల్లో కాయకష్టం చేసి మితిమీరిన విశ్వాసపాత్రతతో ఒక యజమానిని ఆశించినంతగా చిటికెలో లక్షాధికారిని చేసి తాము బిక్షాధికారులయ్యే అమాయక ప్రజలకు తమ చైతన్య భావాలందిస్తారు. ఇది తరతరాల్నుంచీ నడుస్తున్న సామాన్య మానవుని విషాధగాథని లోకానికి చాటుతారు. కొందరు బండి నడుపుతుంటే మరికొందరు ఆ బండి క్రింద నలిగి చస్తున్నారని, మూల్గుతున్నారని నిట్టూరుస్తున్నారని యెలుగెత్తి అరుస్తారు. ఈ దేశం నడిచింది, నడుస్తున్నదీ, నడువబోయేది శ్రమజీవుల స్వేదం ద్వారానేనని బగ్గు భగ్గున మండే క్రోధాగ్నిని అణచుకొంటూ న్యాయాన్ని సంరక్షించమని ఆక్రందనలు చేస్తారు. వారేమంటారో తెలుసా? న్యాయం, ధర్మం, నీతి, నిజాయితీఎక్కడుందిరా అంటె శ్రమజీవుల స్వేదంలో, విప్లవకారుని రక్తంలో యింకా విప్లవకవి కలంలో అని. ఇలాంటి శ్రమజీవులంటే జాషువాగారికి పంచప్రాణాలు.

* * *

వినుకొండలో 1895 సంవత్సరము వీరయ్య, లింగమయను పుణ్య దంపతులకు ఈ మహాకవి జన్మించాడు, ఎడారిలాంటి తెలుగు కవితా వీధిలో ఒమాసిస్సులా.

ఒక ప్రక్క దరిద్ర దేవత ప్రళయతాండవమాడుతున్నా దానిని లెక్కచేయక కష్టించి చదివి ఉభయ భాషా ప్రవీణుడయ్యాడు. గుంటూరు ట్రైనింగు పాఠశాలలోను జిల్లాబోర్డు ఉన్నత పాఠశాలలోను విజ్ఞాన బిక్ష పెట్టాడు ఉపాధ్యాయుడై తదనంతరము పిమ్మట యుద్ధ ప్రచారోపన్యాసకుడై ఆకాశవాణిలో కార్యనిర్వాహకుడై శాసనమండలి సభ్యుడై ఆయా పనుల్లో తనకు తానే సాటి అనిపించారు. ఇన్ని చేసినను మహాకవి కవితాకృషి మానని అత్యంతరసజ్ఞుడు. బహుశా యిదేనేమో జాషువాగారి జీవిత రహస్యము. రష్యాలో, ప్రజల కష్టాల్ని బహిరంగపరచి, జారు ప్రభుత్వాన్ని కూకటివ్రేళ్ళతో పెళ్ళగించి బానిసతనం నుంచి కొన్ని లక్షలమంది కూలీలను విముక్తులను గావించిన మాక్సిమ్ గోర్కీలా, తను కూడ తన యావత్ గ్రంథాలను ఆ ప్రజల చైతన్య భావాలకే వినియోగించారు. అట్లని వారు విప్లవ కవులు కారు. గబ్బిలము, ఫిరదౌసి, క్రీస్తుచరిత్ర, కాందిశీకుడు, కొత్తలోకము, నాకథ యిత్యాదులు పఠించిన మన కర్థమవుతుంది వారు విప్లవ కవులు కారని విప్లవ భావాలనే ప్రశాంతంగా ఆ మార్గంలోనే నడి

పిస్తారని హృదయం కరగిపోయేలా జీవకారుణ్యంతో, నేతాజీ, బాపూజీ, స్వప్నకథ, ముంతాజ్ మహల్ యివి చూస్తే ఇదొక ఫక్కీ. వీటితోవారు ప్రత్యక్షంగా సంఘంలోని కుళ్ళును చూపించకపోయినా పరోక్షంగా 'యివిగో యివే నేడు సంఘంలో చెలరేగుతున్న దుష్టశక్తులు' అని వేలెత్తి చూపించారు, అక్కడక్కడ రమ్యంగా యింపుగా.

మరో ఆశ్చర్యకరమైన విశేషమేమంటే తెలుగు కవిత యింటావంటాలేని "ఖండకావ్యము" లను నూతన మార్గాన్ని తొక్కారు, మహా గ్రంథాలతో, ప్రేమాయణాలతో విసిగి వేసారిన తెల్గు పాఠకుల కోసం. ఐదు ఖండాల అంచులవరకూ ఎగబ్రాకిన కరుణా తేజోమూర్తి క్రీస్తుచరిత్రనీనామాన్నిభక్తిపారవశ్యంతో భక్తుల గుండెలు నీరయేట్టు తెనిగించి విశేషాదరణపొంది ప్రభుత్వంచే కేంద్రప్రభుత్వ పురస్కారమందుకున్నారు. మహా కవులకే అలవిగాని ఆత్మకథను పద్యరూపంలో వినూత్నపు పోకడలతో ప్రచురించారు. ఏ చిన్న వస్తువును గ్రహించినను దానిని భావ బంధురముగ కరుణారస సాంద్రముగ నొనర్చి ప్రజల హృదయాల్ని ఆర్ద్రి మొనర్పగల కవి తనే నని గ్రహించేటట్టు చేశారు.

* * *

జాషువా కవితా లక్షణాలు

అస్పృశ్యతా నివారణ :

తర తరాల్నుంచి మూఢ సంప్రదాయాలకు మన సంఘం పట్టుకొమ్మని మన కెల్లరకు విదితమే. అవి చాల విచక్షణా రహితంగా, మూర్ఖంగా ఉంటాయని కూడా మనకు అనుభవమే. అవి యేవిధంగా మనకు తెలియకుండానే కొంతమంది అమాయక జీవులను బలిగొంటాయో కూడ తెలుసు మనకు నానాటికీ విషమించిపోతున్నాయి ఈ మూఢ సంప్రదాయాలు. ఎందరో మహానుభావులు, గాంధీ, అంబేత్కర్. గురజాడ, వీరేశలింగం ఒకరేమిటి....దాన్ని రూపుమాపుటకు శక్తివంచన లేకుండా పాటుబడ్డారు. చివరకు అస్తమించారు. తాము ఆశించిన ఏక కుటుంబం లభ్యం కాలేదని .భగ్నహృదయులై. ఒకే జాతికి చెంది ఒకే దేశములో నివసిస్తూ ఒకే భారతాంబను మాతృశ్రీగా యెంచిన దేశస్థులలో రెండు తెగలు. నిజంగా చెప్పాలంటే అప్పటిలో ఒక అంటరాని వానికన్న ఒక జంతువు నయం. అలాంటి అంటుజాడ్యాన్ని నామరూపాలు లేకుండా చేయాలని కడు గొన్నారు. గంభీరోద్దేశంతో భగ్గు భగ్గున మండే క్రోధాగ్ని నణచుకొంటూ జాషువాగారు. దాని కోసం తన వ్యక్తిత్వాన్నే ఈ సడించారు. గబ్బిలం క్రొత్త లోకం, కాందిశీకుడు వ్రాశారు. వీటి పేరు విననివారు తెలుగునాడులో లేరంటే అతిశయోక్తి కాదనుకుంటాను. సంఘాన్ని పశుతుల్య ప్రవర్తననుండి మానవత్వానికి నడిపించుటే కదా సత్కవి లక్షణం లక్ష్యం.

## దళితపీడితప్రజావిముక్తి :

సమాజంలో ఒక వింత గుణమున్నది. ఎవరైతే దేశ సౌభాగ్యానికి వెన్నెముకలో, ఎవరైతే దేశజనయిత్రి ముందడుగుకోసం అహర్నిశములు సకల సౌఖ్యాల్ని తృణప్రాయంగా త్యజించి కండలు కరిగేట్టు చెమటేరువలె ప్రవహించేట్టు పని చేస్తారో వారలను, శ్రమజీవులను చిన్నచూపు చూస్తారు అదోలా, దైవాంశసం భూత భూమాతను....ఇంత వరకునాది అంతవరకు నాది ఇదినాహద్దు అదినాగట్టు అని దురాక్రమణచేసి ఘనకార్యం చేసినట్టు భావిస్తారు కొంతమంది. ఇలా ప్రజా సందోహం ద్వివర్గాలుగా విడిపోయారు. పేదలు గొప్పవాళ్ళు అని పేదలు శ్రమజీవులు నిత్యావసర వస్తువులు కరువై దిక్కులేనివారిగా చావవలెనుగాని దేశసంపద ననుభవించ కూడదు. నేటికి వీదివీధులా వాడలా చూడండి కష్టపడేవాడు మురికిపేటలలోఉంటే కష్టపడనివాడు వాని ప్రక్క దివ్యభవనాల్లో చిందులు వేస్తున్నాడు. దీని యిదుమల్ని తిలకించి, అట్లని ధనవంతులందరూ ధూర్తులుగారు పేదవాళ్ళందరూ ప్రశాంతులూ మంచి వాళ్ళుకారు.... ఇట్లు కుళ్ళిపోయి వయసు మళ్ళిన మన సమాజానికి స్రుతిమించి రాగానపడనున్న సంఘ చేష్టలకు స్వస్తిచెప్పేందుకు బాపూజీ నేతాజీ, శివాజీ యిత్యాదులు రచించారు జాతయోద్యమ విజయం కోసం.

## దేశభక్తి జాతీయోద్యమం :

దేశభక్తి అంటే మన నాయకులకు మహాత్మని ప్రతిమను నెలకొల్పటం....దాన్ని దైవంలా పూజించటం....ఆయనకు బ్రహ్మరథంపట్టి గోరంతలు

కొండంతలుచేసి ఆ మహనీయుని ఆకాశానికెత్తి వేయటం .... ఆయన పేరును ఒక నక్షత్రానికి యివ్వటం....ఇదేనేటి దేశభక్తి. లేకపోతే త్రివర్ణ పతాకాన్నిగాని అరుణ పతాకాన్నిగాని పట్టి వీధులలో తిరగటమో....పాపం వారు గ్రహించలేదులా వుంది. తమ పదవీ బాధ్యతలేమిటో పవిత్రోద్దేశంతో ముక్తకంఠంతో ప్రజలు తమనెన్నుకున్నారో .... పవిత్రమైన పదవీ బాధ్యతలను విస్మరించి పైగా దానికి నామంపెట్టి మహాత్ముని సేవించిన స్మరించిన దేశభక్తియా ? ముమ్మాటికినిగాదు. వారు నాయకులు తమబాధ్యతలు ఎరుగరుగాని ఎదుటి ప్రజలకు నీతులుదోబధిస్తారు. ఇది తమ కంట్లో దూలాలు పెట్టుకొని ఎదుటివారి కంట్లో నలుసుని వేలెత్తిచూపినంత మూఢత్వం పౌరకర్తవ్యం బాధ్యతలు .ఇవే నిజమైన దేశభక్తి కాని నాయకులను పూజించుటకాదు జాన్ కెనడీ ఏమంటారంటే !....నీవు నీ దేశం నుండి ఆశించిన సహాయం కన్నా నీవు నీదేశానికి చేసిన సేవ ముందు యోచించు అని....ఇదే దేశభక్తి ఇదే జాషువాగారి కవిత్వంలో అంచెలవారిగా గోచరమౌతుంది. అయన ఒక్క కవిత్వంద్వారానే గాదు. అనాదిగా మైత్రిని నటించుచూ గోముఖ వ్యాఘ్రంలా చిరకాల పవిత్ర మైత్రిని కాలదన్ని పవిత్ర భరతోపఖండం మీదికి దురాక్రమణ కురికిన చైనా నుద్దేశించి విమర్శించిన విమర్శనలు గంభీరోపన్యాసములు మరపురానివి. అంతవరకు దేశమంటే గిట్టని దుష్టులు సహితము క్షణంలో ఉన్నపళంగా సైన్యంలో చేరుదామా ..! అనేట్టు చేశాయి, ఆయన ఉపన్యాసాలు.

## జీవకారుణ్యం :

ఇది జాషువాగారికి ప్రత్యేక వరమనే చెప్పాలి. హృదయాని కదుకుపోయేలా ఆ హృదయం దీనమై తప్పిదాల్ని గ్రహించి పశ్చాత్తాపముతో హస్తాలతో గుండె బాదుకొనేలా చేయగల కవిత్వం జాషువగారిది. కరుణ ఈయన సొత్తు ఆయన 'పిరదౌసి' చదివితే మన కరమౌతుంది ఆయన సమర్థత. కరుణ రసంలో ఈయనకు ఈయనే సాటిఅనుటలో అతిశయోక్తిలేదు.

తుదిపలుకులు :

ఇటువంటి పుటలెన్ని పూనికతో వ్రాసినను ఆ మహాకవిని పొగడుట కష్ట సాధ్యమేమో అనిపిస్తుంది. ఈ కవి వల్లభుడు అస్తమించుట మనకందరికి తీరని లోటు.

---

# ఆవేదన

జి. మణిరాజ్

బి. ఎస్‌సి. (ద్వితీయ)

అసూయ చెందాను ఆకాశంలో పక్షుల్ని చూచి,
    వగ చెందాను నేనున్న స్థితిని చూచి,
ఎదిరించలేను నా అధికారుల్ని,
    అందుకే చూచి ఓర్వలేను స్వేచ్ఛాజీవుల్ని
ఎదిరించలేను ఈ నీచపు సంఘాన్ని.
    బ్రతుకలేను భారపు జీవితాన్ని,
మోయలేను సంసార భారాన్ని,
    వదిలించుకోలేను బాంధవ్యాల్ని
అందుకేఅనుకున్నాను ఆత్మహత్య చేసుకుందామని
    కాని తెలిసింది దానికీ ధైర్యముండాలని,
తేలిగ్గా అనుకున్నాను జీవించుదామని,
    కాని తెలిసింది తిండిలేక బ్రతుకలేనని,
అందుకే వదలిపోతున్నాను ఈ లోకాన్ని,
    దొరుకుతుందేమోనని తావుమరో లోకాన,
ప్రార్థిస్తూ ఆ భగవంతుని,
    అర్థిస్తూ తావుని ఉర్ధ్వలోకాన

# సరికొత్త సత్యం

ఎస్. ఎ. పాల్‌మోహన్
ఇంటర్ (జూనియర్)

సత్యం మా యింటిపేరు
సత్యపురి మా వూరు
అయినా సత్యం విలువను
అవగాహన చేసుకోలేదు
సత్యమంటే నగ్నమైందని
తాండవ నృత్యంకంటే ఉద్విగ్నమైందని
ఇన్నాళ్ళూ అనుకునేవాణ్ణి
ఏవేవో కోర్కెలు పెంచుకునేవాణ్ణి
ఇప్పుడు తెలిసింది
సత్యానికి అందముందని
చట్రాయిలోనూ హృదయ స్పందనముందని
కాకుంటే
కాకులు దూరని కారడివిలో
చీమలు దూరని చిట్టడివిలో
ఒక అజంతా ఎలా పుట్టేది ?
ఒక ఎల్లోరా ఎలా రూపు కట్టేది ?
శ్రమజీవి చెమట బిందువులో
ఆణిముత్యమూ వుంది
అగ్నిగోళమూ వుంది
పీడితుని వేడి నిట్టూర్పులో
పావురాయి మూలుగూ వుంది
చెకుముకిరాయి మిణుగురూ వుంది
బ్రతుకంటే నిప్పులు కక్కడమూ కాదు
కన్నీళ్ళు కనుగుడ్లలో కుక్కడమూ కాదు.
జుట్టు పీక్కోవడమూ కాదు
చుట్టచుట్టుకుని పడుకోవడమూ కాదు.
బ్రతుకంటే ఉద్దీప్త చైతన్యం
జల విద్యుత్తుతో దాని బాంధవ్యం
బ్రతుకంటే వర్షామేఘం
బీళ్ళతో ఏళ్ళతో దాని అనుబంధం.

# అస్తమయం

కె. తేజోమూర్తి
బి. ఎ. (ద్వితీయ)

పశ్చిమాద్రిని క్రుంగుతున్నాడు
సూర్య భగవానుడు
కిరణబాణాలను ఏరుకొంటున్నాడు
వడివడిగా
పక్షుల అరుపులు అదిలిస్తున్నాయ్
సూర్యరథ గుర్రాలను
వెనుదిరిగి చూస్తున్నాడు సూర్యుడు
చంద్రోదయాన్ని ఎర్రగా
కోపాగ్ని ఉపశమించటానికి
శాంతించమన్నట్లు చేతులు
జోడించాడు విప్రవరేణ్యుడు
ఎర్రగా వున్న సూర్యుని అక్కసుగా
చూస్తున్నాయి ఎర్ర కలువలు
విరహవేదన భరించలేక ముకుళించు
కొన్నాయి తెల్లతామరలు
తారలతో విహారానికి వచ్చాడు
కలువల ప్రియుడు
చూడలేక ముఖం తప్పించేశాడు
దినకరుడు

# కుడి ఎడమయితే

ఉప్పలూరి రామకృష్ణ
ఇంటర్ (సీనియర్)

ఆసుపత్రికి రంగులు వేయించారు. బెడ్ క్లాత్‌లు మార్చారు. దుప్పట్లు అన్ని బెడ్లకు అమర్చారు. కిటికీలు తుడిచారు. గదులన్నీ నే చేరిన నెలరోజులలో లేనిది మొదటిసారిగా పినాయిల్ పెట్టి తుడిచారు. అన్నిటికంటే ముఖ్యమయినది మంచాలక్రింద చాపలు వేసి పడుకోబెట్టిన రోగులను వేరే వార్డులలోకి మార్చారు. అంతా రంగు కాయితాలతో అలంకరించారు. హాలు మొత్తం పగలు అయినా లైట్లు వేశారు. ఇంతకు ముందు రాత్రుళ్ళు మాత్రం నర్సులు కూర్చునే కుర్చీ దగ్గర మాత్రం లైటు ఉండేది. మిగిలిన వార్డంతా బ్లాకౌట్. దేశానికి సామాన్యంగా ఐదేళ్ళకు ఒకసారి అత్యవసర పరిస్థితి, బ్లాకౌట్, నాయకులుపన్యాసాలు, ఎన్నికల వాగ్దానాలు, బాంబులు, దేశరక్షణనిధి వసూలు జరుగుతుంటూ ఉంటుంటే జనరల్ ఆసుపత్రికి ప్రతిరోజుబ్లాకౌటు, చావులు, నర్సుల గద్దింపులు, శాపనార్దాలు మామూలు. కాని ఇలాంటి పనులు ఎరగని రోగులు వింతగా చూస్తున్నారు. దానికి కారణం ఏమిటంటే ఆరోజు ఆసుపత్రి చూడటానికి ఆరోగ్య శాఖా మాత్యులు వస్తున్నారు. కారణం ఈ నాడు రోగులకు పాలు, పండ్లు, అన్నం పెట్టే శాఖ ప్రారంభోత్సవం. దాని గురించి నర్సులందరూ చెప్పుకోగా తెలిసింది. అందులో పెద్ద నర్సు "మంత్రిగారు ప్రజల మనిషి. రోగులకు పెట్టే ఆహారశాఖ ప్రారంభించడమే గాకుండా ఆయన ఒక గ్లాసు పాలు, ఒక అరటిపండు సొంతంగా తింటారుట" అంది ప్రక్క చిన్న నర్సుతో ఆశ్చర్యంగా, నమ్మలేనట్లు చూచింది చిన్న నర్సు. దానికి సమాధానంగా పెద్దనర్సు "ఆయన అన్నీ ఇలాంటి సాహసాలే చేస్తుంటారు. స్వాతంత్ర్యానికి పూర్వం కూడా ఇలాంటివే చాలా చేశారు. సరేలే నీ పని చూచుకో. పెద్ద డాక్టరు ఈ రోజు ఈ వార్డుకి స్వయంగా వచ్చి చూస్తారుట వార్డు రోజులాగ ఉండకూడదు." అని హెచ్చరించి వెళ్ళిపోయింది. నాకు మంత్రి గారిని చూడటం కన్నా పెద్ద డాక్టరు గారిని చూడాలని వుంది, మంత్రిగారు సాయంకాలం 5-30 గం॥కు వస్తారు. నర్సులు అందరి దగ్గరకు వచ్చి డాక్టరుగారు, మంత్రిగారు రాగానే దండాలు పెట్టాలనీ, మెడదాకా కప్పుకోవాలనీ, వాళ్ళు ఏమడిగినా కులాసాగానే ఉన్నామనీ, సూదిమందూ, గొట్టాల మందూ పుచ్చుకుంటున్నామనీ చెప్పాలని మాకు నూరిపోశారు. కులాసాగా ఉంటే ఆసుపత్రిలో ఉండటం ఎందుకో నాకు అర్థంకాలేదు. అది విని మంత్రిగారు ఏమవుతారో చూడాలని ఉంది. మంత్రిగారు సాయంకాలం వచ్చినపుడు రోగివద్ద ఒక్క మనిషి మాత్రమే ఉండేటట్లు చూచుకున్నారు. ఇక మేం మంత్రిగారి రాకకోసమై వేయికళ్ళతో [ఇప్పుడు 500 మంది ఉండకపోవచ్చుగానీ నిన్నటిదాకా 500 మంది ఉండేవారు] ఎదురు చూస్తున్నాం.

* * *

సాయంకాలం 6 గంటలకు మంత్రిగారు ఉచిత ఆహార శాఖ ప్రారంభోత్సవం చేశారు, మా హాలు దగ్గరకు వచ్చి ద్వారం ముందు నుంచుని మా అందరి వంకా చూశారు ఆయనప్రక్కనే సూపరింటెండెంటు తదితర పెద్దలందరూ వున్నారు. మంత్రిగారు "ఈ రోజు ప్రభుత్వం అనేక సమస్యలను ఎదుర్కొని ప్రగతి సాధిస్తోంది, దానికి మనమంతా కష్టించి పని చేయాలి మేము మీ సేవకులం. మమ్మల్ని మీరు మీకు సేవచేయటానికి వినియోగించారు. ఆరోగ్యమే మహాభాగ్యం. మీరంతాఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధి గాంచాలని కోరుకుంటున్నాను జైహింద్!" అని ఆయన ఉపన్యాసాన్ని ముగించారు. వారి సేవకు మా ఆరోగ్యానికి లంకెతెలియక అందరూ చప్పట్లు కొట్టేశారు. సూపరింటెండెంటుగారు ప్రతి బెడ్డువద్దకూ వచ్చి ఛార్టు చూసి మంత్రిగారికి రోగలక్షణాలను గురించి, ట్రీట్‌మెంటు గురించి చెప్పుతున్నారు. నా ప్రక్క బెడ్డువద్దకు వచ్చారు. ఆ ఛార్టుచూచి డాక్టరు మొహం వివర్ణమయింది. వెంటనే అసిస్టెంటు వంక చూచారు ఆయన ఛార్టుచూసి హౌస్‌సర్జన్

వంక చూచారు. ఆయన ఛార్టుచూసి నర్సువంక చూచారు. ఇదంతా మంత్రిగారు చూచి ఏమిటబ్బా అని ఛార్టుచూసి సూపరింటెండెంటు వంక తిరిగి "ఏమిటయ్యా పరుపుమీద ఐదుఏళ్ళ కుర్రాడు పడుకుని ఉంటే ఛార్టులో శ్రీమతి రంగతాయారు అనిరాసివుంది. పైగా ప్రసూతి కేసు." అన్నారు. అప్పటికే అయోమయంగా చూస్తున్న పెద్ద డాక్టరు నర్సువంక తిరిగి "డేబుక్ ఏది?" అన్నాడు వెంటనే "డేబుక్" వచ్చింది. అందులో చూస్తే శ్రీమతి రంగతాయారు అని రాసివుంది. కాకపోతే పోలియోకు సంబంధించిన మందులు రోజూ ఇస్తున్నట్లు ఉన్నాయి. అంతలో అసిస్టెంటు ఆ కుర్రాడి తల్లివైపుకు తిరిగి "మీరు ఎప్పటినుంచి ఇక్కడ ఉన్నారు ? ఇతని పేరేమిటి?" అన్నాడు.

"మేం వచ్చి 10 రోజులు అయింది. వీడి పేరు రంగశాయి. వాడి తాతగారి పేరు" అన్నది అందుకు మంత్రిగారు "ఎప్పటినుంచి ఉన్నారని అడుగుతున్నావు రోజూ నువ్వు రాపటంలేదా?" అని అసిస్టెంటును అడిగారు

"లేదండీ ! సార్ ! చిత్తం. వస్తున్నానండీ రోజూ ఈ అబ్బాయినే చూస్తున్నట్లు గుర్తు" అన్నాడు.

"సరే ఈ అబ్బాయికి మందు ఇస్తున్నావు బాగానే ఉంది ఇంతకు ముందున్న రంగతాయారు మాటేమిటి ? ఆవిడేమయినట్లు ? ఆవిడ ఎడ్మిట్ అయి నెల రోజులయింది పుట్టిన బిడ్డ మగవాడు. వాళ్ళిద్దరూ ఏరి ? డిశ్చార్జి చేసినట్లు ఇక్కడలేదే ?" అన్నారు.

"అదే నాకూ అర్థమవటంలేదండీ ! .... ఆఁ ఒకటి జరిగి ఉంటుంది. రంగతాయారు ఆసుపత్రిడబ్బు కట్టలేక పిల్లాడిని తీసుకుపారిపోయి ఉంటుంది. ఎడ్మిషన్ కొసం వచ్చిన ఆవిడ బెడ్ ఖాళీగాఉండటం చూచి పిల్లాడిని ఇక్కడ పడుకోబెట్టి ఉంటుంది రంగతాయారూ, రంగశాయీ పేరు చాలా దగ్గరగా ఉండటం వల్లమేం మామూలుగా మందులిచ్చేస్తున్నాం" అని ఆయాసం తీర్చుకున్నాడు అసిస్టెంటు.

"జనరల్ వార్డులో డబ్బుకట్టట మేమిటి ? అని ప్రశ్నించాడు ఒక పురప్రముఖుడు. దంగయిపోయిన అసిస్టెంటు "అదేనండీ....అది....మరి....ఆఁ ఎగస్ట్రా ఇంజక్షను మందులకు వాటికీ...." అని నసిగాడు.

"మామూలు ఇంజక్షనులు కాకుండా ఎగస్ట్రా ఇంజక్షనులా ?" అన్నారు మంత్రిగారు. ఇకనావల్ల గాదు నీదే శరణ్యం అన్నట్లుగా సూపరింటెండెంటు వంక చూశారుఅసిస్టెంటు. అప్పుడుసూపరింటెండెంటు "అదేనండీ ఆసుపత్రిలో ఉన్నంతవరకూ ఉచితముగానే ఇస్తాం. లేనివి అర్జంటు మందులు బయటకొని తరువాత డబ్బు వసూలుచేస్తాము. అదీగ్రాంట్లు సరిగాలేక...." అని నసిగాడు. ఆయన కూడా రాజకీయాలలో పెద్దవాడే. అందుకే ముందుకాళ్ళకు బంధం బాగా వేయగలడు.

అర్జంటు మందులు ఆసుపత్రిలో ఉండవా ?" అని అడగబోయిన మంత్రిగారు చివరమాట విని మానేశారు. ఇక ఈ విషయం ఇంతటితో ఆపకపోతే తీగ కదిలిస్తే డొంకంతా కదులుతుందని ఆమె వైపుతిరిగి "అమ్మా ? బెడ్డు ఖాళీగా ఉండగానే పిల్లాడిని పడుకోబెట్టరాదు " అన్నారు

"అదేమిటి బాబుగారూ : పది రూపాయలు తీసుకొని ఒక పిల్లగాడు పెద్దవాళ్ళతో మాట్లాడి వచ్చి, ఇక్కడ పడుకోబెట్టమన్నాడు. ఒక తెల్ల నర్సమ్మ కూడా ఉన్నది" అంది. "సరేలే! ఇప్పుడా విషయాలన్నీ ఎందుకు మీ పిల్లాడికి త్వరలోనే తగ్గి కులాసాగా తిరుగుతాడులే. ఇప్పటికైనా పేరు మార్చవయ్యా!" అని మంత్రిగారి బృందం నిష్క్రమించింది.

* * *

మర్నాడు పేపరులో "దినదినాభివృద్ధి చెందుతున్న అంచపల్లి ఆసుపత్రి అనే శీర్షిక క్రింద" ఈ ఆసుపత్రిలో ఉన్న అధునాతన పద్ధతులతోపాటు అన్ని సదుపాయాలుకూడా నిన్నటి నుండి ప్రారంభించబడ్డాయి. రోగులకు పాలు, పండ్లు, ఉచితంగా ఇవ్వబడతాయి, ప్రారంభోత్సవ సమయంలో మంత్రిగారి ఉపన్యాసం రోగులకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉన్నది. ఈ ఆసుపత్రి ప్రగతిలో ఇంకా అభివృద్ధి చెందగలదని ఆశిస్తున్నాం" అని ప్రచురింపబడినవార్త రోగులకు ఎలా అనిపించి ఉంటుంది ?

# నిరుద్యోగి

కొక్కెరగడ్డ భాస్కరరావు
బి. కాం. (ద్వితీయ)

సీ॥ ఆహారమునకైన యప్పు కట్టాలంచు
నొకఁడొచ్చియడుగంగ నులికి పడును
కట్టుబట్టలదెచ్చి కట్టలేదే బాకి ?
యని మరియొక డన యదరిపడును
అయ్యొ, నాపైక మింకియ్యు మంచొక్కఁడు
గదిమిపల్కఁగ లోన మదనపడును
యివ్వలేనప్పుడిట్లెందు కప్పును జేసి
తివియంచు నొకడన దీనుడగును
తే.గీ. లెండి మెడబట్టి గెంటగా రండి యనుచు
వచ్చి యప్పులవాండ్రు తామిచ్చవచ్చి
నటుల దూషించుచున్న నే మనగలేక
మిన్నకుండు, నిరుద్యోగి మెడనువంచి. 1

క॥ శ్రీ ప్రేమించదు నిజ భా
ర్యాప్రీతియుఁ గానబడదు రాత్రింబవళుల్
హా ! ప్రభు ! నాకీ జన్మెటు
లన్ ప్రాప్తించెను యటంచు లబలబయేడ్చున్.

సీ॥ ఏమండి ! రేపటికేమైన కాయగూ
రలదెండి యని భార్య, పలుకరించ
నాన్న ! ఫీజులుకట్ట నాకుడబ్బులు వలె
నంచుపుత్రుడు మరియాద దెల్ప
చాకలి, మంగలి సాయంత్రమున హాజ
రై చేయిజాపి డబ్బడిగినంత
యిల్లువెడలి వీధికేగునంతనె చుట్టు
ప్రక్కప్రజలు, కట్టుబాకి యనగ
ఆ॥వె॥ ఎవ్వరికి జవాబు నివ్వగాలేక ద
హించుగుండె, చేతులెత్తి దిక్కు
దేవనీవెయంచు దీనుఁడై భీతి జీ
వచ్ఛవంబు వోలె బ్రతుకుచుండు. 3

సీ॥ ఎంతకాలంబిట్లు యింటిలో గూర్చుండి
తిందువంచును తండ్రి తిట్టగాను
అయ్యొనాపుత్రు డిట్లన్యాయమైపోయె
నంచు జనని విలపించగాను
సోదరీసోదరుల్ సాదరంబుగలేక
మాటలాడగ సూటిపోటిగాను
చేరగావచ్చిన చెలికాండ్ర ముదముతో
పిలిచినన్ పలుకక వెళ్ళగాను
తే.గీ. బంధుమిత్రాదులకు దూరబంధువై సు
ఖంబొకింతయు పొందక కాలమిటుల
నన్ను పీడించుచుండెనే మన్నయనుచు
పొరలి దుఃఖము నాతండు పొందుమదిని. 4

ముసలివాడైన బ్రహ్మకుఁ బుట్టినారు
నలువురు కుమారు లనుట విన్నాముగాని
పసరమునకన్న హీనుఁడభాగ్యుడైన
యెదవ కులస్థు డెవ్వరమ్మా ! సవిత్రి !

# వందేమాతరం

టి. నరసింహారావు
ఇంటర్ (సీనియర్)

"టెలిగ్రాం" అన్న కేకవిని త్రుళ్ళిపడి లేచాడు రఘు. ప్రక్కనే మంచంమీద భార్య కుముదిని, కొడుకు కుమార్ నిద్రపోతున్నారు. వరండాలోకెళ్ళి లైటు వేసి టెలిగ్రాం అందుకొన్నాడు రఘు. వణికే చేతుల్తో. దాన్ని చదివిన రఘు కళ్లు ఆవేదన, ఉద్వేగాలతో తళుక్కుమన్నాయి. అది సరిహద్దులలో పరిస్థితులు విషమించినందున తనను బార్డర్స్‌లో మేజర్‌గా అపాయింట్ చేస్తూ వెంటనే రమ్మని ప్రభుత్వంవారి ఉత్తర్వు.

ఆనందోద్రేకాలతో భార్యా కావార్త నందించిన రఘు విచారమునే ఎదుర్కొన్నాడు. అది తనను యుద్ధరంగానికి పిలచినందుకుకాదు. అందమైన చందమామలాంటి భార్య ముఖం కన్నీళ్ళతో చిన్నబోయినందుకు. కుముదిని ఏడుస్తూ అతని వక్షంపై వ్రాలింది. "యూ, సిల్లీగర్ల్ ! ఎందుకేడుస్తావు ? ఇపుడేమయిందని ? ఒక నెల రోజుల్లో వచ్చేయనూ :" మృదువుగా కన్నీరు తుడుస్తూ కుముదిని చుబుకం లేవనెత్తాడు రఘు. "పిచ్చి పిల్లా! అట్లా ఏడుస్తారా! తప్పుకదూ. నీ భర్త మాతృదేశ రక్షణకై యుద్ధరంగంలో కురుకుతున్నాడని తెలిసి వీరపత్నిగా వీర తిలకం దిద్దాల్సిందిపోయి, ఏడుస్తావా ! ఊ? నవ్వాలి" అంటూ ఎన్నో విధాల కుముదినిని సంతోషపెట్టడానికి ప్రయత్నించాడు రఘు. ఆ రోజల్లా ఎంత ప్రయత్నించినా కుముదిని ముఖంలో విచారం తొలగిపోలేదు. ఏ స్త్రీ తన భర్త తెలిసి తెలిసి మృత్యువు కోఱల్లోకి వెళుతున్నాడని తెలిసికొని సంతోషించగలదు? ఆ రోజల్లా రఘు, కుముదినిని సంతోషపెట్టడానికెంతో ప్రయత్నిస్తూనే ఉన్నాడు. ఎంతో ప్రయత్నం మీద కుముదిని తన ముఖంపైకి ఆనందరేఖలు తెచ్చుకోగలిగింది. తను, కుమార్ మున్సాబై రఘుతో సినిమాకు వెళ్ళివచ్చింది. రఘు దుస్తులన్నీ సర్దియిచ్చింది. రఘు వెళ్ళిపోతూ తన తమ్ముడు ప్రభాకర్‌కు వదిన బాధ్యతంతా అప్పగించాడు. తనని వీడలేక నిశ్శబ్దంగా రోదిస్తున్న భార్య దగ్గరజేరి బుజ్జగించాడు. "పిచ్చి కుముదా ! ఎంత ? యుద్ధమవగానే నెలరోజుల్లో వచ్చేయనూ ! చూడు నిన్ను చూచి బాబు బిక్కమొహం వేశాడు. ఊ నవ్వాలి." అని బలవంతాన నవ్వించాడు. కుమార్ తండ్రికి టా, టా! చెప్పాడు. రఘుకి కూడా మనస్సులో బాధగానున్నా పైకి కన్పడనీయలేదు. కుముదిని భర్తకు భారంగా వీడ్కోలు చెప్పింది.

రఘు అస్సామ్ బార్డర్స్‌కు వెళ్ళి అప్పుడే నాలుగు రోజులయింది. రఘు వెళ్ళినప్పటి నుంచి కుముదినికేమీ తోచడంలేదు. యాంత్రికంగా పనులన్నీ చేసుకుంటోంది. గానీ మనస్సేమీ బాగుండలేదు. ఎప్పుడే వార్త వినవలసి వస్తుందోనని ఆమె మనస్సు తల్లడిల్లుతోంది, రోజూ పేపర్లో, రేడియోలో ఎంతో మంది ఆఫీసర్లు, సైనికులు మరణించుతున్నట్లూ, క్షతగాత్రులవుతున్నట్లూ, వార్తలు వినవస్తున్నాయి. తన భర్తకు ఏమీ జరగకుండా కాపాడమని ముక్కోటి దేవతలకు మొక్కుతోంది కుముదిని

బార్డర్స్‌లోరఘు తన శిబిరంలో కూర్చొని భార్యా బిడ్డలను గురించి ఆలోచిస్తున్నాడు. "ఇపుడు కుముదిని ఏంచేస్తూందో ! బాబు నాన్న ఏరని అడుగుతున్నాడేమో ! ప్రభాకరం ఏం చేస్తున్నాడో ! "అనుకుంటూ తీయని ఆలోచనలతో తన మనసంతా నింపుకొని ఆనందిస్తున్నాడు రఘు. ఇంతలో మిలిటరీ డాగ్ జాకీ పరుగెత్తుకుంటూ వచ్చి అతని చొక్కా పట్టుకు లాగసాగింది. రఘు ఉలిక్కిపడి లేచాడు. జాకీ తొందర చూస్తుంటే ఏదో ప్రమాదం జరిగిందని గ్రహించాడు. తన మెషిన్‌గన్ తీసికొని జాకీ వెంట నెమ్మదిగా పొదలమాటున నక్కుతూ ముందుకు వెళ్ళాడు. ఒక గుట్ట నచాటు జాకీ ఆగింది. రఘు గుట్ట అవతల జరుగుతున్నదేమిటో చూశాడు. క్రోధంతో అతని గుండె రగిలింది. కోపంతో పళ్ళు పటపట లాడాయి. ఒక బ్రిగేడ్ పాకిస్తాన్ సైనికులు సరిహద్దుకు వంద గజాల

దూరంలో తమ శిబిరాలు నిర్మిస్తున్నారు. అనేక ఆధునిక శతఘ్నులు, రైఫిల్స్, టాంకులు, మోర్టార్లు, మెషిన్‌గన్లు గుట్టలుగా పేర్చబడుతున్నాయి రఘు ఆవేశంతోను, కోపంతోనూ నిలువునా దహించుకు పోయాడు. అప్పుడే వాళ్ళని మట్టుపెట్టాలన్నంత కోపం వచ్చిందతనికి. కాని వివేకం ముందుకు సాగ నీయలేదు. తన సైనికులతో సంప్రదించి, యుద్ధానికి తలపడమని ఉద్బోధించింది

రఘు ఒక్క పరుగుతో గుడారానికి చేరాడు. నిద్రిస్తున్న సైనికులందరినీ లేపి, వారికీ విషయం చెప్పాడు. భారత జవానుల రక్తం ఉడుకెత్తింది. కొద్ది ఆయుధాలతోనైనాసరే వారి నెదుర్కొని తమ కంటే వెనుకనున్న ముఖ్యకేంద్రాన్ని రక్షిస్తామని, అందు కవసరమైతే ప్రాణాల్నికూడ అర్పిస్తామని అందరూ ముకకంఠంతో ఒకేమారు గర్జించారు. మేజర్ రఘురామ్ మనసు ఆనందంతో గంతులు వేసింది. ఉత్సాహంతో పరవళ్ళు తొక్కింది. ఈ విషయాన్ని తెల్పుతూ సహాయంకొరకు ఒక జాబు వ్రాసి, జాకీద్వారా తనపై ఆఫీసరు మేజర్ జనరల్ అరోరాకు పంపించాడు. యుద్ధవ్యూహాన్ని తనవారికి వివరించి నలువైపుల్నించీ శత్రువుల్ని చుట్టుముట్టాడు రఘు. భారత వీరజవానులతో.

ఆనాడు రఘు వీరవిహారం చేశాడు. బంకర్‌నుండి బంకర్‌కు దూకుతూ తన సైనికులకు ప్రోత్సాహాన్నిస్తూ శత్రుసైనికు లనేకుల్ని మట్టుపెట్టాడు. అతని వీర విజృంభణం చూసి గజగజ వణికారు పాకిస్తానీముష్కరులు, రఘుదృష్టి అంతా పాకిస్తానీయుల ఆయుధాల గుట్టపైనే ఉన్నది. శత్రుసైనికులను చెండాడుతూ ఆయుధాలగుట్టను సమీపించాడు రఘు. ఇంకొక్క క్షణంలో అతని మెషిన్‌గన్‌నుండి వెలువడే బుల్లెట్ ఆయుధాలగుట్టను నాశనం చేసుంది. ఇంతలోజరగరాని ఘోరం జరిగిపోయింది. ఒకపాకిస్తానీ సైనికుడుపేల్చిన గుండు అతని పొట్టగుండా దూసుకుపోయింది. మేజర్ రఘురామ్ నేలకొరిగాడు. ఇంక ఒక్క నిమిషంలో మరణించుతాడు తను. కాని ఆ సమయం కూడ వ్యర్థం చేయదలుచుకో లేదాతడు. మిక్కిలి కష్టంతో తన మెషిన్‌గన్ సమీపించాడు. అతడు ట్రిగ్గర్ నొక్కడం, క్షణంలో ఆయుధాలగుట్ట సర్వ నాశనమవడం చూసిన పాకిస్తానీయులు పలాయనం చిత్తగించారు. అప్పటికే రఘు చాల రక్తం కోల్పోయాడు. చివరిసారిగా తన భార్యాపుత్రులను తలచుకొంటూ, మెషిన్‌గన్‌ను ముద్దుపెట్టుకుంటూ వీర స్వర్గాన్ని పొందా డాతడు. అతని వీరత్వాన్ని, త్యాగాన్ని చూసి భరతమాత మేను పులకించింది.

దేశంలోని పత్రికలన్నీ పతాక శీర్షికలతో రఘు వీర మరణాన్ని ప్రకటించాయి. అతనికి జోహారు లర్పించాయి. ప్రభుత్వం మేజర్ రఘురామ్‌కు మహా వీరచక్ర బిరుదునిచ్చి గౌరవించింది. కుముదిని దుఃఖానికి అంతేలేదు. ఇంతలో కుమార్ "వందే మాతరం" అంటూ వచ్చాడు. అమ్మ, బాబాయ్ ఎందు కేడుస్తున్నారో అతని కర్థమవలేదు. ఆ చిన్నారి మనస్సు కర్థమయిందొక్కటే. అదే "వందే మాతరం."

(అంకితం : పాక్ యుద్ధంలో మృతి నొందిన వీర జవానులకు.)

నా దేశంబు సమస్తమానవ సమానత్వంబు గుర్తించునో
లేదో, సూర్యుని పుట్టినింటి దెసనోలిన్ సుప్రభాతోజ్జ్వల
శ్రీదైవాఱునొ ? భావదాస్యమునఁ, బ్రాచీనాంధకారంబులో
నీదంబూనునొ ? భావి భారతరథం బేమార్గమున్ ద్రొక్కునో

# దేశభక్తి గేయం

గింజుపల్లి శ్రీరామమూర్తి
బి. ఎస్‌సి. (ప్రథమ)

భుజం భుజం కలుపరా
నవభారత సోదరా!
బంగరు పండే జీవగడ్డ నీదిరా!
నీకు సాటిలేరురా! రారురా!
అహంభావము పనికిరాదోయ్
సమానత్వము నేర్చుకోవోయ్
ఎదుటివాడికి తోడుపడవోయ్
పోవునపుడు వెంటరాదోయ్
స్వార్థపరత్వము మరవాలోయ్
సౌభ్రాత్రం కావాలోయ్
ఆవేశము మరచిపోయి
సహనశీలత నేర్చుకోవోయ్
ఆశయాలను ఆదర్శాలను
మాటలతోనే సూపుచేయకోయ్
ఆకలిదప్పులు – ఆర్తనాదాలు
జాతికి తీరని, అవమానాలోయ్

అందుకే
పేదకు బాట, చూపాలి
కాలే కడుపులు నిండాలి
రైతే రాజు కావాలి.
ఓటుకి విలువ పెరగాలి
సత్యం పలుకుట నేర్వాలి
మాటకు విలువ యివ్వాలి
మంచికి స్థానము పెరగాలి
మాతృభూమికి ప్రాణం యివ్వాలి

మరియు
కలసిమెలసి బ్రతుకు గడుపుతూ,
రాగద్వేషాలు రూపుమాపుతూ,
ఎదురు నిలచే శత్రువులను పారద్రోలుతూ,
పొగడరా నీ తల్లి భూమి భారతిని

# లయోలా!

బి. సూర్యప్రభాకరరావు
బి. కాం. (ద్వితీయ)

ఓ! విద్య కోరివచ్చితినీ, కళామతల్లీ
ముదముతోడ కరుణించూ, కల్పవల్లీ
అమ్మా! దివ్యభావం నేర్పమ్మా, విద్యానేత్రీ!
నీ అండకోరి వచ్చితినీ, సాధుమాతా ||ఓ||
గొప్పదానివీవంటూ ఒప్పుకొంటినీ
చెప్పలేని నీ సేవా, పొందు చుంటినీ
మాసిపోవు నాభావం, వీడుకొందునూ
మారిపోని నీ చదువే, నేర్చుకొందునూ ||ఓ||

మంచినేర్పు ఇచ్చోట, వెలసియుంటివీ
గొంకులేక విద్యలన్ని, గరపుచుంటివీ
చదువులోని దివ్యత్వం, ఒసగుచుంటివీ
అహముపీడి అంతటా, వెలుగుచుంటివీ ||ఓ||
భిన్నమైన విద్యార్థుల, సేకరింతువూ
భిన్నములో ఏకత్వం, కల్గజేతువు
కష్టమైన మాభారం, మోయుచుందువూ
ఇష్టముగా ముందుకే, సాగుచుందువూ ||ఓ||

# నాలోని ఆవేదన

రామోజు హనుమంతరావు
బి. ఎస్సి. (తృతీయ)

ఎందులకీ ఆవేదన నాలో !
నా మనసెందులకు వాపోవుచున్నది ! !
తెగిన గాలిపటమేదిశకుపోవునో !
పగిలిన గాలిబుడగ గమ్యమేమగునో !
రెక్కలు తెగిన పక్షి ఏడనేలవ్రాలునో !
చిదిగిన నా బ్రతుకున కేగతిపట్టునో !
తెలియకున్నది ! ! !
కాలరాసిన ఎర్ర గులాబీ బ్రతుకున కర్థమేమిటో !
కూలిపోయిన పెనువృక్షమున కర్థమేమిటో !
ప్రభాతముననే నేలరాలెడు పూవుల కర్థమేమిటో !
మమతల విలువ లెరుగక రాలిన నా మనసున కర్థమేమిటో !
తెలియకున్నది ! ! !
ఆ సముద్రపు టలల కెందుకంత విసురు !
క్షణకాలమె దాని జీవితము గదా !
గగనమున ఆ పిల్ల మేఘమున కెంత పొగరు !
పిల్ల గాలికి జడిసి నీరై పోవు గదా
ఆ నీటి బుడగలు చూడు కులుకుచున్నవి
క్షణకాలమె దాని నిలకడ గదా !
మరి ఏమాత్రపు నిలకడలేని నా జీవిత మెంతవగరు !
విధికి భయపడి వాపోవు చున్నది గదా !
అందులకే ఆవేదన నాలో ! !
నా మనసందులకే వాపోవుచున్నది ! ! !

* 

గుడికిన్ గోటకు బూల తోటలకు శంకుస్థాపనల్ సేయుచో
కడుపుల్ నిండ వమాయకంబయి బుభుక్షాపీడితంబైన బో
లెడు దేశంబు విశుష్కితాంగమయి జాలిం దూలెడిన్ బాపుజీ
యుడుగుం జాడల సాగనిమ్ము భవదీయ స్పందన శ్రేష్ఠమున్.

ANDHRA LOYOLA COLLEGE LIBRARY VIJAYAWADA

# సూర్యుడి నిజస్వరూపం

యం. గంగాధర్

బి. ఎస్‌సి. (ప్రథమ)

సప్త మహాసముద్రాలతో, పంచమ ఖండాలతో కూడుకున్న మన భూమి చాలా పెద్ద గోళమని మనం మామూలుగా భావిస్తూంటాం భూమి యొక్క వ్యాసం 79000 మైళ్ళు, భూమధ్య రేఖ దగ్గర దానిచుటు కొలత 25,000 మైళ్ళు అయితే, సూర్యుడితో పోల్చిచూస్తే భూమి ఏ మాత్రం పెద్దది సూరుడితో కొలిస్తే భూమి ఎంతో చిన్నది. లెక్కింప దగ్గది కాదు. సూర్యుడిలో 1,30 000 భూగోళాలు సులువుగా పడతాయి

నిజానికి అంత పెద్ద గోళాలను మనం ఊహించుకోవడం కష్టం అయితే ఒక విధంగా మనం అంచనా వేసుకోవచ్చు. సూర్యుణ్ణి, భూమిని వాటి ప్రస్తుత పరిణామాలలో ఒక శతకోటవ వంతు చిన్నదిగా చేసామనుకుందాం అప్పుడు సూర్యుడు ఐదడుగుల వ్యాసం గల బంతిలాగ అవుతాడు భూమి చిన్న గోళీకాయంత అయి 450 అడుగులలో, అంటే కంటికి కనిపించీ కనిపించనంత దూరంలో వుండి తిరుగుతూంటుంది

సూర్యుడు అంత పెదవాడు భూమి అంత చిన్నది పైన చెప్పిన చిన్న గోళీకాయ మీద నివసిస్తూ ఆ ఐదడుగుల బంతి మీద పూర్తిగా ఆధారపడి జీవిస్తున్న అల్పమానవులం మనం అది మనలను ఎల్లప్పుడూ బందీలనుగా చేసికొని దానిచుట్టూ త్రిప్పుకుంటూంది.

మనం సూర్యుణ్ణి కాదని బ్రతకలేం మన మనుగడకు సూర్యుడే ప్రాణం. సూర్యుడే మనకు వేడీ, వెలుతురూ ప్రసాదిస్తూన్నాడు. సముద్రాలలో నూ నదులలోను నున్ననీటిని ఆవిరిచేసి తిరిగి వర్షింప చేస్తూన్నాడు. నేలను. నీటిని చెరో విధంగానూ వేడెక్కించి గాలి వీచేటట్టు చేస్తున్నాడు. సూర్యరశ్మివల్ల మొక్కలు ఆహారాన్ని తయారు చేసుకొని తిరిగి మనలనూ, జంతుజలాన్ని పోషిస్తున్నాయి. పైగా మన యంత్ర శక్తికి సూర్యుడే మూలకారణం. యంత్రాలు నడవడానికి కావలసిన కర్ర, బొగ్గు, పెట్రోలు, జలపాతాలు మొదలైన వాటినన్నింటిని సూర్యుడే సృష్టించాడు.

ఇవన్నీ సాధ్యపడేటట్లు చేయడానికి సూర్యుడు ఎంత వేడినీ, వెలుతురును కురిపిసున్నాడో చెప్పడం సాధ్యం కాదు. అయినప్పటికి సూర్యుడు ప్రసరిస్తూన్న ఉష్ణశక్తిలో కొద్దిభాగాన్ని మాత్రమే భూమి గ్రహిస్తుంది. నిజంగా సూర్యుడువేడిముందు మనం ఎగురున్న పెద్ద పెద్ద మంటలుసయితం చల్లగా అనిపిస్తాయి. సూర్యగోళం ఉపరితలం మీదఉష్ణోగ్రత 11,000 ఫారన్‌హీటు డిగ్రీల వరకు ఉంటుంది. అంత ఉష్ణోగ్రతను మనం భూమి పైన ఒక త్రుటికాలం కంటే సృష్టించలేం. అందులోనూ, సూర్యుడి లోపలవుండే ఉష్ణోగ్రత ఇంకా హెచ్చుగా వుంటుంది. దాని పరిమాణం 2 కోట్ల 90 లక్షల ఫారన్‌హీటు డిగ్రీలు వుంటుంది.

సూర్యుడు ప్రతి సెకండుకీ 40 లక్షల టన్నులు శక్తిని ఆకాశంలోకి పంపిస్తువ్నాడు. ఇక్కడ "టన్నులు" అనే పదం అతిశయోక్తిగా వాడింది కాదు. కొలవడం సాధ్యకం కాకపోయినప్పటికి విద్యుద్దీపం నుంచి వచ్చేకాంతికి ఎంతో కొంత బరువనేది వుంది. అందుచేత సూర్యుడి కాంతిని నిజంగా టన్నులలోనే కొలుస్తారు. ఆవిధంగా సూర్యుడినుండి వెలువడే లక్షలాది టన్నుల శక్తిలో భూమిని చేరేది సెకండుకి నాలుగు పౌనులు మాత్రమే. అంటే రోజుకు మొత్తం 173 టమ్నులు అన్నమాట. మనం ఇప్పటి వరకూ గమనిస్తూవచ్చిన సెద్ద పెద్ద సంఖ్యల ముందు ఈ మొత్తం చాలా చిన్నదిగానే కనిపిస్తుంది. కాని మనకు సూర్యుడినుంచి ఊరికేలభించే ఈవేడికి, వెలుతురుకి డబ్బే కనుక కట్టవలసి వుంటే మనకు గంటకు మొత్తం $(17 \times 10^{11})$ 1,700,000,000,000 డాలర్లు చెల్లించవలసి వుంటుంది. ఈ సంఖ్య కేవలం అనూహ్యం.

అయితే సూర్యుడు నిరంతరము ఆ విధంగా ఎలా ప్రజ్వరిల్ల కలుగుతున్నాడు ; ఏ మంటైనా సరే ఆరి

పోకుండా వుండాలంటే ఏదో విధమైన ఇంధనాన్ని అందులో వేస్తుండాలిగదా. మనకు ఏదైనా ఆహారం కడుపులో పడుతూండకపోతే క్షీణించి పోతాంగదా! అటువంటప్పుడు సూర్యుడు సెకండుకి 40 లక్షల టన్నుల శక్తిని ఒక ప్రక్కన కోల్పోతూ మరొక ప్రక్కన పైనుంచి దేనినీ గ్రహించకపోతూంటే ఎందుకు చల్లబడిపోడు?

అందుకు సమాధానం సూర్యుడు కాలక్రమేణా చల్లబడిపోతాడనే చెప్పాలి. అయితే ఇప్పుడప్పుడేమాత్రం కాదు. అది చాలా చాలాకాలం తర్వాత మాట అందుచేత ప్రస్తుతంలో మనం ఆ విషయంలో ఆందోళన చెందవలసిన అవసరంలేదు. సూర్యుడు తాను ప్రసరించేవేడిని పుట్టించడానికి తనలోవున్న పదార్థాన్నే వినియోగించుకుంటున్నాడు. అయితే సూర్యుడిలోవున్న ఆ పదార్థం అపారం. సూర్యుడు వినియోగించుకుంటూన్నది చాలా స్వల్పం. అందుచేత సూర్యుడు ఇప్పట్లో చల్లబడి పోతాడేమోనని భయపడనక్కర్లేదు. సూర్యుడు తనలోని పదార్థాన్ని చాలా పొదుపుగా ఖర్చు పెడుతున్నాడు. తన ఒనరులలో సంవత్సరానికి పది లక్షవపంతులో పది లక్షవవంతు ($1 \times 10^{-12}$) మాత్రమే ఖర్చు చేస్తున్నాడు. అందుచేతనే సూర్యుడు ఎన్నోవేల లక్షల సంవత్సరాలనుంచి ప్రకాశిస్తూన్నప్పటికి ఇంకా ఎంతో వేడిగా వున్నాడు. సూర్యుడు ఎంతగా మండుతున్నాడో మనం అతని బింబాన్ని చూస్తే అవగాహన అవుతుంది. మనం 9 కోట్ల 30 లక్షల మైళ్ళదూరం నుంచి చూస్తున్నప్పటికి సూర్యబింబాన్ని చూడగానే ఆ కాంతికి కళ్ళు జిగేలు మంటాయి. సూర్యబింబం కేసి నిలకడగా చూడడం అసాధ్యం.

అయితే సూర్యుడు ఏ రకమైన పదార్థంతో చేయబడాడు? ఒక్క విషయం మాత్రం రూఢిగా చెప్పొచ్చు. అంతలా దహించుకుపోతున్నా సూర్యుడిలో ఏ పదార్థము ఘనస్థితిలో మాత్రం ఉండలేదు.

వాస్తవంకూడా అంతే, సూర్యుడు మండుతున్న వాయువులతో నిండిన బ్రహ్మాండమైన గోళం. భూమిమీద మనం ఎరుగున్న వాయువులన్నీ ద్రవ పదార్థాలకంటే చాలా చాలా తేలికగా వుంటాయి. కాని సూర్యుడిలో వున్న వాయువులన్నీ ఆ విధంగా లేవు. వాటి కణాలన్నీ క్రిక్కిరిసి ఉంటాయి, సాధారణంగా ఆ వాయువులన్నీ నీటికంటే బరువుగా వుంటాయి. ఎప్పుడు నిలకడగా వుండవు. చిమ్మన బావుల్లోంచి పైకి తన్నే నీటి ధారల్లాగ తూలుతూ, త్రుళ్లుతూ, పడుతూ లేస్తుంటాయి, మామూలుగా కంటికి సూర్యుడి బింబం పళ్ళెంలాగ, చక్కగా గుండ్రని అంచులతో కనిపిస్తూ వుంటుంది. సూర్యుడు దేదీప్యమానంగా ప్రకాశిస్తూంటాడు కనుక సూర్యుడి ముఖకవళికలు మనకు స్పష్టంగా అవుపించక బింబం ఆ విధంగా గోచరిస్తుంది.

సూర్యుడు అంచునుంచి ఎగురుతూన్న పెద్ద పెద్ద అగ్ని-శిఖలను చూడడానికి పూర్వపు రోజుల్లో సంపూర్ణ సూర్యగ్రహణం-పట్టేవరకూ ఎదురు చూస్తూండవలసి వచ్చేది. అప్పుడు సూర్యుడిలో సంభవించే మహత్తర సంచలనం మనకు గోచరిస్తుంది. కాని నేడు, గ్రహణం పట్టినప్పుడు సూర్యుడు కనిపించినట్లు కనిపింపజేసే ప్రత్యేక దూరదర్శినుల ద్వారా ఎప్పుడుపడితే అప్పుడు సూర్యుడి పైన జ్వాలలను మనం కూడా చూడవచ్చు. ఒక్కొక్క సమయంలో లక్షలాది మైళ్ళవరకు పైకిలేచే జ్వాలలు కూడా మనకు కనిపిస్తాయి వాటికి పై భాగంలో సూర్యుడి మకుటం (Corona) తాలూకు దేదీప్యమానమైన ప్రభామండలం (Halo) అవుపిస్తూ వుంటుంది. అదే సూర్యుడి యొక్క పై వాతావరణం దానికీ, భూమిపైన వున్న వాతావరణానికీ ఎక్కడా పోలికలేదు. సూర్యుడి పై వాతావరణం ఎంతో వేడిగానూ, పల్చగానూ వుంటుంది. ఇనుము, నికెల్, కాల్షియం మొదలైన లోహాల తాలూకు వాయువులతో కూడివుంటుంది. సంపూర్ణ సూర్యగ్రహణం పట్టినప్పుడు చూస్తే పై వాతావరణం లక్షలాది మైళ్ళ వరకు వ్యాపించివుందని మనకు తెలుస్తుంది.

సూర్యుడిలో అవిరామంగా తూలుతూ, త్రుళ్లుతూ, పడిలేస్తుంటే వాయువులన్నీ గుండ్రంగా తిరుగుతున్నాయి. ఎందుచేతనంటే, భూమిలాగే సూర్యుడు తిరుగుతూన్నాడు. అయితే సూర్యుడు చాలా మెల్లగా తిరుగుతున్నాడు. సూర్యుడిలో కనిపించే మచ్చలు స్థిరంగాలేవు, అవన్ని ఒకేదిక్కుకు కదలుతున్నాయి.

సూర్యుడు ఏ లోపం లేనివాడు కాదని తెలుసుకున్నప్పుడు మీరు ఆశ్చర్యపోవచ్చు. ఇటలీ దేశానికి చెందిన గెలిలియో అనే ఖగోళ శాస్త్రజ్ఞుడు సూర్యు

దిలో మచ్చలు వున్నాయని ప్రకటించినప్పుడు ప్రపంచ మంతా నిర్ఘాంతపోయింది. అవును సూర్యుడిపైన నల్లటి మచ్చలు వున్నాయి. ఒక్కొక్కసారి ఉత్త కంటితో కూడా మీరు వాటిని చూడవచ్చు. కళ్ళల్లో ఎండ పడకుండా ఉండడంకోసం మసిపూసిన ఒక అద్దాన్ని తీసికొని దానిగుండా సూర్యుణ్ణి చూస్తే ఆ మచ్చలు అవుపిస్తాయి. సూర్యుడిలోని మచ్చలు ఒక మాదిరిగా పెద్దవే. మనం ఎంతో దూరంగా వున్నప్పటికి అవి మనకు అవుపిస్తున్నాయంటే అవి వెయ్యి మైళ్ళకుపైన విస్తరించి వుండిఉండాలి. ఒక్కొక్కప్పుడు అవి మరీ పెద్దవిగా ఉంటూంటాయి. 1947 లో చూచిన ఒకమచ్చ విస్తీర్ణం 500 కోట్ల చదరపుమైళ్ళకు పైగా కనిపించింది. అంటే అందులో సులువుగా భూగోళాలు లాంటివి వందకు పైగా పడతాయన్న మాట.

సాధారణంగా సూర్యుడిలో వున్న మచ్చలు సమూహాలుగా గోచరిసూంటాయి,అవి రోజు రోజుకీ కదలుతున్న పద్ధతి చూస్తే సూర్యుడు తిరుగుతున్నాడని తెలిసినప్పటికి భూమి మాదిరిగా తిరగడం లేదని అర్థమవుతుంది. ఎందుచేతనంటే సూర్యుడికి మధ్యస్థంగా వున్న మచ్చలు వాటికి బాగా పైగాను, క్రిందగానూ ఉన్న మచ్చల కంటే శీఘ్రంగా కదులుతూండడం కనిపిస్తుంది. సూర్యుడు ఘనపదార్థం కాదని చెప్పడానికి ఇదొక ప్రబల నిదర్శనం. సూర్యగోళం ఘనపదార్థంతోటే చేయబడి వున్నట్లయితే సూర్యుడి ఉపరితలమంతా ఒకే వేగంతో తిరగాలి.

సూర్యుడి ఉపరితలము మీద వున్న మచ్చలు తిరగడాన్ని పరిశీలించడం ద్వారా సూర్యుడిమీద 'ఒక రోజు' ఎంత దీర్ఘంగా వుంటుందో కనుగొన్నారు అంటే సూర్యుడు తనచుట్టూ తాను ఒక్కసారి తిరగడానికి ఎంతకాలం పడుతుందో తెలుసుకున్నారు. అందుకు సౌరగోళంమధ్యరేఖదగ్గరయితే 24 రోజులు సౌరధ్రువాల దగ్గరయితే నేలపైనపడుతుందని మనకు తెలుసు. సూర్యుడిమీద ఒకరోజు భూమిపైన మూడు వారాలకు పైగా వుంటుందని మనం చెప్పుకోవచ్చు. అయితే ఇది రేఖాంశాలను బట్టి మారుతూ వుంటుంది.

నిజానికి సూర్యుడులోని మచ్చలు నల్లగా వుండవు. సూర్యుడంత వేడిగా వుండే ప్రదేశాలకు తావులేదు. సూర్యుకి మచ్చలను ఆకాశంలో ప్రత్యేకంగా చూడగలిగితే, అవి నక్షత్రాల్లాగే ప్రకాశిస్తూంటాయి. సూర్యుడిలో నితక్కిన కాంతిమంతమైన ప్రదేశాలతో పోల్చి చూడడం వలననే అవి నల్లగా గోచరిస్తాయి. దాని సారాంశమేమిటంటే, సూర్యుడిలోని మచ్చలు మిగతా ప్రాంతాలకంటే చల్లనైన ప్రదేశాలన్నమాట. కాని భూమిమీద పరిస్థితులతో ప్రమాణాలతో చూస్తే మాత్రం అవి చాలా వేడిగల ప్రదేశాలే. అక్కడవుండే ఉష్ణోగ్రతకూడా 8000 ఫా॥ డిగ్రీలు దరిదాపులలో వుంటాయి.

అయితే సూర్యుడిలో కనిపిస్తూ,అంతర్ధానమవుతూ సూర్యునితో పాటే తిరుగుతున్న మచ్చలు ఏమిటి?

సూర్యుడిలో మచ్చల్ని గురించి మనం ఇదమిత్థమని ఏమీ చెప్పలేం, కాని, అవి భూమిమీద సంభవించే తుఫానులాంటివి అని మాత్రం మనకు తెలుసు. మచ్చల్లో వున్నంటువంటి వాయువులు క్రిందకూపైకీ తచ్చాడుతూంటాయి. వాటి ప్రవర్తన భయంకర తుఫానులను గుర్తు చేస్తుంటాయి.

సూర్యుడిలో మీరు ఒక్కసారిచూడగలిగే మచ్చల సంఖ్య సంవత్సర సంవత్సరానికీ మారుతూ వుంటుంది. మచ్చలు చాలా తక్కువగా వున్న సంవత్సరంలో మీకు మచ్చల గుంపులు షుమారు ఏభై మాత్రమే కన్పించవచ్చు. మచ్చలు ఉధృతంగా వున్న సంవత్సరంలో 300 లేక 400మచ్చల గుంపులు కనిపించ వచ్చును. కాని వింత సంగతి ఏమిటంటే సూర్యుడిలోని మచ్చలు హెచ్చుడం పునరావృత్తం అవుతూంటుంది. ప్రతీ పదకొండు సంవత్సరాలకు మచ్చలు హెచ్చుగా వుండే సంవత్సరం వస్తూంటుంది. ఆ తర్వాత మళ్ళీ అటువంటి సంవత్సరం వచ్చే వరకు అంటే మిగతా సంవత్సరాలలో మచ్చల సంఖ్య తక్కువగానే ఉంటుంది.

సూర్యుడిలోని మచ్చలు రావడం, పోవడం మొదలైన వానిని బట్టే ఒక సంగతి రూఢీ అవుతుంది. మనకు ప్రశాంతంగా ఉదయిస్తూ, అస్తమిస్తున్నట్టు కనిపించే సూర్యుడిలో వాస్తవానికి ఏవో ఉపద్రవాలు సంభవిస్తూనే ఉంటాయని విదితమవుతుంది.

అయితే ఈ మచ్చల్ని గురించి మనం సహజంగా తెలుసుకోదల్చుకునేది, మన భూమిపైన వాటి ప్రభావం ఏమిటి? అని. సూర్యుడు మన మీద అన్ని విధాల ప్రభుత్వం చలాయిస్తున్నాడు. కాబట్టి సూర్యు



6.22

డిలో ఎటువంటి మార్పు సంభవించినా దాని ప్రభావం భూమికి సోకకుండగా పోదనిపిస్తుంది. అందుచేత సూర్యుడిలో మచ్చలు తక్కువగా ఉన్నప్పుడు భూమిపైన వేడి తక్కువగానూ సూర్యునిలోని మచ్చలు తక్కువగా వున్నప్పుడు భూమిపైన వేడి ఎక్కువగా వుంటుందా?

"అటువంటిదేమీ జరుగదు." అంటే మీకుచిత్రంగా వుంది కదూ! సూర్యుడిలోని మచ్చలకు మన వాతావరణంతో సూటి సంబంధంలేదు. అయితే మరొక విధంగా భూమి మీద వాటి ప్రభావం లేకపోనూలేదు సూర్యుడిమీద ఏదయినా మచ్చలదండు ప్రయాణిస్తున్నపుడు తరచుగ భూమిమీద అయస్కాంతిక తుఫానులు (**Magne-tic Storms**) సంభవిస్తూంటాయి. మన రేడియో ప్రసారాలలో గొడవౌస్తుంది. ధ్రువ జ్యోతులు అతిప్రకాశవంతంగా కనిపిస్తాయి.

సూర్యగోళం సంగతి అది మన భూమికి దానికి పోలికలు ఎక్కడాలేవు. భూమి పచ్చటి చెట్లతోటి, మేఘాలతోటి, చల్లగా మనోహరంగా, ఉంటుంది. నేల గట్టిగా వుండి నివాస యోగ్యంగా వుంటుంది. భూమిపైన కనిపించే ప్రాణవాయువు, నత్రజని, కర్బనం, గంధకం. సోడియం మొదలైన మూల ద్రవ్యాలన్ని సూర్యుడిలో కూడా వున్నప్పటికి ఒక ప్రధానమైన తేడా వుంది అవి సూర్యుడిలో భూమి మీద వున్న పాళాలలో లేవు. అన్నిటి కంటే చాలా తేలికైన హైడ్రోజన్, హీలియం వాయువులు సూర్యుడి మీద మరీ గొప్ప పరిమాణాలలో వున్నాయి.

యధార్థానికి సూర్యుడినిండా హైడ్రోజన్, హీలియం వాయువులు ఉన్నాయి. ఎవరో శాస్త్రజ్ఞుడు చెప్పినట్లు మిగతా మూలద్రవ్యాలన్నీ 'మచ్చు'కు మాత్రమే వున్నాయి. సూర్యుడు ఆ విధంగా వుండడం భూమికి సంబంధించినమట్టుకు – మంచిదే. సౌరశక్తిలో వున్న రహస్యమంతా ఈ హైడ్రోజన్, హీలియం వాయువులలోనే ఇమిడివుంది. హైడ్రోజన్ వాయువును హీలియంగా నిరంతరం మారుస్తూండడంవలననే సూర్యుడు మనుగడ పొందుతున్నాడు. నాలుగు హైడ్రోజన్ పరమాణువులు (**4 Hydrogenatoms**) సంయోగంచెంది ఒక్క హీలియం పరమాణువుగా మారినప్పుడల్లా సూర్యుడిలోని శక్తి కొంత వృద్ధి అవుతూంటుంది. వేడి, వెలుతురు పుడుతూంటుంది. సూర్యుడిలోని మంటలు ఆరిపోకుండగా సదా వర్ధిల్లుతూండడానికి హైడ్రోజన్ పరమాణువులు చిదుగుల్లాంటివని మనం చెప్పవచ్చు. మండినతర్వాత మిగిలే బూడిదలాంటిది హీలియం. ఈ దహనకాండ సాగడానికి మిగిలిన పదార్థాలలో కొన్ని తోడ్పడుతాయి. అవి పై క్రియలో పాల్గొన్నప్పటికీ దహింపబడకుండా యధాతథంగా మిగిలివుంటాయి. సూర్యుడిల్లో వున్న హైడ్రోజన్ మాత్రమే తిరుగుతూ వుంటుంది.

అయితే సూర్యుడిలోవున్న హైడ్రోజన్ అయిపోతూందని ఎవ్వరూ ఆందోళన చెందనక్కర్లేదు. ఇప్పటికి కొన్ని వేల లక్షల సంవత్సరాలనుంచి సూర్యుడు ప్రకాశిస్తున్నాడు. అందుకు తార్కాణం అన్నాళ్ళనుంచీ భూమిమీద జీవజాలం ఉంటూన్నట్లు మనం ఎరుగుదుం. సూర్యుడు ఎన్ని కోట్ల సంవత్సరాలనుంచి ప్రకాశిస్తున్నప్పటికీ, నేటికి దానినిండా ఉన్నది హైడ్రోజన్ వాయువే, అందుచేత మనం ఏమాత్రం భయపడవలసిన అవసరంలేదు. సూర్యుడు ఇప్పుడు కాదుగదా! ఇకముందుకూడా కోట్లానుకోట్ల సంవత్సరాలు ప్రకాశిస్తూనే వుంటాడు.

అకలంకంబగు హేతువాదమును సత్యాన్వేషణాశక్తి సాం
ఘిక కల్యాణ పిపాస పాక్షిక దవాగ్ని న్నెట్టు దుర్దాంత శా .
బ్దిక పాండిత్యము నాదరింపని లసద్విజ్ఞాన మింటింట పా
దుకొనుంగాత విశాల భారతమునందున్ లోకవిఖ్యాతమై !

# ఓ భారతీయుడా!

ఎం. రామకోటేశ్వరరెడ్డి
ఇంటర్ (సీనియర్)

ఎలుగెత్తి చాటరా నీ నాగరికత
గళమెత్తి పాడరా నీ దేశ చరిత
వేదవాఙ్మయము విలసిల్లె నిచ్చోట
హైందవసంస్కృతి ప్రజ్వలింపగా
కారుణ్య భావముల్ కదలాడె నిచ్చోట
జైన బౌద్ధ మతముల్ జన్మించగా
గాంధార శిల్పము ఖ్యాతిగాంచె నిచట
భరతయవనుల స్నేహమినుమడింపగా
కళింగయుద్ధమ్ము కదను త్రొక్కెలానిచట
అశోకుని ధర్మమ్ము అలరారగ
కాళిదాసు కవిత జాలు వారె నిచ్చోట
సాహిత్యస్వర్ణయుగ ముద్భవించగా
అజంత ఎల్లోరా లగుపించె నిచ్చోట
కళాఖండముల పుట్టినిల్లిదియని పేరొందగా
భరత వీరుల శౌర్యము చావలేదటంచు
అలనాటి అక్బరును ఎదిరించినారిచట
అమర ప్రతాపులు లోక ముప్పొంగ
రామరాయల ఖడ్గమ్ము రంజిల్లె నిచ్చోట
బహామనీయుల రక్తమేరులు పారగా
భరత సేనల ఘనత వాసిగాంచ నీనాడు
పాక్ నియంతల పరువు గంగపా లవగా

# బంగారు బంగ్లాదేశ్

కాకుమాను ఆశీర్వాద్ బాలస్వామి
బి. ఎ., (ఫైనల్)

అదిగో! విజయఢంకా మ్రోగింది
ఢాకాపై విజయపతాకం ఎగిరింది
నియంతృత్వ పాలననుండి
బంగ్లా విముక్తి పొందింది.
మతము గాదోయ్
మాటలలోనిది సామరస్యం, అని
ఎలిగెత్తి చాటింది
ముక్తివాహిని యువకసైన్యం.
మతమూఢత్వానికి
ఇదేఇదే ఫలితం
జిన్నాద్విరాజ్య వాదానికి
ఇదిగో! ఇదే సన్మానం.
కయ్యానికి కాలుదువ్వినఖాన్‌ను
కాటువేసింది, భరతమాత
అందుకేఅన్నారు పోరునష్టము
పొందులాభము
చిక్కిందిదిగో సెక్యూలరిజానికి
ఘనమగు విజయం,
స్వేచ్ఛకోసం, సమతకోసం,
వెలసిందదిగో
నూత్నబంగారు బంగ్లాదేశం,
జై బంగ్లాదేశ్
జై స్వతంత్ర బంగ్లాదేశ్
జై బంగ్లాబంధూ, జై భారత్!

# శాసనసభ ఎన్నికలు

పి. రాఘవేంద్రరావు
బి. ఎస్‌సి. (ప్రథమ)

ప్రవేశిస్తున్నాయి శాసన
సభా ఎలక్షన సంరంభాలు
కాళ్ళరగిపోయేట్లు తిరిగి పోతున్నారు
"ఇండిపెండెంటు" అభ్యర్థులు
రిక్షాలలో వచ్చి పోతున్నారు
కాంగ్రెస్ టికెట్ దొరికినవారు
"మా కారులో వెళ్ళండి మీరు
మీదే ననుకోండి మా కారు (ప్రస్తుతం)
కాని మరవకండి ఒక్కమాట
మీ ఓట్లన్నీ నాకేన"ని
అంటూంది ఒక తెల్లటోపి
"పుల్లారావూ-బాగున్నావా !
నిన్న చూసినా, నిన్నుచూసి ఎన్నో సంవత్సరాలు
అయినట్లుంది నాకు
మీ కుటుంబ సభ్యులు
పెరిగిపోయారని
బాధపడకు
ఆ రోజే ఆపరేషన్
చేయించుకోలేదని
వెతచెందకు
మన దేశంలోని
నాయకులకు బుద్ధిలేదు
మేమే నాయకులమైతే
మారుస్తాం
రాజ్యాంగ విధానం
కుటుంబ నియంత్రణ జరుగ
కుండటానికి చేస్తాం
చేతనైన సహాయం
తెస్తాం తేగలిగినంత
గాలి దుమారం
ఎర్ర త్రికోణం పాపులరైతే
తగ్గటం లేదా
ఇంటిలోని
"నంబరాఫ్ ఓట్స్"
అందుకే చేస్తాం
ఎర్ర త్రికోణాన్ని
ఇంపీరియర్
మేమే నిలబడతాం
సుపీరియర్‌గా"
ఖద్దరుపంచె, ఖద్దరు
చొక్కా చుట్టుకొన్న
శాల్తీ చెప్తోంది పై
మాటలు
తీపి నీటిమూటలు
కనిపిస్తాయ్ ఇలాంటి
దృశ్యాలు
మన జీవితంలో
జరిగేది మాత్రం
ఒకసారే—
ప్రతి అయిదు సంవత్సరాలకు.

కరుణరస మొకండె కఠిన రాక్షసములౌ
హృదయములను గలచి ముదము గూర్చు
వేడి కంటినీటి విలువ సహజమైన
చలువవీను యశ్రువులకు లేదు.

# శ్రీ పింగళి లక్ష్మీకాంతం

కె. విజయబాబు
బి. ఎస్సి (ద్వితీయ)

ప్రముఖ తెలుగు కవి, పండితులు ఆచార్య పింగళి లక్ష్మీకాంతం జనవరి 9 వ తేదీన దివంగతులయ్యారు. ఆయన కొద్దిరోజుల నుండి అస్వస్థతతో వున్నారు. హృదయకోశానికి చెందిన వ్యాధికి ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుచుండగా తనువు చాలించారు. జన్మదినం రోజునే, జన్మించిన ఘడియలలోనే మరణించుట విధి వైచిత్రం.

శ్రీ లక్ష్మీకాంతం తిరుపతి వేంకట కవుల శిష్య కోటిలో ముఖ్యులు. గురువర్యులవలెనే వీరు శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారితో కలసి గ్రంథ రచనచేసి, పింగళి–కాటూరి జంట కవులలో ఒకరుగా ప్రసిద్ధి చెందారు. చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారి ప్రియ శిష్యులు.

వీరు రచించిన కావ్యాలలో సౌందరనందం, పౌలస్త్య హృదయము, తొలకరి ఎన్నదగినవి. సౌందరనందం గొప్ప కావ్యము. పండిత, పామరుల దృష్టిని విశేషంగా ఆకరించి, వీరిని మహా కవులుగా చేసింది. పద్య రచనతోపాటు చక్కని విమర్శనా మార్గాన పయనించి, అత్యున్నత ప్రమాణాలుగల సాహిత్య విమర్శను చేశారు. ఆచార్య పింగళి, సాహిత్య శిల్ప సమీక్ష ఆయన విమర్శనాశక్తిని చాటుతుంది. విమర్శకులు రాగద్వేషాలు లేకుండా గుణ దోషోద్ఘాటనా దక్షులుగా వుండవలెనన్న సూత్రాన్ని ఆయన అక్షరాలా పాటించారు. మధుర పండిత రాజము, గౌతమ వ్యాసాలు, కుమార వ్యాకరణం, గౌతమ నిఘంటువులను వ్రాశారు. ఇందు మధుర పండితరాజ మిప్పటి డిగ్రీ విద్యార్థులకు పాఠ్యగ్రంథముగా నిర్ణయింపబడినది. ఈయన కుమార వ్యాకరణం వ్యాకరణకర్తగా వీరి ప్రతిభను చాటుచున్నది. ఈయన గౌతమ నిఘంటువులను వ్రాసి నిఘంటుకారుడుగా పేరు తెచ్చుకొన్నారు. ఆంధ్ర వాఙ్మయ చరిత్రకు తుది మెరుగులు దిద్దుతున్న తరుణంలో మరణించటం తెలుగు సాహిత్యలోకం దురదృష్టం. వీరి కవితలో అర్థము, రసము పుష్కలంగా కనిపిస్తాయి. సుందరమైన పదబంధం పారిజాతంలా గుబాళిస్తుంది.

శ్రీ లక్ష్మీకాంతం బందరు నోబుల్ కాలేజీ విద్యార్థి. డిగ్రీ రాకపూర్వమే వీరొక స్కూలునందు ఉపాధ్యాయునిగా పనిచేసేవారు. ఒక కాలేజీ ప్రిన్సిపాల్ వీరి బోధనాశక్తికి ఆశ్చర్యపడి తమ కాలేజీ యందు ఆంధ్రోపన్యాసకులుగా నియమించారు. ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా యూనివర్సిటీలందు తెలుగు శాఖాధిపతిగా పనిచేసి అసంఖ్యాక శిష్య గణాన్ని సృష్టించారు. 1953 నుండి 1961 వరకు విజయవాడ ఆకాశవాణి కేంద్రంలో సారస్వత సలహాదారునిగా పనిచేశారు. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి పరిష్కృతమైన రంగనాథ రామాయణానికి వీరి బృహత్తరపీఠిక అమూల్యమైనది. ద్విపద భారతాన్ని పరిష్కరించారు.

ఏడు శతాబ్దాలు సాహితీసేవకు తమ జీవితాన్ని వినియోగించి పరిశోధకులుగా గణుతికెక్కారు మద్రాసు ప్రాచ్య సంస్థలో పరిశోధనలు చేశారు. తంజావూరు సరస్వతీమహల్ పుస్తక భాండాగారంలో పరిశోధనలు జరిపి ఇరువది యక్షగానాలను పరిష్కరించారు. పాఠ్యగ్రంథాల సంఘాధ్యక్షులుగా పనిచేసి, వాటి భాషాస్వరూపంపై ఆయన సమర్పించిన నివేదిక అమూల్యమైనది.

ఏడు సంవత్సరాలపాటు కేంద్రసాహిత్య అకాడమీ సభ్యులుగా వున్నారు. రాష్ట్ర సాహిత్య అకాడమీవారు 1970 లో లక్ష్మీకాంతంగారిని విశిష్టసభ్యునిగా గుర్తించారు. అదే సంవత్సరములో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ ఇచ్చి గౌరవించింది. పల్నాటి వీరచరిత్ర ద్విపద కావ్యాన్ని సంపూర్ణంగా సేకరించి, పరిశోధించి వెలువరించారు. ఎందరో పండితులకు, శిష్యకోటికి మార్గదర్శకులై ఆచార్య పీఠాన్ని నిలుపుకున్న ఘనత ఆయన ఒక్క

రికే దక్కింది.

ఆచార్య పింగళి మంచి నటుడుగా చిన్నతనంలోనే ప్రసిద్ధికెక్కారు. ధర్మరాజు, కృష్ణాది పాత్రలను ధరించి రసజ్ఞుల ప్రశంస అందుకొన్నారు. ఆయన మంచి వక్త, మాటలలో చమత్కృతి ఉట్టిపడుతుంది. ఆయనకున్న ఠీవి, దర్జా, దర్పం, రాజసం మరెవ్వరికీ రావు.

మేధావిగా, ప్రజ్ఞావంతుడైన ఆచార్యుడుగా, విద్యా వేత్తగా, నిఘంటుకారుడుగా, ప్రతిభ, వ్యుత్పత్తి గల కవిగా, విమర్శకునిగా, నటుడిగా ప్రసిద్ధికెక్కిన శ్రీలక్ష్మీకాంతం మృతి సాహిత్య జగత్తుకు తీరనిలోటు. కవి సమ్రాట్ శ్రీ విశ్వనాధ మా అన్నయ్య పింగళి, అని విలపించారు. ఆయన చేసిన సాహిత్య విమర్శలు అజరామరాలు.

పిడికెండన్నము బెట్టలేదెపుడు మావేమన్న జీవించిన
ప్పుడు ముద్దుల్ మురిపించు మౌలిక వనంపుం బుగ్గలుప్పొంగి కా
ఱడవుల్ మొద్దులు మోసులెత్తునపుడౌరా ! నేడు గోరీపయిన్
నడచుం బూజలు పుణ్యకార్యములు వింతల్ మా దయాధర్మముల్.

# ప్రేమమూర్తి

ఎం. తోమసయ్య
ఇంటర్ (జూనియర్)

అప్పుడే ఆఫీసునుండి బయటపడ్డ నాకు కొంచెము 'రిలీఫ్' అనిపించింది. షికారుకు వెళ్దామంటున్న కాళ్ళను అదుపులో పెట్టేసరికి తల ప్రాణము తోకకొచ్చింది. సరాసర్ని ఇంటికివెళ్ళి ఆరోజు పేపరు తిరగేస్తున్నాను. ఇంతలో ఎవరో అంతరాయము కలిగిస్తూ తలుపు తట్టడంతో వెళ్ళి తలుపు తెరిచాను.

వచ్చిన వ్యక్తి ఎవరో కాదు. రాఘవరావుగారు—మా నాన్న—అని గుర్తుపట్టడానికి ఎంతో కాలము పట్టలేదు. అప్పటికి ఇప్పటికి పెద్ద మార్పేమీలేదు. అప్పుడు గంభీరంగా ఉండేవాడు ఇప్పుడు జీవితములో అన్నీ పోగొట్టుకున్నవానిలా ఉన్నారు. నన్ను చూస్తూనే పొంగిపొర్లే ఆనందముతో 'బాబూ, చంద్రం' అంటూ తన హృదయానికి గాఢంగా హత్తుకున్నాడు. అప్పటివరకు నాలో అణువణువున చెలరేగిన పగ, ద్వేషము ఏమయ్యాయో, నవ్వానుభూతులతో మైమరచి నాన్న వెచ్చని కౌగిల్లో ఇమిడిపోయాను. కొన్ని క్షణముల తరువాత బాహ్య ప్రపంచమంతా మమ్మల్నే వింతగా చూస్తున్నట్టు గమనించడంతో 'లోనికెళ్దాము రండి నాన్నా!' అన్నాను. శక్తినంతా కూడదీసుకొని లోపలికెళ్ళి ఇద్దరము చెరియొక కుర్చీలో కూర్చున్నాము. రంగడిని రెండు కప్పుల కాఫీని తెమ్మని చెప్పి నాన్నగారితో ఏమి మాట్లాడాలో తెలియక మరలా పేపరు చూడడంలో నిమగ్నమైనాను. తరువాత నాన్నగారే సంభాషణను ప్రారంభిస్తూ అన్నారు కాఫీ తెచ్చిన రంగడిని చూచి 'ఇతనెవరు చంద్రం' అని. 'ఇతనా! ఇతని పేరు రంగడు నాన్నా. పాపం! చాలా మంచివాడు. చిన్నతనములోనే తల్లి దండ్రుల్ని కోల్పోయాడు. అమ్మ లేకపోవడంతో నా వద్దనే ఉండి వంటపని చేస్తున్నాడు' అని ఇంకా అక్కడే ఉన్న రంగడిని చూచి వంట పూర్తిచేసుకో' పొమ్మన్నాను. వాడు చిత్తం బాబుగారు అంటూ వెళ్ళిపోయాడు. అమ్మని గుర్తు చేయడంతో నాన్న దీర్ఘాలోచనలో మునిగిపోయాడు. తరువాత కొద్ది సేపటికి తేరుకొని 'చూడు బాబు నేను పరమ పాపిని! దుష్టుడిని! కట్టుకొన్న భార్యని, కన్న కొడుకుని సంతోష పెట్టలేని దౌర్భాగ్యుణ్ని జీవితము మూడునాళ్ళ ముచ్చటగా మిడిసిపడి చెప్పుకోలేని ఘోరాలు, చేయకూడని పాపాలు చేశాను. నన్ను క్షమించు బాబు మనస్ఫూర్తిగా క్షమించానని చెప్పుబాబు. ఈ అవసాన దశలో నీలో ఉన్న నా సుశీలని చూచుకొని బ్రతకనివ్వు. నీ ఇంటిలో ఈ అభాగ్యునికి.... అంటూ ఇంకా ఏమేమో చెప్పబోయాడు. కాని మాటలు పెగలక ఏడవటం తప్ప ఏమీ చేయలేక పోయాడు. నాన్నని ఆ స్థితిలో చూస్తే నాలో ఎక్కడో అణగద్రొక్కబడిన పితృప్రేమ ఉప్పొంగింది. కాని, ఆ రోజు.... నాన్న ఇల్లు విడచి వెళ్ళిన రోజు గుర్తుకు రావడంతో గతాన్ని తొంగి చూడకుండా ఉండలేకపోయాను.

* * *

దాదాపు 20 సంవత్సరాల క్రితం నాకు 5 సంవత్సరముల ప్రాయముంటుందేమో!

ఆ రోజు గాడాంధకారము వర్షము భోరున కురుస్తున్నది. రాత్రి చాలా ప్రొద్దుపోయాక కొద్దిగా తూలుతూ నిలద్రొక్కుకుంటూ వచ్చాడు నాన్న తలుపులు తెరచిన అమ్మని పూర్తిగా చూడకుండానే విసురుగా లోపలికెళ్ళాడు తడిసిన బట్టల్ని విడచి, లుంగీ చుట్టుకొని మంచము మీద నడుము వాల్చాడు. ఇంతలో కంచములో అన్నం వడ్డించి వచ్చిన అమ్మ 'ఏమండీ' అన్నది మెల్లగా. నాన్న మాట్లాడలేదు. అమ్మ ముఖం చూడటం ఇష్టంలేని వాడిలా ఇటున్నవాడు అటు ప్రక్కకు దొర్లి కళ్ళు మూసుకున్నాడు. అమ్మ అవమానంతో క్రుంగి పోయింది. కాని భార్యగా తన బాధ్యతలు గుర్తుకు రావడంతో అమ్మే అన్నది మరలా 'అన్నం వడ్డించానండి' 'అక్కరేదు' అన్నాడు నాన్న 'పోనీ కొద్దిగా పాలుత్రాగండి' బ్రతిమాలుతున్న ధోరణిలో అన్నది అమ్మ. 'ఇదిగో సుశీలా చెప్పేది నీక్కాదు. అసలు నీ ముఖము నాకు చూపించకు'

దాదాపు అరచినంత పని చేశాడు. 'నేను చేసిన నేరమేమిటో కొంచెం చెప్తారా? సుశీలా ఇదే ఆఖరి సారిగా చెబుతున్నాను ఇక్కడనించి వెళ్తావా? లేదా?

మళ్ళీ మాట్లాడటానికి సాహసించలేదు అమ్మ. అతని తత్వమేమిటో తెలియక సతమతమయింది. వేరే గదిలో పడుకొని వున్న నా వద్దకు వచ్చి వెక్కి వెక్కి ఏడ్చింది. ఇప్పటి వరకు అణచి పెట్టుకొన్న దుఃఖాన్ని కన్నీళ్ళ ద్వారా దూరము చేసుకోవాలని విఫలయత్నం చేసింది. ఆ అశాంతిలో అవమానముతో ఆకలి మరచి పోయింది. మమతానురాగాలకు అనుభూతమైన ఆదరణకు నోచుకోని తన ఒంటరితనానికి భయపడింది. ఆ రాత్రంతా నేను, అమ్మ నిద్రలేకుండానే గడిపాము.

తెలతెలవారింది. ఉదయిస్తున్న సూర్యుడు తూర్పు కొండల్ని అడ్డంగా పెట్టుకొని ప్రపంచ వింత పోకడలను తొంగి తొంగి చూస్తున్నాడు. 7 గంటలకు నిద్రలేచాడు నాన్న, స్నానంచేసి, నాతో బట్టలు తెమ్మని చెప్పి తలదువ్వుకోనడానికి ఉపక్రమించాడు, ప్రక్క గదిలో ఉన్న అమ్మ తానే స్వయంగా బట్టలు తీసికొనివచ్చి 'ఇవిగోండి' అన్నది చేతిని ముందుకు చాపి 'ఎవరు నువ్వు? ఓ....నువ్వా! నువ్వెందుకు వచ్చావ్! నిన్నెవడు రమ్మన్నాడిక్కడికి? 'నేనే వచ్చాను' నెమ్మదిగా అన్నది అమ్మ' నీవు చేయవలసిన రాచకార్యమేమీ లేదిక్కడ వెళ్ళొచ్చు' కఠినంగా అన్నాడు నాన్న.

'మీ బాధ్యతలు మీరు విస్మరించినా నా విధులేమిటో నాకు బాగా తెలుసు' నాన్న కళ్ళల్లోకి సూటీగా చూస్తూ అన్నది అమ్మ. 'హో హో! మాటలు కూడ నేర్చావన్నమాట. ఎప్పటినుంచి? ఇక నేం? నాన్న మాటలలో వ్యంగ్యం కొట్టవచ్చినట్లుగా కనిపించింది. 'అబ్బే! అదికాదండి. కొన్ని దుష్ట శక్తులవలన విచ్ఛిన్నమైన మన కుటుంబ గౌరవాన్ని నిలబెట్టవలననే కాంక్ష తప్ప వేరే ఇంకే దురుద్దేశమూ లేదు. మీరు డబ్బుచే లోకం నోరైతే మూయిస్తారు కానీ కళ్ళు మూయలేరు-అంటూ సర్ది చెప్పబోయింది అమ్మ. 'యూ రాస్కెల్ మాటకి మాట. వెళ్తావా, లేదా? అంటూ అమ్మ చేతిలోని బట్టల్ని తీసుకొని విసిరికొట్టాడు. అమ్మ మాట్లాడలేదు క్రిందపడ్డ బట్టలను సర్దిపెట్టింది.

'హుం! వెళ్ళవన్నమాట నీ ధీమా ఏమిటో నేను చూస్తాను నేను వెళ్తే నన్ను అడ్డగించేదెవరో చూస్తాను' అంటూ బట్టలు వేసుకొని అమ్మ ప్రతి మాటాడుతున్నా వినకుండా వెళ్ళిపోయాడు. భయ విచలిత అయింది అమ్మ అంతమాత్రానికే ఇంతటి తీవ్ర పరిణామాన్ని ఎదుర్కోవలసి ఉంటుందని ఊహించలేదు. అప్పటివరకు అణచిపెట్టుకున్న దుఃఖం కట్టలు తెంచుకొని ప్రవహించింది. ఆ క్షణంలో అమ్మ కనులముందు తాను - తన శేష జీవితం, నేను - నాభవిష్యత్తూ నిలిచాయి. ఒక్కసారిగా ప్రపంచమంతా వెలుగు రేఖలేని అంధకార బంధురంలా కనిపించింది.

* * *

ఆ అంధకార బంధురంలో, ఆ కీకారణ్యములో అమ్మ ఒక ఎండిపోయిన మోడులాగ అన్ని అవమానాలకోర్చి జీవించింది. ఎవరికోసం-నాకోసం కాదు? ఇప్పుడు నేనింతటి వాడినయ్యానంటే దీనికి కారణం అమ్మకాక మరెవరు?

నాన్న కోసం అమ్మ ఎంతగా నిరీక్షించిందో నాన్నకేం తెలుసు? నాన్నని తనివితీరా చూచి, నోరారా పిలిచి, మనసారా ముచ్చటించాలని ఎంతగా ఉవ్విళ్ళూరేది అమ్మ.

మాతృమూర్తి - ప్రేమమూర్తి అయిన దైవము లాంటి అమ్మని, సత్యము - ధర్మము - సహనము ఈ మూడింటి సమన్వయమైన అమ్మని, అన్ని అవమానాలకు గురిచేసిన నాన్నని క్షమించడమా?

ఒక వ్యభిచారి - జూదరి - త్రాగుబోతు అయిన నాన్నని, అధర్మానికి, అవినీతికి ప్రతినిధిలాంటి నాన్నని ఆదరించటమా? ఎందుకో? నా హృదయము అంగీకరించుటలేదు. నాలోని పగ, ద్వేషము ప్రతీకార వాంఛచే సెగలు గక్కుతున్నాయి. అయినా క్షమించక తప్పదు. పరలోకంలోని అమ్మ మనశ్శాంతి కోసం క్షమించితీరాలి. 'తిరిగి వచ్చిన నాన్నని తప్పకుండా ఆదరించి గౌరవిస్తానమ్మా' అని మరణ శయ్యమీద అమ్మకిచ్చినమాట గుర్తుకురావడంతో 'ఇది నీ ఇల్లు నాన్న. అప్పుడు నీకు ఇష్టములేక వెళ్ళిపోయావు. ఇప్పుడు మరలా వచ్చావు. అమ్మ ఎదురు చూచిన ఈ శుభ సమయము అమ్మకి కాకపోయినా నాకైనా ప్రాప్తించింది. అంతేచాలు' అన్నాను ఆనంద బాష్పాలతో.

# క్రీస్తు

కాకుమాను విన్నయ్య
బి. కాం. (తృతీయ)

ఆ. వె॥ ఆదియందు నీవు ఆదాము యేవల
కిచ్చినట్టి మాట ఖచ్చితముగ
తీర్చబూన వచ్చితివి క్రీస్తునాధుండ!
నరక బారినుండి నరుల గావ.

తే. గీ॥ మంచినీటినిన్ రసముగా మార్చినావు
నిబ్బరముగన్ నడచినావు నీటిపైన
పెనుతుఫాను నైనను కట్టిపెట్టినావు
యావె పుత్రుండ మాపాలి యాత్మగురుడ!

సీ॥ మరణంబు నొందిన మానవులకు నీవు
ప్రాణ మిచ్చితివిగా పరమదేవ!
అంగవిహీనుల నంధులన్ కుష్ఠులన్
స్వస్థపరచితివే స్వర్గరాజ।
అంధకార జనుల కాదరణ మొసగి
వెలుగుఁ జూపితివిగా విశ్వమూర్తి!
ఐదువేల ప్రజల కైదు రొట్టెలతోనె
భోజనం బిడితివే భువనకర్త

తే. గీ॥ సిలువపై ఘోర మరణంబు చెందినావు
వేద వాక్యంబు నెరవేర విసుత చరిత!
మరణమున్ గెల్చి రక్షణమార్గ మిచ్చి
పోయినావు మోక్షమునకు 'బొంది తోడ.

తే. గీ॥ సత్యము, సహోదరత్వము జయము నీకు
శాంతి పథమును విడువకు సజ్జనుండ
సకల మానవ సేవను సలుపు మనిన
నీ ప్రబోధంబె మా బాట నిక్కువముగ

తే. గీ॥ రాజులకు రాజ! భువనైకరక్షకుండ!
భక్తలోక ప్రియుడ! మహాశక్తియుతుడ!
కన్యకామణి మరియాంబ గర్భఫలము
నీవెగా తండ్రి! మమ్మేలు కోవ రావ!

కం॥ నేనే సత్యము మార్గము
నేనే జీవము జగమున నిఖిలజనులకున్
మిన్నగఁ బల్కిన క్రీస్తుకు
తిన్నని యనుచరుడవగుము తిరముగ నరుడా!

పురుషుల్ నెత్తిన కొమ్ము నిక్కిన మహాత్ముల్‌గారు వీకన్న సుం
దరి! స్వార్థాత్మకమైన సంఘమునినున్ శాసించి యాజన్మదు
స్తర దాస్యంబున గట్టివైచినది విద్యాస్పర్శ లేకుండగా
పరదా దాటి స్వతంత్ర వీధుల పదాబ్జంబూని క్రీడింపుమీ.



7-22

# నవయుగ కవిచక్రవర్తి జాషువా

సంగు సాంబశివరావు
బి. కామ్ (తృతీయ)

జులై 24 ఆంధ్రులను అనంత దుఃఖ సాగరములో ముంచినరోజు. సర్వ ప్రజానీకము సంతోషమును విడచిన దినమది. కారణం కారణజన్ముడైన కవికోకిల, కళాప్రపూర్ణ, కవితావిశారద, కవిదిగ్గజ బిరుదాంకితుడైన గుఱ్ఱం జాషువాగారి మరణం. అప్పటినుండి యిప్పటివరకు ఆంధ్ర ప్రజావళి దుఃఖ సాగరంనుండి తేలలేదు. దృష్టాంతరం ఆంధ్ర లయోలాయందు నిర్వహింపబడు నేటి "నవయుగ కవి చక్రవర్తి" సంతాపసభ.

మనమనేక కవుల కావ్యాలను విని వుంటాం. చదివి వుంటాం. ఒకానొకకవి శృంగార రసమును పోషింపగా, మరొకరు, శౌర్యరసమును పోషిస్తుంటారు. ఒకరు విప్లవ సమాజ స్థాపనకు తమ కవిత్వమును ఉపయోగింపతలప, మరొకరు వినోదమును కల్గించుటకు తమ కవిత్వమును ఉపయోగింప తలంతురు. కాని పై నుదాహరింపబడిన వాటినన్నిటిని ఒకే దానిలో మిళితంచేసి, సంఘ మార్పునకు, సాంఘికాభ్యుదయమునకు పాటుబడినవారు బహు కొద్దిమంది. వారిలో జాషువాగారు యొకరు.

వీరి యే కావ్యము చదివినా వారి యకుంఠిత యనర్గళదేశభక్తి కన్నులకు కట్టినట్లుగా గన్పిస్తుంది. వీరి దేశభక్తి, కరకుగుండెను సైతము కరగించి,దేశభక్తులుగా తయారుచేయగల మాహాత్మ్యము గలది. వీరి స్వయంవరము, నేతాజీ, గాంధీజీ. శివాజీ మొ॥ కావ్యము లందుల కుదాహరణములు.

"స్వయంవరం" కావ్యంలో వధువు స్వరాజ్యం. ప్రజలు వధూవరులు. మహాత్ముని సత్యాగ్రహ మహాయజ్ఞంలో స్వరాజ్యబాల జన్మిస్తుంది. ప్రతిఫలంగా బాపూజీ బలవన్మరణాన్ని స్వీకరించి పరమపదిస్తాడు. స్వరాజ్యబాల పెండ్లీడుకెదుగగా స్వయంవరాన్ని చాటిస్తారు. స్వరాజ్యబాల స్వయంవరమున కొచ్చినవారు నీతిమంతులు, అవినీతిమంతులు, ధనవంతులు, దరిద్రులు, దొంగలు, దొరలు వీరిని గూర్చి జాషువాగారి వర్ణన అద్భుతం. ఆనందాన్ని కల్గించి సునిశిత పాఠకుల హృదయ జ్వాలలను రేకెత్తిస్తుంది. దేశ ద్రోహులు, అవినీతిపరుల మనస్స్వభావములను కవి కన్నులకు కట్టినట్లుగా వర్ణిస్తారు. అట్లే శివాజీ, నేతాజీ కావ్యములను చదువునపుడు, అడుగడుగున శౌర్య, వీర రసములు చిందుతూ ఉంటాయి. మనంకూడ దేశమాతకు అన్ని విధముల విధేయులమైయుండి దేశభక్తులం కావలెనని ఆకాంక్ష ఆవిర్భవిస్తుంది.

జాషువాగారి రచనలను గనుక పరిశీలించినట్టైతే ఆయన జీవితమంతా కలచివేసిన భారతీయులలోన యున్న కులతత్త్వభావము మనకు కన్పిస్తుంది. వారు కవిత్వం వ్రాయటం మొదలుపెట్టే సమయానికి బ్రాహ్మణుడేకవిత్వము వ్రాయాలి. అనే భావం సడలినా, అట్టడుగువరాల కృషిని మెచ్చుకోదగ్గ సహృదయత యేర్పడలేదు. ఆ విధంగా ఆంధ్ర కవితామతల్లి కులమనే చెరసాలలో అష్టకష్టాలు పడుతున్న రోజులలో, అత్యున్నత కవిత్వం వ్రాసిన ఆయనకు అడుగడుగునా అవమానాలు ఎదురైనాయి. దానికి ఆయన మనస్సు ఎంతో ఘోషించిందో వర్ణింప శక్యముగాదు. వారి ఆవేదన అగ్నిజ్వాలగా మారి పద్యరూపములో ప్రవహిస్తుంది. ఆయన ఒకప్పుడు యీ విధంగా అంటారు :

"నా కవితాలతాంగి వదనంబు నెగాదిగ చూచి
రూపరేఖాకమనీయ వైఖరులగాంచి భళీ భళి
అన్నవారె
మీదేకులము ? అన్న ప్రశ్న వెలయించి చివాలున
లేచిపోవుచో
బాకున గ్రుమ్మినట్లగును పార్థివచంద్ర వచింప
సిగ్గగున్."

ఆయన "ముంటాజమహల్" లో యీ విధంగా అంటాడు.

"కళలు మోహించు టొక కులీనులనగాదు
* కులములేదన్న వానిని "గూడవలచు"

ఈ విధంగా వారు కులాన్ని గురించివ్రాసిన పద్యాలు కరుణరసాన్ని చిందిస్తుంటాయి. ఖండకావ్యంలో ఒక చోట పంచముల గురించి యీ విధంగా అంటారు.

"ముసలివాడైన బ్రహ్మకుపుట్టినారు
నలువురు కుమారులనుట విన్నాముగాని
పసరమునకన్న హీనుడు, అభాగ్యుడైన
ఐదవకులస్థు డెవ్వరమ్మా ? సవిత్రి !"

ఈ విధంగావారి కవిత్వం ఎక్కడ చూచినా కన్నీటితో కదిలించ గల జీవశక్తిని సాధించుకుంది. అంటేఆయన హృదయంలో నివేదనే ఆయన రచనలన్నిటికి ప్రేరక శక్తియని నా అభిప్రాయం,

ఏ జన్మభూమిలో తనకు కులం కారణంగా అవమానాలు జరిగాయో, ఏ జన్మభూమిలో ఐతే తనలో పెరుగుతున్న సాహితులకు నీళ్ళు కరవయ్యాయో, ఏ జన్మభూమి కులమత రాజకీయ దురహంకారంతో క్రుంగికృశించి నశించి పోనున్నదో, అటువంటి జన్మభూమిని ఆయన తన కవితా మహత్త్వముతో అపురూపసుందరిగా తీర్చి దిద్దదల్చుకున్నారు. దానికొరకే వారి "రాష్ట్రపూజ" అనే కావ్యము వ్రాయబడ్డది.

జాషువాగారు గొప్ప సంస్కరణవాది. అవి భావకవిత్వపు రోజులు. ప్రతి కవి ప్రణయానికి పట్టాభిషేకం చేసిన రోజులు, కాని జాషువాగారు జీవితంలో తనను నడిపించిన కరుణారసముతోనే కవిత్వం వ్రాయ మొదలిడతారు, ప్రణయ కవిత్వపు రోజులలో వారు ఈ విధంగా అంటారు.

కమ్మని భావముగల
పద్యమొక్కటి వ్రాయజాలవు —
అన్నిటిలో ముగ్ధమ్మో, ప్రణయమ్మో" అని
ఉమ్మలికించెదవు, నీదియుం కవనంబా ?"

గొప్ప కవులు తమ కాలంలో Fashion గా ఉన్న భావాల వెంట వెళ్ళకుండా, తమ హృదయంలో ఉన్న భావాలనే వెలుపలకుతీయ ప్రయత్నిస్తారు. వారిలో జాషువాగారొకరు

జాషువా అభ్యుదయవాది. అందులకే ఆయన హృదయం యీవిధంగా ఆక్రోశిస్తుంది.

"పూదోటల, మదబంభరనాదముల
విలాసవతుల నడబెడంగులకు
ఆహ్లాదించు కవులకు —
ఈనిరుపేదల ఆక్రందనములు వీనులబడునా ?"

అలాగే మరొకచోట సమాజాన్ని తప్పిపోతున్న కొందరు కవులను యీ విధంగా విమర్శిస్తాడు.

"ప్రణయకవి ఒకండు
పాషాణకవి ఒక్కడు
ఏడ్పుకవి ఒకండు — ఏకమగుచు
ఒండొరులనుచూచి ఓదార్చుకొనుచున్న
బాగుపడునే భావిభారతజాతి."

సమకాలీన సంఘంలోవున్న సౌఖ్యాలపై సాంప్రదాయ కవి మెడ తిప్పితే సమకాలీన బాధలను, సమాజంలోని అన్యాయాలను ప్రతిబింబింపజేసి, పాఠకులకు సమాజసత్యస్వరూపాన్ని చూపించినారు జాషువాగారు. కులాన్ని గురించికాక, మతం, దారిద్ర్యం, దోపిడి మొదలగు అనేక సమకాలీన సమస్యలను జాషువాగారు వెక్కిరించటం, విమర్శించటం, యీ క్రింది పద్యములో కన్పిస్తుంది.

"ధనికుల్ సోమరిపోతులై
కటికి పేదల నెత్తురుల్ పిండి
కూర్చిన విత్తంబును వెచ్చబెట్టి
ధరణిని జీర్ణించుయున్నట్టి రామునికో రంగనికో
నిఖాల అవసరంబులు సల్పుచున్నారట"

ఈ నాటి దోపిడిని యీ క్రింది విధంగా వర్ణిస్తారు.

తెల దొంగల్ తినిరందువేల ? మన ఆస్తిని

నల మార్కెట్లులో నల దొంగల్ తినకుండ చూచుకొని అభ్యుదయ వాదియైన జాషువాగారు యీ నాటి రాజకీయ నాయకులను యీ విధంగా వెక్కిరిస్తారు.

"కుల మతాలు లేని బలమైన జాతిగా
మార్చదలచినాము మానవులను_
కులమతంబులు ఎన్నికల కాలములలోన
అడప దడప మాకు అవసరములు"

"ఎన్ని కష్టాలనైనా ధైర్యంగా ఎదుర్కొనాలి" అనేటువంటి అశావాది జాషువాగారు, అప్పుడప్పుడు ఆయనకు హాస్యం ఊరట కలిస్తూఉండేది. ఆయన "నవ్వు"ను గురించి యీ విధంగా వ్రాశారు.

"నవ్వవు జంతువులు, నరుడు నవ్వును,
నవ్వులుజిత్త వృత్తికిన్
దివ్వెలు, కొన్ని నవ్వు లెటు దేలవు, కొన్ని
విష ప్రయుక్తముల్

పువ్వులవోలె ప్రేమరసమున్ వెల్గ్రక్కు
విశుద్ధమైన లే నవ్వులు
సర్వ దుఃఖదమసంబులు వ్యాధులకున్
మహౌషధుల్"

ఈ విధంగా భావాలలో ఆధునికత్వం, సామాజిక దృష్టి, సంస్కార ప్రియత్వం, అభ్యుదయ భావ తీవ్రత, కరుణ రసం జాషువా గారి కవిత్వపు మాణిక్యాలు. జాషువా గారి శైలి పెద్ద పదాడంబరమును గాని, వక్రతను గాని, క్లిష్ట సమాసాలను, కష్టాన్వయాన్ని ఆశ్రయింపదు. వారు కేవలం సామాన్య ప్రజానీకమున కర్థమై హృదయమున హత్తుకొనేటట్లుగా తమ శైలిని, ద్రాక్ష లేక కదలీ పాకముల లోనే సాగనిస్తారు.

అటువంటి సంఘసంస్కర్త, సాంఘికవాది, సనాతనధర్మవిరుద్ధుడు, సమయానుకూలంగా సత్కవిత్వాన్ని వ్రాయగల జాషువాగారు మనలో లేరు. ఆయన జ్యోతి ఆరిపోయింది. కాని పోతూ దేశములో అనేక దివ్యజ్యోతుల వెలిగించింది. దేశీయులకు దేశభక్తిని రగిల్పించింది. అటువంటి ఆ జ్యోతి ఆరిపోయినా, ఎప్పుడు యిక్కడ ప్రశంసింపబడుతూనే ఉంటుంది.

---

# కవితకోసం

ఎమ్. ఎస్. చలపతి
ఇంటరు (సీనియర్)

కవిత్వం వ్రాయడానికి కలం పుచ్చుకున్నాను
కాని నాకది అసాధ్యంగా కనిపించింది
వసంతమాసం వయ్యారాన్ని వర్ణిద్దామన్నా
నిలువక నిర్లక్ష్యంగా వెళ్ళిపోయింది
చల్లని గాలులతో కోకిలమ్మ కూతలతో
గున్నమావి పూలతో పక్షుల పాటలతో
చిన్నారి ఉడుతల ఆటలతో
మళ్ళీ మరలిరమ్మని మనవిచేసి స్వాగతంచెపుతాను
ఆ చల్లని పిల్లగాలులు హాయినివ్వలేదు
మానవుల సంక్షోభలతో వేడి నిట్టూర్పులతో
హాహాకారాలతో వేడెక్కిపోయి
గ్రీష్మవిభుని రూపం దాల్చాయి
కోయిలమ్మల కూతలు కోనసీమల
మార్మ్రోగలేదు దానవుల బెదరింపు గర్జనలతో
మానవుల మహాక్షోభతో మరుగువడ్డాయి
గున్నమావి పూల పరిమళాన్ని ఆఘ్రాణిద్దామన్నా
పూలగుత్తులు గుబాళించలేదు.
గువ్వజంటల సవ్వడి విందామన్నా
కానరాక నివ్వెరపోయాను
నిజంగా వసంతమాసం వెళ్ళిపోయింది కాబోలు
కాని పరికించి చూస్తే వసంతమాసమే అది
ఆశ్చర్యం ! ఆశ్చర్యం !
మానవుల మహావిజ్ఞానం పెరిగిపోయింది
విజ్ఞానుల జ్ఞానం తరిగిపోయింది
విజ్ఞానంతో విర్రవీగుతున్న మనుష్యులు
ప్రకృతి ప్రతిభను పరీక్షిస్తున్నారు
ప్రకృతిమాత పెద్దగా నవ్వుతోంది
దుష్టత్వానికి దూరం తొలగిపోయింది
కాలచక్రవేగం పెరిగిపోయింది
మహామహుల్ని త్రుంచిన కాలచక్రం
ఈ తుచ్ఛుల్ని తుదముట్టించడానికి తరుముతోంది
కాలచక్రానికి అండగా నేను నిలుస్తాను
మారణహోమమే మహాయుధంగా మలచుకొన్న
మతిభ్రష్టులను మరుభూమి కంపుతాను
రాజకీయ విషవలయాల్లో రక్తపు జేఋలను
పారించే రాక్షసులను రౌరవానికంపుతాను
కాలచక్రాన్ని కసిగా విసురుగా త్రిప్పుతాను
కనుల విందుగా పెరిగే వేగాన్ని చూసుకుంటాను
వసంతమాసంకోసం ఇంకా పాటుపడతాను
సోదరభావాన్ని శోధించుకువచ్చి నిలుపుతాను
సుఖశాంతులను సువిశాల వ్యాప్తంచేస్తాను
అందర్నీ హాయిగా కిలకిలా నవ్విస్తాను
అందరి జీవితాల్లోకి వసంతమాసాన్ని వదులుతాను
ఎప్పటికీ ఎన్నటికీ వెళ్ళని వసంతంగా మారుస్తాను
కోకిల పాటలతో చల్లని గాలులతో
గున్నమావి పూలతో, ఇంకా ఎన్నోకొని
వచ్చిన ఆ వసంతమాసం వయ్యారాన్ని
వేయికలాలతో వ్రాసుకొంటాను
ఆ కవితకోసం అహోరాత్రాలు ప్రయత్నిస్తాను.

# क्रांति

P. Arogyam. II B. Sc.

राजनीति में क्रांति का विचार बहुत मुश्किल है। अनेक राजनीतिज्ञों ने इसके बारे में अनेक विचार प्रकट किये। लेकिन उनके विचारों में सामंजस्य अब तक आ नहीं पाया। प्राचीन राजनीति-पिता प्लैटो और अरिस्टाटिल से लेकर आधुनिक दार्शनिको तक इस भावना को किसी न किसी प्रकार समझाने की कोशिश की। रूसो ने अपनी ट्रटैज में यह बताया कि जब प्रजा किसी राजा के शासन में असन्तोषी और दुखी हो तो उसका यह हक है कि क्राँति के द्वारा उस राजा को सिंहासन से हटाये। रूसो के इस विचार ही ने सभी देशों के लोगों को प्रेरणा दी और यही संसार का सबसे प्रथम और प्रधान क्रांति का मूलाधार बना।

कांति का साहित्यक अर्थ है - परिणाम। साधारण से साधारण जनता इसी बात को विप्लव कहती है। इसको समझने के लिए हम को इतिहास का ज्ञान होना चाहिए। "क्राँति" खासकर 18 वीं शताब्दी का विचार है। जब फ्रान्स की जनता अपने शासक से असन्तोषी थी, तब उसने अपनी चाह को क्राँति के रूप में प्रकट किया।

उस समय यूरोपमें 'Royal Absolutism' चल रहा था। यूरोप के प्रधान देशों में खासकर इंग्लैंड, फ्रान्स और स्पेन में राजाओं का शासन चल रहा था। राजा अपने आपको पृथ्वी पर भगवान का प्रतिनिधि घोषित कर भगवान के नाम पर अत्याचार कर रहे थे। उसी समय यूरोप में 'Colonialism' भी प्रारंभ हुआ था।

आधुनिक युग (Renaissance period 16 वीं शताब्दी के आरंभसे)में भौगोलिक, साहित्यक और कलात्मक क्षेत्रों में काफी तरक्की हुई। इसी का दुरुपयोग करके यूरोप के प्रधान देशों ने दूसरे खण्डों पर कब्जा कर लिया। पहले वहाँ मे बहुत सम्पत्ति लेकर अपनी आर्थिक स्थिति को मजबूत बनाना ही उनका लक्ष्य रहा। बात में उनमे दुराशा पैदा हुई। वे नये खण्डों में शासन करने लगे।

इंग्लैंड में जब कैथलिक राजाओं का शासन हो रहा था, तब Christianity की दूसरी शाखाओं की प्रजा में असन्तोष फैल गया। धार्मिक स्वेच्छा पाने के लिए सन् 1620 में वे 'Mayflower' नामक नाव में कुछ लोग दूसरे संसार को रवाना हुए और इसी साल में अमेरिका की आथिक स्थिति से आकर्षित होकर इंग्लैंड के कई परिवार वहाँ गये थे और स्वेच्छा से चुने हुए प्रदेशों में रहने लगे। जब उसकी आर्थिक स्थिति चरम सीमा तक पहुँचने लगी तब मातृ देश की सरकार ने उन पर शासन का आरंभ किया जिस में अमेरिका की प्रजा के लिए कुछ स्थान भी नहीं था। वर्ष बीतने अमेरिका की प्रजा में असन्तोष फैल गया। "बोस्टन" घाटर पर रेड इंडियनों(Red Indians) के वेश में इंग्लैंड से आई हुई री पोरियों को समुद्र में डूबाकर अपना असन्तोष प्रकट किया गया। उसके बाद सन् 1774 और 1776 के फिलदेल्फिया के समावेशों का परिणाम था। 1776 में अमेरिका ने संयुक्त स्थावरों की आजादी घोषित की। इससे मातृ सरकार का गुस्सा बढ गया और उसने सेना भेजी।

अमेरिका के लोगों ने भी जार्ज वाशिंगटन को अपना सेनापति बनाकर युद्ध आरंभ किया। इसी युद्ध ने जो 1776 से 1783 तक चला, अमेरिका को एक प्रजातन्त्र राज्य बना दिया।

जब फ्रान्स में लूइस XVI जमीन्दारों के हाथों में एक खिलौना बनकर साधारण जनता पर अधिक कर लगाने लगा तब जनता सन् 1776 के अमेरिका की मानव हककी घोषणा(Declaration of human Rights)से प्रेरित होकर एकदम टूट पडी। राजा की सेना उसको रोक न सकी। उसने बेस्टैल(Bastille) के भाई कैदियों को मुक्त कर दिया। राजा और रानी को कैदी बनाया। उसी साल में उनको गिलटिन (Guillotine) किया गया। जाकोबिन (Jacobin) समाज की स्थापना करके राजकीय कार्यों में राजा को सलाह देने के लिए भी एक संस्था की स्थापना की गई। इस प्रकार फ्रान्स की जनता ने अपनी चाह पूरी कर ली।

इसके बाद सर्वमानवों के वोट हक (Right to vote) के लिए 1830 में फ्रान्स में फिर एक क्राँति हुई जिस से राजा चार्लेस को इंग्लैंड भागना पडा और फ्रान्स धीरे धीरे एक रिपब्लिक (Republic) बना।

फ्रान्स के आदर्शों से प्रेरित होकर रूस और चीन की जनता ने भी राजा के शासन का अन्त दियाऔर कम्यूनिजम(Communism) के सिद्धांतों पर अपने देशों को लोक नायकों के अधीन में रखा। 20वीं सदी में संसार के कई देशों में क्राँति आई। लेकिन कुछ देशों में वह हिंसात्मक और कुछ में अहिंसात्मक। जब चीन में हिंसात्मक क्राँति हो रही थी, तब भारत में अहिंसात्मक क्राँति हो रही थी। परिणाम तो दोनों देशों में एक ही है

हिंसात्मक क्राँति से देश की आर्थिक स्थिति का बहुत नुकसान होता है और अनेक मानवों को अपने प्राणों से हाथ धोना पडता है। खास बात यह है कि संसार में जो देश हिंसक क्राँति के द्वारा स्वतन्त्र हुए उन सब देशों में आज कम्यूनिजम और सोषलिजम (Socialism)हैं जिनके सिद्धांत बहुत हानिकारक हैं।

कुछ क्राँतियाँ फलदायक भी हो सकती हैं। उदाहरण के लिए 18वीं शताब्दी की औद्योगिक क्राँति Industrial Revolution)को ले सकते हैं जिसके कारण पहले इंग्लैंड और उसके बाद सारी यूरोप की आर्थिकस्थिति ने तरक्की पाई। उसी शताब्दीमें यूरोप मेंIntellectual Revolution भी हुई जिससे मानव बुद्धि में विकास हुआ। 20वीं शताब्दी में कई क्षेत्रों में क्राँतियाँ हुयीं। चीन में सांस्कृतिक क्राँति, Cultural Revolution और भारत में Green Revolution इस विचार को प्रकट करते हैं।

इससे यह मालूम होता है कि राज नैतिक क्राँति (चाहे हिंसा या अहिंसा के द्वारा भी क्यों न हो) समाज की असमानताओं को दूर करने के लिए आरंभ होती है। लेकिन फिर उन्हीं में से तानाशाही बन जाता है (उदाहरण के लिए माओMao)

दूसरे क्षेत्रों में क्राँति से मानव कल्याण होगा या न होगा— यह कहना कठिन है। लेकिन अगर लक्ष्य उच्च है, उसके कार्यकर्ता ईमानदार हैं, तो यह क्राँति सफल जरूर होती है और उससे मानवजाति का कल्याण भी होगा।

---

# बुझते दिये जल दिये

Abdul Khadar I B. A.

हेमा—

आज भी वही कमरा है। हर चीज वही है और आज की तारीख भी इत्तेफाक से वही है। लेकिन साल और दिन बदल गये हैं ।

हाँ आज से एक साल पहले मैं इस कमरे में आया था। मुझे याद है उस दिन थके माँदे लेट गया था। इत्तेफाक से मेरी नजर तुम्हारे कमरे की तरफ पडी न जाने क्यों तुम्हारा कमरा बहुत ही खूबसूरत लगा। शाम का समय था और तुम्हारे मकान में खूबसूरत बत्ती जल रही थी। उन बत्तियों की कांति खिडकियों के शीशे से बाहर पड रही थी। उस समय मेरा कमरा अन्धेरे में ही था। मेरे कमरे में रोशनी की किरणें कुछ इस तरह दीख रही थीं जैसे आकाश में तारे टिमटिमाते हैं।जब कभी रोशनियों में जगमगाता हुआ तुम्हारा कमरा दीखता तब सोचता कहाँ जमीन कहाँ अम्बर ।

शाम ढली, रात आई-रात गई सुबह आई ।

मैं उस दिन सुबह सबेरे ही उठा था। मुह धोने के लिए नल पर जानेवाला ही था कि तुम अपनी खिडकी पर नजर आई। उस समय न जाने क्यों तुम्हारा चेहरा मुझे बहुत ही खूबसूरत नजर आया था। उस दिन मौसम कुछ सर्द था। बरसात की छोटी छोटी बून्दें गिर रही थीं। ठण्ड के मारे बदन कांप रहा था। तुम गरम कोट पहनकर मेरी ही तरफ देख रही थीं। हम एक दूसरे को अजनबी की तरह देखते रहे। हाँ समय अजनबी ही थे।- फिर अजनबी न रहे — और आज फिर से अजनबी बन गये हैं।

इसी तरह सुबहें आती रहीं। इसी तरह तुम खिडकी पर नजर आती रही। कभी लाल साडी में बाल संवारते, कभी आँखों में काजल लगाते हुये, मैं सिर्फ देखता रहा। कभी तुम्हारी तरफ कभी अपने छोटे से कमरे की तरफ देखता रहा। उस समय न जाने क्यों मेरे मन में नाकामियों की किरणें दौड रही थीं।

इसी तरह दिन आते रहे और जाते रहे। तुम खिडकी पर खडी मुस्कराती दिखाई देती थीं। कभी कभी मेरे चेहरे पर मुस्कुराहट भी आने लगी थी। लेकिन बेजान और फीकी - फीकी और तुम्हारी मुस्कुराहट खिडकी पर से दरवाजे पर आ गई। तुम दरवाजे पर आकर खडी हो जाती थीं और किसी का इन्तजार करती दिखाई देती थीं। मैं जानता था वो सिर्फ मेरा ही इन्तजार होता।

जब कभी आफिस जाने निकलता था तुम भी आतीं। तुम चाहती तो मुझसे पहले जातीं। लेकिन मेरे पीछे पीछे आतीं और फिर हम बस में बैठ जाते। मैं पहले उतर जाता और तुम आगे चली जातीं। मेरा दिल हमेशा यही कहता कि हमारी मंजिलें जुदा जुदा और बहुत दूर हैं।

हेमा! तुम्हें याद होगा कि एक दिन उसी बस में तुम बैठी हुई थीं। बैठने के लिए मुझे जगह न मिली तो फिर तुमने मुझे अपने पास बैठने के लिए इशारा किया। जब तुमसे Life Magazine पढने के लिए माँगा तब मुझे ऐसा महसूस हुआ कि

मेरा दिल बहुत तेज धडक रहा हो। मेरे मन में सिर्फ एक ही सवाल घूम रहा था। क्या एक क्लार्क एक खूबसूरत लडकी को धन्यवाद नहीं दे सकता? तुम मेरी हालत मेरे चेहरे से समझ गई होंगी।

इस तरह के सफर होते रहे। मुलाकातें होती रहीं। हमारी जान पहचान बढती रही और मुहब्बत तबदील होती गई। तुम मेरे बारे में सब कुछ जान चुकी थीं। लेकिन मैं तुम्हें जानने की आशा तक नहीं की।

वह दिन तो तुम्हे याद होगा जब कि मेरे पिता के मर जाने के बाद मैं बहुत ही उदास बैठा बीती बातों की यादों में खोया हुआ था। तो तुम आकर मेरे दुख को भुलाने के लिए सैर को ले गई। तुम्हें याद होगा उस समय तुमने कहा था ... "राजेश, मैं तुम से प्यार करती हूँ। मैं तुम्हारी हूँ और हमेशा तुम्हारी ही रहूँगी। राजेश तुम मेरे नस नस में समारे हुये हो। इन हसीन नजारों से पूछो जो तुम्हारे ही गुन गाया करती हैं। मैं आज का दिन जीवन में कभी नहीं भूल सकूँगी"। यह सारी बातें क्या तुम भूल चुकीं? उन सभी हसीन यादों को भूल गयीं। तुमने मेरे बारे में सब कुछ जान कर भी एक दिन कहा था—"राजेश, हम जीवन का सफर इसी तरह तै करेंगे" मेरा जवाब तो तुम्हें याद होगा—"आसमान के चाँद को कोई भी पाले लेकिन धरती के चाँद को पाना मेरे लिए मुश्किल है।" मेरा जवाब सुनकर तुम मुस्कुराई थीं। आज वही बात सच निकली है।

मेरे कमरे में आज फिर अन्धेरा छाया हुआ है जैसे मेरे दिल की धडकनें बन्द हो गई हों। सिर्फ शहनाइयों की आवाज सुनाई दे रही हैं जो मेरे दिल में आ आ कर तीरों की तरह चुभ रही हैं। शहनाइयाँ तुम्हारी शादी की शहनाइयाँ।

हेमा-तुम्हारे बाप ने राजेश को नहीं देखा। उस के दिल को नहीं देखा। लेकिन राजेश उन्हें एक क्लर्क के रूप में नजर आया। उनके मन में वही नजर आता जो दूसरे क्लर्कों की जिंदगी में आता है।

वह तो अपनी लाडली बेटी का आँचल किसी इंजनीयर या डाक्टर के दामन से बान्धना चाहते थे। जिसके मन में इंजनीयर या डाक्टर हो उसे एक क्लार्क कैसे पसन्द आता। तुम थोडी देर में किसी और की हो जाओगी। मैंने तुम्हें देख लिया। तुम्हारे प्यार को देख लिया। हेमा तुम बेवफा...

(उस समय राजेश का दरवाजा कोई खटखटाता है)

कौन मेरे दरवाजे पर आकर आहट करता है। क्यों शहनाइयाँ बन्द हो गयीं? क्यों एक दम सन्नाटा सा छा गया? उसने सोचा। वह उठा, दरवाजा खोला। हेमा का बाप था। उसने हाथ जोडकर कहा—"मुझे बचा लो। मेरी इज्जत को बचा लो। मेरी बेटी को बचा लो राजेश। हेमा ने इस शादी से इनकार कर दिया। बारात लौट गई राजेश। हेमा को अपना लो। तुम ही मेरी बच्ची को बचा सकते हो"

उस समय राजेश को कुछ घबडाहट सी हुई और कुछ कुछ कामयाबी की किरणें दौड उठीं। वह तुरन्त हेमा के पिता के साथ हेमा को लेने के लिए गया। जाते समय राजेश अपने मन ही मन में सोचा कि "हेमा तुम बेवफा नहीं। उसने सोचा कि वक्तने उन दोनों के हाथ थोडी देर के लिए खेल खेला है।

उसके मन में बुझते दिये जल गये।

---

# बचपन

K. Tejomurty, II B. A.

मानव का जन्म होता है माता की गोद में ।
बालक होकर डूबता है सब के प्रेम में ।

माता को छोडता नहीं बचपन में ।
कुछ न कुछ बोलता है टूटी फूटी बोली में ।

बडा होता है माँ बाप के गुलारे में ।
सीखने जाता है बिद्यालय में ।

वापस आता है बडे आनन्द में ।
सब का विवरण देता है माँ की सेवा में ।

हर काम करना शुरु करता है उत्साह में ।
पीटा जाता है माता के क्रोध में ।

माँ का करुणरस चाहता है रोने में ।
पाता है उसको माँ के आलिंगन में ।

प्रेम भरा गाना सुनता है झपकी में ।
सो जाता है गाढ निश्चलत्व में ।

जीवन का मार्ग बनता है बचपन में ।
चलता है महापुरुषों के पदों में ।

****

# दानव - मानव

M. V. Satyanarayana, II B. Sc.

कल दानव वियतनाम में पैदा हुआ।
आज बंगला में स्त्रियों के सुहाग को लूटा
सहन की परीक्षा हुई
सत्य और झूट में लडाई हुई
धर्म को जय मिली
और अधर्म को पराजय ॥

वह समय गुजरा
गुलामी का अन्त हुआ
स्वतन्त्रता का जन्म हुआ
जोश और क्रांति पैदा हुई
निराशा, दासता भागी
कुतन्त्र को तन्त्र ने काट डाला ।।

बंग पताका ऊँची रहे
मुक्ति वाहिनी के खून से
भारत के न्योछावर से
बंग पताका ऊँची रहे
बंग व भारत में आम विश्वास जागा।
रूस में मानवता जागी ।।

***

# हमारी राष्ट्र भाषा हिंदी हो

Rasiklal Sanghavi, II Inter

हिन्दी बिन्दी है सुघड भारत माँ के भाल की।
आवश्यकता है यह हिन्दी ही इस काल की॥

राष्ट्र-भाषा किसे कहते हैं? राष्ट्र भाषा का अभिप्राय किसी देश की उस सम्पूर्ण देश से सम्बन्धित कार्यवाहियों का माध्यम हो और जिससे अंतर्राष्ट्रीय व्यवहारों का साहित्य सुरक्षित रहे। राष्ट्रीय भाषा का अभिप्राय देश की प्रान्तीय भाषाओं का बहिष्कार करके उनके स्थान पर किसी एक भाषा की स्थापना नहीं है। राष्ट्रीय भाषा प्रांतीय भाषा का स्थान कभी ग्रहण नहीं कर सकती। दोनों के क्षेत्र पृथक पृथक हैं। राष्ट्रीय भाषा का संबंध समूचे देश से है जब कि प्रांतीय भाषा का संबंध देश के किसी एक प्रांत से है। प्रत्येक प्रांत में वहाँ के निवासियों की मातृ भाषा वहाँ की शिक्षा का और सामाजिक कार्यों का माध्यम रहेगी।

भारतवर्ष जैसे बृहत देश में राष्ट्रभाषा का अभाव अत्यन्त शोचनीय और हानिकारक है। कहने की आवश्यकता नहीं कि देश के नागरिक इस अभाव का अनुभव करते हुये भी इसकी पूर्ति में संलग्न नहीं होते। देश में एक राष्ट्र भाषा के न होने से न जाने हमारी कितनी हानि हुई है। कोई एक सामान्य भाषा न होने के कारण एक प्रांत का निवासी दूसरे प्रांत के निवासी के साथ विचार विनिमय नहीं कर सकता। भिन्न प्रांतों में रहनेवाले ठीक उसी प्रकार से रहते हैं जैसे विभिन्न देशों के निवासी हों। इसलिए हमारे लिए मिलकर एक राष्ट्र का निर्माण करना कठिन ही नहीं वरना असंभव हो गया है। हमें भली भाँति ज्ञात है कि विचार-ऐक्य, उद्देश्य-ऐक्य, और कर्तव्य—ऐक्य हमारे देश को जीवन प्रदान के लिए नितान्त आवश्यक है। यह तभी संभव है जब देश की एक राष्ट्र—भाषा हो।

स्वराज्य का वास्तविक महत्व तभी है जब जनता की भाषा शासन व शिक्षा की भाषा हो। डा. राजेन्द्र प्रसाद ने ठीक ही कहा है कि "राष्ट्र भाषा के प्रचार को मैं राष्ट्रीयता का अंग मानता हूँ।" कोई देश अपनी राष्ट्रीय भावनाओं को विदेशी भाषा द्वारा न तो उन्नति कर सकता है और न अपने विचार सुचारु रूप से व्यक्त ही कर सकता है। हमारी हिन्दी भाषा ही एक ऐसी भाषा है जो देश की एकता की कडी बन सकती है तथा जिसके द्वारा सम्पूर्ण भारत के सभी प्रांतों को एक सूत्र में पिरोया जा सकता है। किसी भी भाषा को राष्ट्रीय बनाने से पहले उसे एक सर्वमान्य कसौटी पर कसना जरूरी है। सर्वप्रथम वह भाषा जन साधारण की भाषा होनी चाहिए। द्वितीय वह सरल तथा सुबोध हो। तृतीय उस भाषा में विकास का अवसर होना

चाहिए, जिससे वह समय की प्रगति के साथ साथ विकसित हो सके । हिन्दी में उपर्युक्त सभी विशेषतायें पाई जाती हैं ।

हिन्दी देश के जन साधारण की भाषा है । हिन्दी देश के बहुत सारे लाग बोल व समझ सकते हैं । सन्त तुकडोजी के मतानुसार भारत में अन्य समस्त प्रांतीय भाषाओं से हिन्दी भाषा का क्षेत्र अधिक व्यापक है । यह देश के विभिन्न प्रांतों की एक सर्वमान्य भाषा है । सारांश यह है कि हिन्दी अन्य प्रान्तीय भाषाओं का सहोदरा है तथा इसके द्वारा एक दूसरे को सरलता से समझा जा सकताहै ।

हिन्दी भाषा की लिपि अत्यन्त सरल, सुगम सुबोध और वैज्ञानकि है, कोई भी थोडे प्रयत्न से इसे समझ व पढ सकता है । सुमित्रानन्दन पन्त के अनुसार हिन्दी हमारे राष्ट्र की भावात्मक अभिव्यक्ति का सरलतम स्रोत है । हिन्दी संस्कृत से संबंधित है और संस्कृत के भंडार से अपने शब्दों को सजाती है । अतः किसी भी भारतीय भाषा को बोलनेवाला हिन्दी समझ सकता है । विभिन्न भारतीय राज–नैतिक परिस्थितियों ने विदेशी भाषा के लिए द्वार खोल दिया है जिसके शिकंजे में पडकर हमने अपने आपको मानसिक दक्षता की बेडियों से जकड दिया लेकिन हिन्दी इन सभी अभियोगों से मुक्त है ।

हिन्दी भाषा का साहित्य अत्यन्त समृद्धिशाली है । इसमें विकास का भी अवसर है। विकास को इस प्रवृति को नेहरू ने इन शब्दों में स्पष्ट किया है कि "हिन्दी स्वयं अपनी ताकत से बढेगी" हिन्दी भाषा राष्ट्र की सभ्यता और संस्कृति का प्रतीक है । प्राचीनता का गौरव भी हिन्दी को बहुत प्राप्त है । इसका जन्म विक्रम की 11 वीं शताब्दी में ही हो गया था । आज इसे जनसाधारण की सेवा करते करते लगभग 900 वर्ष व्यतीत हो गये हैं । जिस प्रकार किसी जाति की उन्नति के लिये उसका प्राचीन इतिहास आवश्यक है उसी प्रकार भाषा का प्राचीन साहित्य उसको शक्ति प्रदान करता है । जब कोई भाषा पर्याप्त समय तक साहित्य रक्षा द्वारा मंज जाती है तभी वह राष्ट्र के योग्य होती है । और हिन्दी भाषा पुराने समय से अभी तक खूब मंज चुकी है ।

देश के संविधान ने भी धारा 343 के अनुसार हिन्दी को ही राष्ट्र भाषा के रूप में स्वीकार किया है । अतः जो हिन्दी के विरोधी हैं वे संविधान के भी विरोधी हैं । हिन्दी की देवनागरी लिपि वैज्ञानिक है और एक बार महात्मा गान्धी ने कहा था कि कई विषय तो ऐसे हैं जिन्हें हम हिन्दी के द्वारा ही सुगमता पूर्वक समझा सकते हैं । ध्वनि की दृष्टि से भी हिन्दी ठीक है ।

वास्तव में हिन्दी ही एक ऐसी भाषा है जिसे राष्ट्र भाषा का गौरव प्रदान किया जा सकता है । अतः यह निष्कर्ष निकलता है कि हिन्दी के विकास पर ही हमारा विकास निर्भर है । राष्ट्र कवि श्री मैथिलीशरण गुप्त का यह कथन बिलकुल उपयुक्त है कि "हिन्दी उन सभी गुणों से अलंकृत है, जिनके बल पर विश्व की साहित्यक भाषाओं में सर्वोपरि पदासीन हो सकती है । " इसलिए हिन्दी हमारी राष्ट्रभाषा बन सकती है और जो इसके विपरीत सोचते हैं वे राष्ट्र का भला नहीं करते ।

****



ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
...WADA



## her father's dreams come true

*"The charisma of Nehru has returned and settled like a dove on his daughter's shoulder" Dom Moraes.*

*The year 1971 was a year of grim challenges, tremendous hard work and spectacular achievements.*

*"We can never have achievements unless we have challenges. We want to have challenges so that we can prove that we can overcome, and we shall overcome" Dec. 31, 1971.*

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA

ALC Campus

